తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.TELTEL / 2013 /50370

మంగళవారం 15.10.2024 | సంపుటి : 11 సంచిక : 94 | పేజీలు : 12 వెల: రూ. 4/-

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698








## సమాచారం ఉంటే తెలపండి

**దర్భంగా ఎక్స్‌ప్రెస్ రైలు దుర్ఘటనపై ప్రజలకు రైల్వే శాఖ వినతి**

**16,17 తేదీల్లో చెన్నైలో విచారణ**

చెన్నై(జనంసాక్షి): ఈనెల 11న తమిళనాడులోని కవరైపెట్టై రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైలును మైసూరు- దర్భంగా ఎక్స్‌ప్రెస్ ఢీకొన్న ప్రమాదంలో పలువురు గాయపడిన సంగతి తెలిసిందే. కాగా ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది.

మిగతా 2లో..



## ప్రధాని మోడీతో అతిషి భేటీ

**మర్యాదపూర్వకంగా కలిసినట్లు వెల్లడి**

న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిసోమవారంనాడు కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత

మిగతా 2లో..

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

## ఫాక్స్‌కాన్‌కు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం: సీఎం రేవంత్

- కంపెనీకి అన్ని విధాలా సహకారం అందిస్తాం
- ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ పెట్టుబడులు పెట్టండి
- సంస్థ ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ
- కంపెనీ ఛైర్మన్ యాంగ్ లియూతో వీడియో కాన్ఫరెన్స్
- కొంగరకలాన్‌లోని కంపెనీ కార్యాలయాన్ని సందర్శించిన సీఎం



హైదరాబాద్(జనంసాక్షి): ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్‌లోని ఫాక్స్‌కాన్ కార్యాలయానికి వెళ్లిన రేవంత్..సంస్థ పురోగతిపై అక్కడి ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యాంగ్ లియూతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో మరిన్ని విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని కోరారు. ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

## ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

**సమాజ శ్రేయస్సులో విశేష కృషి చేసినందుకు డారన్ ఏస్‌మోగ్లు, సిమన్ జాన్సన్, రాబిన్‌సన్‌లకు పురస్కారం**

2లో




### వీఎల్‌ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణానికి

# ముహూర్తం ఖరారు

**నేడు శంకుస్థాపన చేయనున్న కేంద్రరక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్**

**దామగుండం అటవీ ప్రాంతంలో భారత నావికాదళం ఆధ్వర్యంలో ఏర్పాటు**

**2027లో పూర్తి.. ఫలించనున్న భారత నావికాదళం 14 ఏళ్ల ప్రయత్నాలు**

**వ్యతిరేకిస్తున్న పర్యావరణ వేత్తలు.. మూసీ,ఈసీ నదులకు ప్రమాదమని హెచ్చరిక**

హైదరాబాద్(జనంసాక్షి): వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని దామగుండం అటవీ ప్రాంతంలో భారత నావికాదళం నిర్మించనున్న వీఎల్‌ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో నేవీ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. గత 14 ఏళ్లుగా ఈ రాడార్ స్టేషన్ నిర్మాణానికి నావికాదళం ప్రయత్నాలు చేస్తోంది. 2010 నుంచి 2023 వరకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతూనే ఉంది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ విషయంపై రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ఆయన సమక్షంలోనే ఈ ఏడాది జనవరి 24న రిజర్వు ఫారెస్ట్‌లోని 2,900 ఎకరాలను అటవీ అధికారులు నావికా దళానికి అప్పగించారు. దీంతో రాడార్ స్టేషన్‌కు అవసరమైన భూములు అందుబాటులోకి రావడంతో ఈ నెల 15న శంకుస్థాపనకు



వీఎల్‌ఎఫ్ రాడార్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నది దామగుండంలోని ఈ ప్రాంతంలోనే..

ముహూర్తం ఖరారు చేశారు. హైదరాబాద్‌కు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న దామగుండంలోని అటవీ ప్రాంతం మొత్తం 3 వేల 260 ఎకరాల్లో విస్తరించి ఉంది. పూడూరు గ్రామం మీదుగా వెళ్తే ఈ అటవీ పరిధిలోకి వెళ్లొచ్చు. అక్కడ పురాతన కాలం నాటి రామలింగేశ్వర స్వామి దేవాలయం ఉంది.నగరం నుంచి చాలా మంది భక్తులు ఇక్కడికి వచ్చిపోతుంటారు. ఈ ప్రాంతంలో చాలా వరకు సినిమా

మిగతా 2లో..

## రాడార్ సెంటర్‌తో మూసీ ఉనికి అంతర్ధానం

- ఓవైపు సుందరీకరణ అంటూ మరో వైపు మరణశాసనమా!
- రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టుపెడుతున్న సర్కారు
- వీఎల్‌ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుపై కెటిఆర్ ఆగ్రహం

హైదరాబాద్(జనంసాక్షి): వికారాబాద్ జిల్లా దామగుండంలో వీఎల్‌ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేయడంపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. బిఆర్‌ఎస్ హయాంలో దీనిని రాకుండా చూశామని




మిగతా 2లో..

### కెనడా చర్యలపై

# భగ్గుమన్న భారత్

**భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మతో సహా దౌత్యవేత్తలను అనుమానితులుగా పేర్కొనడంపై కేంద్రం తీవ్ర ఆగ్రహం**

- ఆ దేశ దౌత్యవేత్తకు సమన్లు
- ట్రూడోవి ఓటుబ్యాంకురాజకీయాలు
- కెనడా ప్రభుత్వంపై మాకు విశ్వాసంలేదు
- దౌత్య వెనక్కి పిలిపిస్తామని వెల్లడి
- తాజా చర్యలతో మరింత దిగజారిన ఇరు దేశాల సంబంధాలు





న్యూఢిల్లీ(జనంసాక్షి):ట్రూడోసర్కారుఓటుబ్యాంక్ రాజకీయాలతో భారత్-కెనడా సంబంధాలు మరింత దిగజారాయి. ఇటీవల భారత హైకమిషనర్ సహా పలువురు దౌత్యవేత్తలను దర్యాప్తులో భాగంగా 'పర్సన్ ఆఫ్ ఇంట్రెస్ట్'లుగా (అనుమానితులుగా) పేర్కొంటూ కెనడా నుంచి మన విదేశాంగ శాఖకు సమాచారం అందింది.ఈ ఆరోపణలపై న్యూదిల్లీ తీవ్రంగా స్పందించింది. ఇవి పూర్తి అసంబద్ధమైనవని పేర్కొంది. ఓటు బ్యాంక్ రాజకీయాలతో నడిచే ట్రూడో సర్కారు అజెండాకు అనుకూలంగా ఉన్నాయని మండిపడింది. కెనడా చర్యతో.. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ పేరును అనుమానితుల జాబితాలో చేర్చినట్లైంది. 2023లో ఆ దేశ ప్రధాని ట్రూడో ఆరోపణలు

మిగతా 2లో..




# డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయండి

**తెలంగాణలోనే కొనసాగించండి**

**క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్‌లు**

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు సోమవారం కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన వేర్వురుగా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని ఐఏఎస్ అధికారులు కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అధికారుల పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారించే అవకాశం ఉన్నట్లు

మిగతా 2లో..

### గాంధీ ప్రాంగణంలో

# ఎగిసిపడ్డ కన్నీటి కెరటం

**భావోద్వేగాల మధ్య గాంధీ ఆస్పత్రికి సాయిబాబా భౌతికకాయం అప్పగింత**

**తరలివచ్చిన వేలాది మంది ప్రజానికం • హాజరై నివాళులు అర్పించిన వివిధ పార్టీల నేతలు**





హైదరాబాద్(జనంసాక్షి): గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ప్రొఫెసర్ సాయిబాబా పార్థివదేహానికి పలువురు నివాళులర్పించారు. సీపీఐ నేత నారాయణతో పాటు పలువురు వామపక్ష నేతలు అంజలి ఘటించారు.సాయిబాబా అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. కామ్రేడ్ సాయిబాబా అమర్‌రహే, లాల్ సలాం, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. గన్‌పార్కు వద్ద 5 నిమిషాల సంతాప సమావేశం ఏర్పాటు చేస్తామని కుటుంబసభ్యులు, అభిమానులు కోరగా.. పోలీసులు నిరాకరించారు. సాయిబాబా పార్థివదేహాన్ని అంబులెన్స్‌లోనే ఉంచి నిర్వహిస్తామని చెప్పినా అనుమతివ్వలేదు. దీంతో సాయిబాబా అభిమానులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం సాయిబాబా భౌతికకాయాన్ని మౌలాలిలోని ఆయన నివాసానికి తరలించారు.పుస్తకాలు కాకుండా

మిగతా 2లో..

## పట్టుకెళ్లి కాల్చి చంపారు

**ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టుల లేఖ విడుదల**

ఖమ్మం(జనంసాక్షి): ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. దంతెవాడ నారాయణపూర్ ఎన్ కౌంటర్‌లో 31 మంది మావోయిస్ట్‌లు అమరుల య్యారని.. గోవాడి, బొండోస్, తుల్తులి అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్ జరిగిందని, కార్పొరేట్ మైనింగ్ కంపెనీల కోసం పోలీసులు ఆపరేషన్ కగార్ నిర్వహించారని పేర్కొంది. అక్టోబర్ 4వ లేదీ ఉదయం 11.30 నుంచి రాత్రి 9 గంటల వరకు 11 సార్లు భద్రతా బలగాలు కాల్పులు జరిపారని.. ఎదురు కాల్పులు ల్లో 14 మంది మావోయిస్ట్‌లు అమరులు అయ్యారని, మరుసటి రోజు ఉదయం అక్టోబర్ 5న కాల్పుల్లో గాయపడ్డ 17 మందిని పట్టుకుని హత్య చేశారని పేర్కొంది. తూర్పు బస్తర్ డివిజన్ కమిటీని అంతం చేయడానికి ఫాసిస్ట్ పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరి స్తుందని మండిపడింది. అమరవీరుల ఆశయాలను స్మరించుకుంటూ విప్లవోద్యమం

మిగతా 2లో..

## ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం



**రెండు గన్‌లతో సంచరించిన వ్యక్తి అరెస్ట్**

న్యూయార్క్(జనంసాక్షి):అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పై మరోసారి హత్యాయత్నానికి ప్రయత్నించడం తీవ్ర కలకలం రేపింది. ఇటీవల కాలిఫోర్నియాలోని కోచెల్లాలో నిర్వహించిన ట్రంప్ ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో ఓ వ్యక్తి రెండు గన్‌లతో సంచరిస్తున్నట్లుగా తమకు సమాచారం అందిందని సీక్రెట్ సర్వీసెస్ పేర్కొన్నాయి.

మిగతా 10లో..

## దివ్యాంగుల కోసం జాబ్‌పోర్టల్

**ప్రారంభించిన మంత్రి సీతక్క • ఉపాధిరంగాల్లో వారికి అవకాశాలు తక్కువ**

**సాధారణస్థాయివారితో పోటీపడలేక పోతున్నారని వ్యాఖ్య**

హైదరాబాద్(జనంసాక్షి): ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువగా ఉన్నాయని.. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయని, శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదని అన్నారు. పోషకాహార లోపం, ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుందన్నారు. అందుకే వాళ్లకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌ను ప్రారంభించామని మంత్రి తెలిపారు. ప్రైవేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని, దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే చాలని అన్నారు. సచివాలయంలో తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరెట్ హెల్ప్ లైన్‌లో పదిమందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, దివ్యాంగులు, వయోవృద్ధులు, సాధికారత శాఖా జేడీ శైలజ, వికలాంగ సంఘాల ప్రతినిధులు




మిగతా 2లో..

## హెజ్బొల్లా భీకర దాడి

**ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ దుర్మరణం?**

లెబనాన్(జనంసాక్షి): ఏడాదిగా సాగుతున్న హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో కీలక మలుపు. ఇటీవలి కాలంలో హమాస్ ను వదిలేసి లెబనాన్ ఉగ్ర సంస్థ హెజ్బొల్లాను టార్గెట్ చేసిన ఇజ్రాయెల్ కు భారీ షాక్.. ఎవరూ ఊహించని విధంగా.. కనీసం కలలో కూడా తలచుకోని రీతిగా ఇజ్రాయెల్ కు ఎదురుదెబ్బ తగిలింది. అది కూడా ఏకంగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) చీఫ్ మృతి చెందినట్లు ప్రచారం జరుగుతోంది. అదే నిజమైతే గనుక తీవ్ర పరిణామాలే ఉంటాయి. అమెరికా నుంచి శ్రీలంక వరకు ప్రపంచంలో ఎన్నో దేశాలకు సైన్యాలు ఉండొచ్చు. కానీ, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐపీఎఫ్) మాత్రం అత్యంత మేటి అని చెప్పక తప్పదు. చాలా చిన్న దేశానికి చెందినదే అయినా..ఐడీఎఫ్ చూపే తెగువ మామూలు స్థాయిలో ఉండదు. అయితే, తాజాగా ఐడీఎఫ్ చీఫ్ నే హతమార్చింది హెజ్బొల్లా అని అంటున్నారు. ఆ దేశంలోని బిన్యమిన ప్రాంతంలో ఉన్న సైనిక స్థావరమే లక్ష్యంగా



హెజ్‌బొల్లా మానవ రహిత విమానాలు చేసిన దాడిలో నలుగు రు ఇజ్రాయెల్ సైనికులు చనిపోయారని, దాదాపు 67 మంది గాయపడినట్లు తెలు స్తోంది. అయితే, ఐడీఫ్ అధిపతి, లెఫ్టినెంట్ జనరల్ హెర్జిహలేవి కూడా మృతుల్లో ఉన్నట్లు ప్రచారం మొదలైంది. అమెరికా కామెంటేటర్ జాక్సన్ హింక్లె సైతం దీనిని ప్రస్తావించడంతో గగ్గోలు రేగింది. ధ్రువీకరించిన (వెరిఫైడ్) ఎక్స్ ఖాతాల్లోనూ ఇదే ప్రచారమైంది. అయితే, కొద్దిసేపటి తర్వాత ఈ ప్రచారం తప్పంటూ జెరూసలెం పోస్టు కథనం ప్రచురించింది. హెజ్బొల్లా మానవ రహిత విమానాలు/ డ్రోన్లు చేసిన దాడి ఇప్పటివరకు ఇజ్రాయెల్ పై జరిగిన అతిపెద్ద దాడుల్లో ఒకటిగా పేర్కొంటున్నారు. ఈ ప్రదేశం

మిగతా 2లో..

## పట్టుకెళ్లి కాల్చి చంపారు

ముందుకు తీసుకు వెళతామని స్పష్టం చేసింది. తూర్పు బస్తర్ డివిజన్ కమిటీ పేరుతో మావోయిస్ట్ పార్టీ లేఖ విడుదల చేసింది. కాగా అబూజ్‌మడ్ అడవుల్లో శుక్రవారం అంటే అక్టోబర్ 4 జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతదేహాలను పోలీసులు శనివారం దంతెవాడ జిల్లా కేంద్రానికి తరలించారు. అక్కడ బస్తార్ ఐజీ పి. సుందర్‌రాజన్ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. మృతి చెందిన మావోయిస్టులో 13 మంది మహిళలు ఉన్నారని వెల్లడించారు. మృతులంతా ఇంద్రావతి ఏరియా కమిటీ పీఎల్‌జీఏ 6 బెటాలియన్ సభ్యులని తెలిపారు. మృతుల్లో ఇప్పటివరకు 15 మందిని పోలీసులు గుర్తించారు. వీరిపై రూ.1.30 కోట్లు రివార్డు ఉందని ఐజీ తెలిపారు. ఇంకా 16మంది మావోయిస్టులను గుర్తించాల్సి ఉందన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంలో మావోయిస్టులకు చెందిన 30 తుపాకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అబూజ్‌మడ్ అడవుల్లో సుమారు 50 నుంచి 70 మంది మావోయిస్టులు సమావేశమైనట్లు సమాచారం రావడంతో ఎస్టీఎఫ్, బీఎస్ఎఫ్, బీఆర్‌జీ బలగాలు అడవుల్లో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నేందూరు, తూలితూలి అడవుల్లోకి జవాన్లు చేరుకోగానే మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారని, ప్రతిగా బలగాలు ఎదురు కాల్పులు నిర్వహించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కాల్పులు జరిగాయన్నారు. క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్ ప్రాంతంలో ఒక ఐఎంజీ మిషన్‌గన్, 4 ఏకే 47గన్స్, ఇతర తుపాకులు, బులెట్లు, బీజీయల్స్, పేలుడు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు ఐజీ తెలిపారు. దండకారణ్య కమిటీ సభ్యురాలు నీతి అలియాస్ ఉర్మిళపై రూ.21లక్షల రివార్డు ఉందని ఐజీ తెలిపారు. ఇప్పటికి గుర్తించిన వారిలో తెలంగాణ రాష్ట్రాని చెందిన వారు ఎవరూ లేరని, మిగతా వారి గుర్తించి వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగిస్తామని వెల్లడించారు.

## డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయండి

తెలుస్తున్నది. ఏపీ విభజన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కేంద్రం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఈ సమయంలో ఐఏఎస్ అధికారులను ఏపీ, తెలంగాణ కేడర్‌లకు కేటాయించింది. అయితే, ఇందులో కొందరు అధికారులు తమను ఏపీ కేడర్‌కు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ కేడర్‌గా గుర్తించాలని కోరుతూ పలు కారణాలను చూపించారు. అయితే, ఈ విషయంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ క్యాట్‌ను ఆశ్రయించగా.. అధికారుల అభ్యర్థనను క్యాట్ పరిగణలోకి తీసుకున్నది. అయితే, ఈ తీర్పును డీఓపీటీ తెలంగాణ హైకోర్టు సవాల్ చేసింది. 2023 మార్చిలో పిటిషన్‌పై విచారించింది. అధికారుల అభ్యర్థనను పరిశీలించాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో దీపక్ ఖండేకర్ ఏకసభ్య కమిషన్‌ను కేంద్రం ఈ ఏడాది మార్చి 21న ఏర్పాటు చేసింది. కమిటీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అభ్యర్థనలను పరిశీలించింది. వ్యక్తిగతంగానూ విచారించి.. అభ్యర్థలను తిరస్కరించింది. ఈ క్రమంలో డీఓపీటీ ఏపీ కేడర్‌కు కేటాయించిన ఆలిండియా సర్వీస్ అధికారులను ఏపీ కేడర్‌కు వెళ్లాల్సిందిగా ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 16లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని డీఓపీటీ స్పష్టం చేసింది. అయితే, డీఓపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ నలుగురు అధికారులు క్యాట్‌ని ఆశ్రయించారు.

## ప్రధాని మోడీతో అతిషి భేటీ

తొలిసారి ఆమె ప్రధానిని కలుసుకున్నారు. సమావేశం ఎజెండా ఏమిటనేది మాత్రం వెంటనే తెలియలేదు. ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం కేటాయింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు, ప్రభుత్వానికి మధ్య మాటల యుద్ధం నడుస్తున్న తరుణంలో ప్రధానితో అతిషి సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రధానిని ఢిల్లీ సీఎం కలుసుకున్నట్టు పీఎంఓ ఒక ట్వీట్‌లో ధ్రువీకరించింది. అయితే ఇంతకు మించిన సమాచారం ఏదీ తెలియజేయలేదు. ప్రధానితో సమావేశమైనట్టు 'ఎక్స్' వేదకగా అతిషి తెలిపారు. ఢిల్లీ అభివృద్ధికి, సంక్షేమానికి కేంద్రం సహకరిస్తుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎక్సైజ్ పాలసీ కుంబకోణంలో ఐదు నెలల జైలు అనంతరం బెయిలుపై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ తన సీఎం పదవికి రాజీనామా చేయడంతో అతిషి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు.

## గద్దర సినిమా అవార్డులపై ప్రభుత్వం కసరత్తు

**కమిటీ సభ్యులతో సమీక్షించిన డిప్యూటి సిఎం భట్టి**



**హైదరాబాద్(జనంసాక్షి):**గద్దర్ సినిమా అవార్డుల ఎంపికపై విధివిధానాలు ఖరారు చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. సోమవారం సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అవార్డుల కమిటీ చైర్మన్ బి. నర్సింగ్ రావు, వైస్ చైర్మన్ దిల్ రాజు, సలహా మండలి సభ్యులు తమ్మారెడ్డి భరద్వాజ, గుమ్మడి వెన్నెల, తనికెళ్ళ భరణి, డి. సురేష్ బాబు, వందేమాతరం శ్రీనివాస్, అల్లాణి శ్రీధర్, సానా యాది రెడ్డి, హరీష్ శంకర్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్, రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి హనుమంత రావు, ఏక్సిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు లు పాల్గొన్నారు.

## హైడ్రా ఆగితే..హైదరాబాద్ మరో వయనాడ్

**టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు**

**నిజామాబాద్(జనంసాక్షి):**ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా ఆగిపోతే.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మరో వయనాడ్ అవుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా అంశంలో వెనక్కి తగ్గేది లేదని.. హైడ్రా, మూసీ ప్రక్షాళన నిరంతరంగా కొనసాగుతోందని తేల్చి చెప్పారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన మీద కేటీఆర్, హరీష్ రావు, కిషన్ రెడ్డిలవి చిల్లర మాటలని ఫైర్ అయ్యారు. నిజామాద్ జిల్లాలో పర్యటించిన మహేష్ కుమార్ గౌడ్.. ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ కార్యకర్తలతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్ళలో యువతకు ఉద్యోగాలు ఇవ్వని బీఆరెస్‌కు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పెద్ద ఎత్తున ఉద్యోగాలిచ్చామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద దుష్ప్రచారం చేయటానికి బీఆర్ఎస్, బీజేపీ ఒకటయ్యాయని.. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కాళేశ్వరం సహా బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై ఉక్కుపాదం మోపతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనను వివరిస్తూనే స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి బీఆర్ఎస్, బీజేపీ నేతలకు లేదని అన్నారు. నిలిచిపోయిన ఎల్ఆర్ఎస్, మాస్టర్ ప్లాన్ అంశాలపై అందరితో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. లోకల్ బాడి ఎన్నికలను సాధ్యమైనంత తొందరగా నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో కుల గణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. రుణమాఫీ, రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం, స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్లు తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.





## గాంధీ ప్రాంగణంలో ఎగిసిపడ్డ కన్నీటి కెరటం

సమాజాన్ని చదివేవారు మేధావులని సీపీఐ నేత నారాయణ అన్నారు. సాయిబాబా అలాంటి వ్యక్తి అని కొనియాడారు. గన్‌పార్కు వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. సాయిబాబాను పదేళ్లు అన్యాయంగా జైల్లో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. దోషి ఎవరో తేల్చాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తికి లేఖ రాస్తామని నారాయణ చెప్పారు. సాయిబాబా భౌతిక కాయానికి మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కోదండరామ్ నివాళి అర్పించారు. జైలు నుంచి వచ్చిన కొన్నాళ్లకే సాయిబాబా మరణించడం బాధాకరమని హరీశ్‌రావు అన్నారు. సమాజంలో మార్పు, హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. హక్కుల కోసం పోరాడేవారిపై అక్రమ కేసులు పెట్టడం బాధాకరమన్నారు.సాయిబాబాపై కేంద్రం అణచివేత ధోరణితో వ్యవహరించిందని కోదండరామ్ తెలిపారు. ఆయన మృతికి కేంద్రం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రాల అమలు కోసం సాయిబాబా పోరాడారని తెలిపారు. ప్రజాస్వామ్యవాదులంతా ఆయన నిర్బంధాన్ని ఖండించారని కోదండరామ్ గుర్తుచేశారు.

# వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణానికి ముహూర్తం ఖరారు

షూటింగ్స్ కూడా జరుపుకున్నాయి. ఈ అడవిని ఆనుకొని సుమారు 20 వరకు చిన్న పల్లెలు, తండాలున్నాయి. పశువుల మేత, ఇతరత్రా అవసరాలకు స్థానిక ప్రజలు ఈ అడవిపై ఆధారపడుతుంటారు. అడవి మధ్యలో చిన్న చిన్న నీటివనరులు, వాగులు వంకలున్నాయి. ఎంతో అహ్లాదకరంగా ఉండే ఈ అటవీ ప్రాంతంలో జీవవైవిధ్యం కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. పెద్ద జంతువులేవీ లేకపోయినా రకరకాల పక్షులు, జింకలు, దుప్పులు కనిపిస్తాయి. ఇక్కడ అనేక ఔషధ మొక్కలు ఉండటంతో చాలా మంది శాస్త్రవేత్తలు ఈ ప్రాంతంలో నిత్యం అన్వేషణ సాగిస్తుంటారు.అలాంటి ఈ అటవీ ప్రాంతంలోని భూముల్లో 2900 ఎకరాలను నేవీకి అప్పగించారు. ఆ భూముల్లో లక్షా 93 వేల చెట్లున్నట్లు గుర్తించారు. మరో 300 నుంచి 400 ఎకరాల్లో గడ్డి భూములున్నాయి. నేవీకి అప్పగించిన భూముల్లోని చెట్లను పూర్తిగా తొలగించబోమని అధికారులు చెబుతున్నారు. అవసరమైతే తొలగించాల్సిన చెట్లను వేళ్లతో సహా పెకిలించి గడ్డిభూముల్లో నాటాలని అటవీ శాఖ అధికారులు ఆలోచిస్తున్నారు. విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న ఈస్టర్న్ నావల్ కమాండ్ దామగుండంలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్?ను నిర్మించబోతుంది. వీఎల్ఎఫ్ అంటే వెరీలో ఫ్రీక్వెన్సీ రాడార్ అంటారు. ఈ రాడార్ వ్యవస్థ ద్వారా సముద్రంలో ఉన్న ఓడలు, జలాంతర్గాముల్లోని సిబ్బందితో సమాచారాన్ని పంచుకోవచ్చు.ఈ వ్యవస్థ 3 కేజీహెచ్‌జడ్ నుంచి 30 కేజీహెచ్‌జడ్ రేంజ్‌లో తరంగాలను ప్రసారం చేస్తోంది. నీటిలో 40 మిటర్ల లోతు వరకు ఈ తరంగాలు వెళ్తాయి. అలాగే ఈ వ్యవస్థ వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న వాటికి సిగ్నల్స్ చేరవేయగలదు. రక్షణ రంగంతోపాటు ఇతర రేడియో కమ్యునికేషన్ అవసరాల కోసం ఈ సాంకేతికతను వినియోగిస్తారు. దేశంలో ఇది రెండో అతిపెద్ద స్టేషన్. ఒకటి తమిళనాడులోని తిరునల్వేలో ఉండగా ఇప్పుడు దామగుండంలో రెండో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. సముద్రం లేని తెలంగాణలో నేవి రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం ఏంటనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన ఆరేబియా సముద్రంలో ఉన్న ఓడలు, జలాంతర్గాముల్లోని సిబ్బందితో మాట్లాడటానికి వీలుగా ఈ రెండు ప్రాంతాలకు మధ్యలో ఉన్న తెలంగాణలోని దామగుండం ప్రాంతాన్ని నేవీ ఎంచుకుంది. సముద్ర మట్టానికి 360 ఎడుగుల ఎత్తున ఉండటం అటవీ ప్రాంతం కావడం, హైదరాబాద్‌కు 60 కిలోమీటర్ల దూరంలో ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని నేవి అధికారులు చెబుతున్నారు. దామగుండం రిజర్వు ఫారెస్ట్‌లో రాడార్ స్టేషన్ నిర్మాణాన్ని పలు పర్యావరణ సంస్థలు వ్యతిరేకిస్తున్నాయి. పచ్చదనం, జీవ వైవిధ్యంపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.2027 నాటికి అందుబాటులోకి : మూసీ, ఈసీ నదులు ప్రమాదంలో పడతాయని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ మహానగరానికి వరద ముంపు కూడా ఉండబోతుందని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వాలకు లేఖలతోపాటు న్యాయస్థానాల్లో అనేక కేసులు దాఖలయ్యాయి. మరోవైపు ఈ స్టేషన్?కు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు కూడా దశాబ్దకాలంగా దామగుండం అటవీ సంరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ పేరుతో పోరాటం చేస్తున్నారు. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

## హెజ్బొల్లా భీకర దాడి..

ఐడీఎఫ్ గోలాన్ బ్రిగేడ్ ట్రైనిస్ సెంటర్ లోని మెస్ గా చెబుతున్నారు. కాగా, డ్రోన్ల దండుగా రావడంతో ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఏం చేయలేకపోయినట్లు తెలుస్తోంది. ఐడీఎఫ్ ప్రతినిధి హగారీ మాత్రం.. యుద్ధంపై తమకు పూర్తిగా పట్టు ఉందని ప్రకటించారు. ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను మానవ రహిత విమానం ఎలా తప్పించుకొందో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.లక్షన్నర రాకెట్లు హెజ్బొల్లా సొంతం. అయితే, దాని దగ్గర ఉన్న మిర్సాద్–1 రకం చాలా కీలకంగా చెబుతారు. దీంతోనే తాజాగా దాడి చేసిందని తెలుస్తోంది. 3 వేల మీటర్ల ఎత్తు దాకా ఎగురుతూ 40 కేజీల పేలుడు పదార్థాలతో ఈ డ్రోన్ 120 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలపై గంటకు 370 కిలోమీటర్ల వేగంతో దాడి చేస్తుందట. ఇరాన్ సూసైడ్ డ్రోన్ మొహాజిర్–2 శ్రేణికి చెందినది మిర్సాద్–1.. హెజ్‌బొల్లా ప్రధాన డ్రోన్. రెండేళ్లుగా వాడుతోంది. ఉగ్ర సంస్థ భారీ సంఖ్యలో రాకెట్లతో కలిపి మిర్సాద్–1 డ్రోన్లను ప్రయోగించిందని.. అందుకే ఇజ్రాయెల్ అడ్డుకోలేకపోయిందని నిపుణులు చెబుతున్నారు. ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను డ్రోన్లు తప్పించుకోవడం తొలిసారి అని ఇజ్రాయెల్ చెప్పింది. తమ డిఫెన్స్ ఫోర్స్ చీఫ్ చనిపోతే ఇజ్రాయెల్ ప్రతీకారం ఎలా ఉంటుందో ఊహించలేం.. దీనికి అమెరికా కూడా తోడుగా వస్తుంది. అసలే ఇరాన్ పై రేపోమాపో దాడి చేసేలా, వారి అణు స్థావరాలను లక్ష్యం చేసుకునేలా ఉంది ఇజ్రాయెల్. ఈ క్రమంలో ఐడీఎఫ్ చీఫ్ మరణం వారిని విపరీతంగా రెచ్చగొట్టినట్లే అవుతుంది.

## ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

**స్టాక్‌హోమ్(జనంసాక్షి):**ఆర్థికశాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి వరించింది. రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఈ అవార్డును ప్రకటించింది. మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన డారన్ ఏస్‌మోగ్లు, సిమన్ జాన్సన్, యూనివర్సిటీ ఆఫ్ చికాగోకు చెందిన జేమ్స్.ఎ.రోబిన్‌సన్‌లకు ఈ యేటి ఎకనామిక్స్ నోబెల్ దక్కింది. సమాజ శ్రేయస్సును నిర్ణయించడంలో సంస్థల పాత్రపై వీరు చేసిన అధ్యయనానికి గానూ నోబెల్ బహుమతి దక్కింది. గతేడాది కూడా ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ పురస్కారం దక్కింది. బెన్ ఎస్ బెర్నాంకి, డగ్లస్ డబ్ల్యూ. డైమండ్, ఫిలిప్ హెచ్.డిబ్విగ్‌లు నోబెల్‌ను అందుకున్నారు. బ్యాంకులు, ఆర్థిక సంక్షోభాలపై ఈ ముగ్గురు పరిశోధనలు చేశారు. ఆర్థిక సంక్షోభాల వేళ బ్యాంకుల పాత్ర ఎంత ముఖ్యమైందన్న విషయాన్ని ఈ ముగ్గురూ తమ పరిశోధనల్లో వెల్లడించారు. బ్యాంకులు దివాళా తీయకుండా ఉండేందుకు ఈ స్టడీ చాలా కీలకమైందని నోబెల్ కమిటీ అభిప్రాయపడింది. కాగా, స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఏటా ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న విషయం తెలిసిందే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నెబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన జ్ఞాపకార్థం ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటికే వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాల్లో, సాహిత్యంలో నోబెల్ గ్రహీతల పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇవాళ అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతిని ప్రకటించారు.

## దివ్యాంగుల కోసం జాబ్‌పోర్టల్

తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని, అందుకోసమే పోర్టల్‌లో అందుబాటులోకి తెచ్చామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సంక్షేమ నిధుల నుంచి ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నామని, ప్రైవేట్ ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. గతంలో ఒక శాతం ఉంటే దాన్ని నాలుగు శాతానికి పెంచెందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు పాటిస్తామని చెప్పారు. సంక్షేమం, విద్య, ఉద్యోగ రంగంలో దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని స్పష్టం చేశారు. దివ్యాంగుల పరికరాల కోసం ఈ ఏడాది బ్జడెట్లో రూ. 50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దివ్యాంగులు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా మాకే.. వారి సమస్యలను షేర్ చేయొచ్చునని, మెసేజ్ పాస్ చేస్తే చాలని.. వారి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, చాల కాలంగా పెండింగ్‌లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలుపెట్టామని మంత్రి సీతక్క తెలిపారు. దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం చేయూతనిస్తామని చెప్పారు. కాగా మహిళా శిశు సంక్షేమ డైరెక్టరేట్ కాల్ సెంటర్లో పదిమంది దివ్యాంగులకు మంత్రి సీతక్క అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ అందజేశారు.

## సమాచారం ఉంటే తెలపండి

ఈ నెల 16, 17వ తేదీల్లో భాగమతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంపై చెన్నైలో రైల్వే ఉన్నతాధికారులు దర్యాప్తు చేయనున్నారని రైల్వే ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ నేపథ్యంలో ఘటనకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే ప్రజలు తమను సంప్రదించాలని దక్షిణ రైల్వే సోషల్ మీడియా వేదికగా ప్రకటన వెలువరించింది. రైలు ప్రమాదంపై అధికారులు భిన్న కోణాల్లో విచారణ జరుపుతున్నారు. ప్రమాదానికి కారణం సాంకేతిక లోపమా? సిగ్నలింగ్ వైఫల్యమా? కుట్ర కోణమా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఎవరి వద్ద అయినా ఆధారాలు ఉంటే..వాటితో పాటు చట్టబద్ధమైన విచారణకు హాజరు కావాలని కోరారు. కాగా ఈ కేసు విచారణ పార్క్ టౌన్‌లోని చెన్నై డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) కార్యాలయంలో రైల్వే భద్రత కమిషనర్ నేతృత్వంలో జరగనున్నట్లుగా వెల్లడించారు. మైసూరు నుంచి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మీదుగా బిహార్‌లోని దర్భాంగ వెళ్లాల్సిన భాగమతి ఎక్స్‌ప్రెస్ (12578) రైలు శుక్రవారం వేగంగా వచ్చి తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా కవరైపెట్టై రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైలును ఢీకొన్న విషయం తెలిసిందే. దీంతో 13 కోచ్‌లు పట్టాలు తప్పాయి. కొన్ని చెల్లాచెదురుగా పడిపోగా, మరికొన్ని ఒకదాని పైకి మరొకటి ఎక్కాయి. ఈ ప్రమాదంపై స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు తిరువళ్లూరు పోలీసులు నాలుగు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఘటనకు గల కారణాలను తెలుసుకోవడానికి ఎన్ఐఏతో సహా వివిధ ఏజెన్సీల బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి.

# కెనడా చర్యలపై భగ్గుమన్న భారత్

చేసిన నాటి నుంచి వాటికి సంబంధించి ఎటువంటి ఆధారాలను భారత్‌తో పంచుకోలేదని విదేశాంగశాఖ వెల్లడించింది. ఇప్పటికే తాము పలు మార్లు ఆ దేశ సర్కారును అభ్యర్థించామని వెల్లడించింది. రాజకీయ లబ్ధికోసమే తాజాగా ఎటువంటి ఆధారాలు లేకుండా భారత్‌పై విమర్శలు చేస్తున్నట్లుందని ఆగ్రహం వ్యక్తం చేసింది.ఆ దేశ ప్రధాని ట్రూడో 2018 నుంచే భారత్‌తో ఘర్షణాత్మక వైఖరిని అవలంభిస్తున్నట్లు ఆధారాలున్నాయ విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది. భారత్‌లో వేర్పాటువాదాన్ని ఎగదోసేవారిని ఆయన మంత్రి వర్గంలో చేర్చుకొనడాన్ని గుర్తుచేసింది. దీనికి తోడు 2020లో భారత రాజకీయాల్లో ట్రూడో నేరుగా జోక్యం చేసుకొనే యత్నం చేశారంది. భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మకు 36 ఏళ్ల దౌత్య అనుభవం ఉందని విదేశాంగశాఖ వెల్లడించింది. ఆసియాన్ సమావేశాల సందర్భంగా లావోస్‌లో భారత ప్రధాని మోదీ, కెనడా ప్రధాని ట్రూడో భేటీ అయినట్టు సమాచారం. అయితే ఇరువురి మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని భారత్ స్పష్టంచేసింది. కేవలం వారిద్దరూ ఎదురుపడ్డారని భారత్ అధికారులు తెలిపారు. అక్కడ భారత వ్యతిరేక కార్యకలాపాలపై కెనడా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేవరకు, పరిస్థితి సాధారణస్థితికి చేరుకోవడం కష్టం" అని అప్పట్లోనే విదేశాంగశాఖ వర్గాలు పేర్కొన్నాయి.

**ఎవరీ సంజయ్ కుమార్ వర్మ..?**

ప్రధాని జస్టిన్ ట్రూడో వైఖరితో భారత్–కెనడా మధ్య సంబంధాలు తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొంటున్నాయి. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో భాగంగా భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ సహా పలువురు దౌత్యవేత్తలను 'పర్సన్ ఆఫ్ ఇంట్రెస్ట్'లుగా (అనుమానితులుగా) పేర్కొంటూ ట్రూడో సర్కార్ తీసుకున్న నిర్ణయంపై భారత్ భగ్గుమంది. ఈ ఆరోపణలు కెనడా ప్రభుత్వపు ఓటు బ్యాంకు రాజకీయాలకు అద్దం పడుతున్నాయని తీవ్ర నిరసన వ్యక్తంచేసింది. నిజ్జర్ హత్యకేసు విషయంలో భారత ప్రభుత్వ వైఖరిని సంజయ్ కుమార్ వర్మ స్పష్టంగా వినిపిస్తున్న సంగతి తెలిసిందే. సంజయ్.. 1988 బ్యాచ్‌కు చెందిన ఐఎఫ్ఎస్ (ఇండియన్ ఫారిన్ సర్వీస్)అధికారి. పట్నా యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. అనంతరం ఐఐటీ దిల్లీలో ఉన్నతవిద్యను పూర్తిచేశారు. ఫిజిక్స్‌లో పట్టా పొందారు. ఐఎఫ్ఎస్‌లో అడుగుపెట్టిన తర్వాత హాంకాంగ్, చైనా, వియత్నాం, తుర్కియే, ఇటలీలో దౌత్య సేవలు అందించారు. రిపబ్లిక్ ఆఫ్ సుడాన్‌లో ఇండియన్ అంబాసిడర్‌గా పనిచేశారు. తర్వాత భారత విదేశాంగ శాఖలో సంయుక్త కార్యదర్శిగా, అదనపు కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. జపాన్, మార్షల్ ఐలాండ్స్‌లోనూ విధులు నిర్వర్తించారు. సెప్టెంబర్ 2022లో కెనడాలో భారత హైకమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇలా దౌత్యపరంగా మూడు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఆయన సొంతం.గత ఏడాది జూన్‌లో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలో హత్యకు గురయ్యాడు. ఈ ఘటన వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలకు దారితీశాయి. అవన్నీ నిరాధారమైన, కుట్రపూరిత ఆరోపణలేనని కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఒత్తిడికి లోనవుతోన్న తరుణంలో సంజయ్ కుమార్ వర్మ, ఇతర దౌత్య సిబ్బంది అక్కడ సేవలు కొనసాగిస్తున్నారు.ఇదిలా ఉంటే.. ఆసియాన్ సమావేశాల సందర్భంగా లావోస్‌లో భారత ప్రధాని మోదీ, కెనడా ప్రధాని ట్రూడో భేటీ అయినట్టు సమాచారం. అయితే ఇరువురి మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని భారత్ స్పష్టంచేసింది. కేవలం వారిద్దరూ ఎదురుపడ్డారని భారత్ అధికారులు తెలిపారు. "అక్కడ భారత వ్యతిరేక కార్యకలాపాలపై కెనడా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేవరకు, పరిస్థితి సాధారణస్థితికి చేరుకోవడం కష్టం" అని అప్పట్లోనే విదేశాంగశాఖ వర్గాలు పేర్కొన్నాయి.

కెనడా దౌత్యవేత్తకు సమన్లు

ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్యకేసులో ఇటీవల భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ సహా పలువురు దౌత్యవేత్తలను 'పర్సన్ ఆఫ్ ఇంట్రెస్ట్'లుగా కెనడా పేర్కొనడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది.అవి అసంబద్ధ చర్యలుగా మండిపడింది. ఈ క్రమంలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చర్యలను వ్యతిరేకిస్తూ భారత్‌లోని కెనడా దౌత్యవేత్తకు తాజాగా సమన్లు జారీ చేసింది .నిజ్జర్ హత్య కేసులో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ పేరును కెనడా అనుమానితుల జాబితాలో చేర్చింది. వీటిని తప్పుపట్టిన భారత్.. ఈ ఆరోపణలు కెనడా ప్రభుత్వపు ఓటు బ్యాంకు రాజకీయాలకు అద్దం పడు తున్నాయని తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే భారత్‌లోని కెనడా రాయబారి స్టీవర్ట్ వీలర్‌కు సమన్లు జారీచేసింది. నిజ్జర్ హత్యకేసు విషయంలో భారత ప్రభుత్వ వైఖరిని సంజయ్ కుమార్ వర్మ స్పష్టంగా వినిపిస్తున్న సంగతి తెలిసిందే.

# రాడార్ సెంటర్‌తో మూసీ ఉనికి అంతర్ధానం


అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నేవీకి సంబంధించిన వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణం ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఓ వైపు మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ పేరుతో లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతూనే మరోవైపు మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడమేమిటని కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇదెక్కడి ద్వంద్వ వైఖరంటూ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏం ప్రయోజనాలు ఆశించి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తుండటాన్ని బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. రామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని కేటీఆర్ చెప్పారు. దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగంతో పాటు 12 లక్షల చెట్లను నరికివేసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారన్నారు. జనవాసాలే లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఎందుకు తెలంగాణలో నిర్మిస్తున్నారో చెప్పాలన్నారు. మాట్లాడితే మూసీ పరిరక్షణ అని చెబుతున్న ముఖ్యమంత్రి మూసీనే ప్రమాదంలో పెట్టే ఈ ప్రాజెక్ట్‌కు ఎందుకు అంగీకారం తెలిపారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్ల సమయంలో ఎంత ఒత్తిడి తెచ్చినప్పటికీ తమ ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌కు అంగీకారం తెలపలేదని కేటీఆర్ గుర్తు చేశారు. దేశంలోనే అటవీ సామర్థ్యాన్ని పెంచేందుకు హరితహారం చేపట్టి అటవీ విస్తీర్ణాన్ని బీఆర్ఎస్ సర్కార్ పెంచిందన్నారు. అలాంటిది రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగాన్ని నాశనం చేసేలా చర్యలు చేపట్టడమేమిటని కేటీఆర్ ప్రశ్నించారు. ంగానది జన్మస్థానం గంగోత్రి వద్ద 150 కిలోమీటర్ల పరిధిని కేంద్రం ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గంగోత్రికి ఒక న్యాయం, మా మూసీ నదికి మరో న్యాయమా అంటూ నిలదీశారు. దామగుండంలో ఏర్పాటు చేస్తున్న రాడార్ కేంద్రం వికారాబాద్ అడవుల్లోనే మూసీ జన్మస్థానంలోనే ఉందన్నారు. నది పుట్టిన ప్రాంతాన్ని 'ఎకో సెన్సిటివ్ జోన్'గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నేవీ రాడార్ ఏర్పాటుతో మూసీ నది అంతర్థానం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 'సోర్స్ ఆఫ్ ద రివర్'పై ఇది గొడ్డలి పెట్టని చెప్పారు. మూసీ నది పురుడు పోసుకున్న చోట 12 లక్షల చెట్ల నరికివేతతో కోలుకోలేని అనర్థం జరుగుతుందన్నారు. పర్యావరణ సమతుల్యతకు పెను ప్రమాదాన్ని సృష్టించే ఈ ప్రాజెక్ట్‌ను విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం.. ÷ఔసీ నదిని ఫణంగా పెట్టేందుకు సహకరిస్తూ మరో వైపు మూసీ పరిరక్షణ అంటూ ముఖ్యమంత్రి డ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మూసీ పరిరక్షణపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాడార్ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకారం తెలిపేది కాదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అంగీకారం తెలిపేది కాదన్నారు. మూసీ పేరుతో వేల కోట్ల దోపిడీ చేయాలన్న ఆలోచనే తప్ప నిజంగా నది పరిరక్షణపై ఈ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. దేశ రక్షణ విషయంలో తెలంగాణ ముందుంటుంది కానీ జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి నష్టం చేస్తామంటే అంగీకరించమని చెప్పారు. రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఆరేళ్లుగా 8వేల కోట్లపైగా ఫీజు రీయంబర్స్ మెంట్స్ పెండింగ్

- తక్షణమే ఫీజులను వసూళ్లు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు

**హైదరాబాద్, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి 8 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు డిమాండ్ చేశారు. ఈ ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ,పేద విద్యార్థులు తమ అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారు. ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపిస్తున్నామని ,జీతాలు చెల్లించలేమని ఈరోజు నుంచి కళాశాలల బంద్ కు పిలుపునిచ్చారు. దీనిని ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ, పి.జి. కళాశాలలు కంటే ప్రైవేట్ రంగంలో ఎక్కువ ఉన్నాయని వాటిలో ఎక్కువ మంది పేద విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ విద్యార్థులే నష్టపోతారని ,ఒక్క ప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థుల ఫీజులను గత ప్రభుత్వం వలె విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను ప్రైవేట్ రంగంలో మార్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# పత్తికి గిట్టుబాటు ఏది?



- నష్టానికి దళారులకు అమ్ముకుంటున్న వైనం

రాజోలి, అక్టోబర్ 14 (జనంసాక్షి) : పత్తి రైతులు ఈ ఏడాది పంటను అమ్ముకునేందుకు కష్టాలు పడుతున్నారు. సరైన గిట్టుబాటు ధర లేకపో వడంతో పంట దళారుల పాలవుతోంది. నష్టానికి పంటను అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పత్తి పంటను 6,800 ఎకరాల్లో రైతులు సాగు చేశారు. పత్తి పంటకు ఎకరాకు రూ. 30 నుంచి రూ.35 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతులు చెబుతున్నారు. ఎకరాకు 8 నుంచి 10 క్వింటాల వరకు దిగుబడి వస్తుందన్నారు. తగిన మద్దతు ధర లేకపోవడంతో దళారులకు తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. మార్కెట్‌లో ప్రస్తుతం క్వింటా ధర రూ.7,521 కాగా దళారీలు రూ.6,000 నుంచి రూ.6,500 కొనుగోలు చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. స్థానికంగా పత్తి కొనుగోలు కేంద్రం లేకపోవడం, మార్కెట్‌కు తరలించడానికి సరైన రవాణా సదుపాయం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో దళారులకు విక్రయించుకోవాల్సి వస్తోందని చెబుతున్నారు. పత్తి విత్తనాలు వేసిన నాటి నుంచి పురుగు మందులకు ఎకరాకు రూ.15వేల వరకు ఖర్చు చేస్తున్నామని, తీరా పంట చేతికి వచ్చిన తరువాత గిట్టుబాటు ధర లేక నష్టానికి అమ్ముకుంటున్నామని వాపోతున్నారు. గత రెండేళ్లుగా భారీ వర్షాలు, ముసురు వర్షాల కారణంగా ఈ ఏడాది కూడా ముసురు వర్షలాతో పంట పోయిందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి గిట్టు బాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.

**పెట్టుబడులు పెరిగాయి**

నేను 4 ఎకరాల్లో పత్తిని సాగు చేస్తున్నాను. ఈ ఏడాది రూ.లక్ష 50 వేల వరకు పెట్టుబడి పెట్టాను. ముఖ్యంగా పత్తిలో తెగుళ్ల నివారణకు వాడే పురుగు మందులు గతంలో కంటే మూడురెట్లు ఎక్కువగా ధరలు పెరిగాయి. దీనికితోకు వ్యవసాయ కూలి కూడా పెరగడంతో పత్తి సాగుకు ఎక్కువ పెట్టుబడి అవుతుంది. పంట దిగుబడి బాగున్నా మద్దతు ధర లేదు. దీంతో నష్టం తప్పడం లేదు.

– పి.అల్లిపిరా రైతు, రాజోలి

**గిట్టుబాటు ధర ప్రకటించాలి**

ఆరుగాలం పడిన శ్రమ అంతా అయి పోయింది. పెట్టుబడి కూడా తిరిగిరాని దుస్థితి నెలకొంది. నేను 4 ఎకరాల్లో పత్తిని సాగు చేస్తున్నాను. దళారీలకు తక్కువ ధరకు రైతులు పంటను అమ్ముకోవాల్సి వస్తుంది. ప్రభుత్వం గిట్టు బాటు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలి.

– రైతు జి.తిక్కయ్య, మానుదొడ్డి

# బైక్‌ను ఢీకొన్న బోర్‌వెల్ లారీ

- యువకుడు అక్కడిక్కడే మృతి

**మహబూబాబాద్, అక్టోబరు 14 (జనంసాక్షి) :** మహబూబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్‌ను బోర్ వెల్ లారీ ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన తొర్రూరు పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిని వివరాలు ఇలా ఉన్నాయి. ఫొటో గ్రాఫర్ కూన వరుణ్ (20) అనే యువకుడు బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో తొర్రూరు పట్టణంలోని వరంగల్ ? ఖమ్మం జాతీయ రహదారిపై బైక్ ను బోర్ వెల్ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వరుణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిది మేడ్చల్ జిల్లా సూరారానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఫ్రెండ్ సూర్యతో కలిసి బైక్ పై హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంటున్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# మంత్రాల నెపంతో వ్యక్తిపై దాడి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబీకులు

**కామారెడ్డి, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లాలో అనాగరిక చర్య చోటు చేసుకుంది. మూఢ నమ్మకాలు పెరిగిపోతున్నాయి. సభ్య సమాజం తలదించుకునేలా ఓ వ్యక్తి మంత్రాలు చేస్తున్నాడని ఆరోపిస్తూ దాడికి పాల్పడ్డారు. విషాదకర సంఘటన సంగారెడ్డి జిల్లా అడ్లూరులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సాయిలు అనే వ్యక్తిపై గ్రామస్తులు మంత్రాలు చేస్తున్నాడనే ఆరోపణలతో చెట్టుకు కట్టేసి కర్రలతో విచక్షణారహితంగా కొట్టారు. నెల రోజుల క్రితమే సాయిలును ఊరి నుంచి వెలివేశారు. అప్పటి నుంచి అతడు కామారెడ్డి పాతబస్టాండ్ వద్ద అద్దెకు ఉంటున్నాడు. మళ్లీ సాయిలుపై గ్రామస్తులు దాడికి పాల్పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి కుటుంబ సభ్యులు దాడి చేసిన వారిపై దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దశబ్దాల హక్కుల పోరుయోధుడు సాయిబాబా!

- మానవ హక్కుల నేత ప్రొఫెసర్ సాయిబాబాకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ విప్లవ జోహార్లు

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



మానవ హక్కుల నేత ప్రొఫెసర్ సాయిబాబాకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవన్ లో సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ పార్టీఆద్వర్యంలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలా మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఏ.లాల్‌కుమార్ మట్లాడుతూ.. సుమారు మూడున్నర దశాబ్దాల పాటు దళితుల, గిరిజనుల, ఆదివాసీల, మైనారిటీల హక్కుల కోసం పోరాడిన హక్కుల కార్యకర్త ప్రొఫెసర్ సాయిబాబా మరణం పీడిత ప్రజాఉద్యమాలకు తీరని లోటన్నారు. విద్యార్థి దశ నుంచే అంతరాలు లేని సమాజం కోసం నిరంతరం ప్రత్యక్షంగా, పరోక్షంగా పోరాటం చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా ఒక మహన్నత త్యాగం ఈ దేశం కోసం చేశారు. నిరాధారమైన ఆరోపణలతో అండా సెల్లులో ప్రొఫెసర్ సాయిబాబాను అకారణంగా బిజెపి ప్రభుత్వం పదేళ్లపాటు బంధించిన మొక్కవని దీక్షతో తన పోరాటం కొనసాగించారు. కనీస మానవీయ, కనికరం లేని ఫాసిస్ట్ ప్రభుత్వ విధానాలు ఫలితంగా ప్రొఫెసర్ సాయిబాబా మానసిక ఒత్తిడికి గురయ్యారు. కేంద్ర ప్రభుత్వం ప్రొఫెసర్ సాయిబాబా మరణానికి నైతిక బాధ్యత వహించాలి. ప్రజాస్వామ్యంలో అశాంతి, నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులలో భాగంగానే ప్రొఫెసర్ సాయిబాబా వివిధ వర్గాల రాజ్యాంగ హక్కులపై అలుపెరుగని మేధో పోరాటం చేశారు. తుది దాకా తాను నమ్మిన సిద్ధాంతం కోసం, ఆశయం కోసం నిలబడి ప్రొఫెసర్ సాయిబాబా అమరుడయ్యారు. కామ్రేడ్ సాయి బాబా ఆశయాలను కొనసాగించడమే తనకు ఇచ్చే ఘనమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఅందె మంగ,,పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి అరుణ, అరుణోదయ రాష్ట్ర నాయకులు ఎం.మల్లన్న ,ఎఐకెఎమ్మెస్ జిల్లా కార్యదర్శి రత్నం తిరుపతి, పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ఇఫ్టు నాయకులు సురేందర్, సారయ్య,ఆర్టీసీ సమ్మన్న,పిఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు అనిత, మంగ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- అధికారుల నిర్లక్ష్యంతో ఇద్దరు ప్రాణాలు బలి
- ఖేడ్..'ఎమ్మెల్యేకు నిరసన సెగ'
- దురుసుగా ప్రవర్తించాడని గ్రామస్తుల ఆందోళన





సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14, (జనం సాక్షి) కలుషితమైన బావినీరు త్రాగి ఇద్దరు మరణించగా.. మరో వందకు పైగా అస్వస్థకు గురి అవ్వగా.. అనారోగ్యానికి గురై స్థానిక నారాయణఖేడ్ ఆసుపత్రిలో కొందరు.. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రిలో మరికొందరు చికిత్సలు పొందుతుండగా.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఇంతవరకు ఎలాంటి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని వేడుకుంటే నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి దురుసుగా మాట్లాడుతూ ప్రవర్తించడాన్ని నిరసిస్తూ గ్రామస్తులు, బాధిత కుటుంబీకులు ఎమ్మెల్యేను గెలావు చేస్తూ ఆందోళన చేపట్టారు. పోలీసులు ఎమ్మెల్యే అనుచరులతో తమపై దాడికి ప్రయత్నిస్తారా అంటూ నిలదీశారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగానే రెండు ప్రాణాలు బలయ్యాయని, పదుల సంఖ్యలో చికిత్సలు పొందుతున్నారని మండిపడ్డారు. బాధితులు, గ్రామస్తులు, ఎమ్మెల్యే అనుచరులు, పోలీసుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ఎమ్మెల్యే సంజీవరెడ్డిని పోలీసుల భద్రత మధ్య తరలించారు.



# ప్రభుత్వం ఆదేశాలు పట్టించుకోని మండల ప్రజా పరిషత్ అధికారులు

- ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టని వైనం

**దౌల్తాబాద్,అక్టోబర్ 14(జనం సాక్షి) :** ప్రభుత్వం ఫైనల్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని గతంతో సర్కార్ ఆదేశించింది.అక్టోబర్ 7వ తేదీ లోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి ఫోటో ఏర్పాటు చేయాలని తెలిపినప్పటికీ దౌల్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టలేదు.సీఎం రేవంత్ రెడ్డి ఫోటో నమూనాను కూడా విడుదల చేస్తూ ప్రభుత్వం కార్యాలయాల్లో సీఎం పెట్టాలని సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.కొత్త ప్రభుత్వం ఏర్పడి పదకొండు నెలలు పూర్తి అయిన ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో లేకపోవడం గమనార్హం.

# సన్న రకం వరి సాగుపై మక్కువ చూపాలి

- రైతులకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** సన్న రకం వరి సాగుపై రైతులు మక్కువ చూపాలని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సత్యనారాయణ మాట్లాడుతూ... సన్న రకం వరి ధాన్యానికి మార్కెట్లో డిమాండ్ ఉందని, సన్న రకం బియ్యాన్ని వాడేందుకు ప్రజలు ఇష్టపడుతున్నందున రైతులు కూడా సన్న రకం వరి సాగుపై దృష్టి సారించాలని కోరారు. సన్న రకం వరి సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అందులో భాగంగానే సాగు చేసే రైతులకు 500 బోనస్ ఇస్తోందని గుర్తు చేశారు. రైతులు పండించిన వరి ధాన్యం అమ్మకాల కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. రైతుల డిమాండ్ మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ... ధాన్యం తూకాల్లో మోసాలకు తావు లేదని స్పష్టం చేశారు. తాలు తరుగు పేరిట ఎలాంటి కటింగులు ఉండవని, ఒకవేళ ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలకపల్లి రాజు, కృష్ణబాబు, నాయకులు బి. రాజు, జ్యోతి, శ్రీధర్ కొండలరావు, తిరుపతిరెడ్డి, కే సంపత్, శ్రీకాంత్, సుధాకర్ రెడ్డి, బి. సుధాకర్, మామిడి అనిల్, డీ.లింగారెడ్డి, పి చిరంజీవి, అంకూస్ తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉక్కు పిడికిలితో సమాధానం చెప్తాం

- మంత్రి కొండా సురేఖ వార్నింగ్!



**హైదరాబాద్, అక్టోబర్14 (జనంసాక్షి) :** మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. తాజాగా వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి సిఐ కుర్చీలో కూర్చున్న ఘటనతో పాటు, తన అనుచరులను విడిపించుకోవాలని హుకుం చెలాయించిన సురేఖకు పరాభవం ఎదురైందని వరంగల్ జిల్లాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఈ క్రమంలో తాజా పరిణామాలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు.కాంగ్రెస్ కార్యకర్తలు కొండ అనుచరులను అణచివేయాలని చూస్తే ఊరుకోబోమని ఉక్కు పిడికిలితో సమాధానం చెబుతామని రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిన్న రాత్రి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు తన రాకను ఉద్దేశించి కొందరు వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని కొండా సురేఖ ఖండించారు. గీసుకొండ పోలీస్ స్టేషన్లో ఏదో జరిగిందని తప్పుగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.కొండ కుటుంబం అంటే గిట్టని కొందరు వ్యక్తులు నీతిమాలిన పనులు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని ప్రాణప్రదంగా భావించే తమ పైన బురద చల్లడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. తన అనుచరులను గీసుకొండ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని, తెలిసి అక్కడికి వెళ్లానని ఇందులో తప్పేముందో చెప్పాలని ప్రశ్నించారు. ఏం జరిగిందో తెలుసుకోవడానికి స్టేషన్ కు వెళ్లానని చెప్పిన కొండా సురేఖ అంతకుమించి అక్కడ ఏమీ జరగలేదని వివరించారు. తమ అనుచరులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. కాగా మంత్రి కొండా సురేఖ వర్సెస్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫోటో పెట్టలేదని, ధర్మారం గ్రామంలోరేవూరి ఫ్లెక్సీలను చించి వేశారని రేవూరి వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గీయులకు కొండా వర్గీయులకు మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గీయులపై కొండా వర్గీయులు దాడి చెయ్యటంతో, బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దాడికి పాల్పడిన కొండా సురేఖ వర్గీయులను ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. గీసుకొండ పోలీస్ స్టేషన్ లో వీరిపైన కేసు నమోదు అయ్యింది. దీంతో కొండా వర్గీయులు ధర్మారం ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తా రోకో చేశారు. ఇక తన అనుచరుల అరెస్ట్ తో హుటాహుటిన నిన్న రాత్రి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన మంత్రి కొండా సురేఖ అకారణంగా అరెస్ట్ చేసిన తమ అనుచరులను విడుదల చెయ్యాలని పోలీసులను కోరారు. గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన మంత్రి కొండా సురేఖ సీఐ సీట్లో కూర్చోవటం కూడా మరో వివాదంగా మారింది. కొండా సురేఖ గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన క్రమంలో హుటాహుటిన సీపీ అంబర్ కిషోర్ ఝా కూడా గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్లి కొండా సురేఖతో మాట్లాడారు. తమ వారిపైన దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో సీపీ చర్యలు తీసుకుంటామని చెప్పటంతో సురేఖ శాంతించారు. అయితే కొండా సురేఖ తన అనుచరులను విడుదల చెయ్యాలని చెప్పినప్పటికీ వారిమీద నమోదైన కేసుల నేపథ్యంలో పోలీసులు వారిని విడిచిపెట్టలేదు.

# ములుగు జిల్లాకు చేరిన సీఎం కప్ క్రీడాజ్యోతి



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 14(జనంసాక్షి) :** గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నవంబర్ లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తుందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ సోమవారం ములుగు కు చేరుకుంది. క్రీడాజ్యోతి ర్యాలీకి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఘన స్వాగతం పలికారు. అనంతరం జెండా ఊపి ర్యాలిని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, మాట్లాడుతూ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం త్వరలో జరగబోయే సీఎం కప్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడమే ముఖ్య లక్షమని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున సీఎం కప్ క్రీడలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్భుత అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు అట్టహాసంగా సుమారు 500 మంది క్రీడా భిమానులతో క్రీడాజ్యోతి ర్యాలీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు సాగింది. అంతకుముందు ములుగు మండలం ఇంచెర్ల గ్రామం ఎర్రి గట్టమ్మ వద్ద స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు అనువైన 38 ఎకరాల స్థలాన్ని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, యువజన క్రీడల అధికారి తుల రవి, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, క్రీడాకారులు, యువతి, యువకులు, విద్యార్థి, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
15 అక్టోబర్ 2024

# కామ్రేడ్ జిఎన్ సాయిబాబాకు మరణం లేదు

బొజ్జ బిక్షమయ్య




అక్టోబర్ 12, 2024 రాత్రి 8.36 గంటలకు హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో సాయిబాబా తుది శ్వాస విడిచారు. ఆయనను అమితంగా ప్రేమించే ఆయన భార్య వసంతకుమారి, కూతురు మంజీరా, తమ్ముడు రాందేవ్ తదితర కుటుంబ సభ్యులకు , ఉద్యమ సహచరులకు నా ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఆయన లాంటి మేధావి లేని లోటు పూడ్చుకోలేనిది. ఆయన మరణం సమాజం ముందు అనేక ప్రశ్నలను రేకెత్తిస్తుంది.

1) ఐదు సంవత్సరాల వయసులోనే పోలియో వచ్చి 90శాతం శారీరక అంగ వైకల్యం ఏర్పడింది. అయినా పట్టుదలతో చదివి బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఉన్నత విద్యను అభ్యసించి దేశ రాజధాని ఢిల్లీ యూనివర్సిటీ అనుబంధ కాలేజీలో ఇంగ్లీష్ ప్రొఫెసర్ గా పని చేశారు. చదువుకు అంగవైకల్యం అడ్డం కాదనీ నిరూపించాడు.

2) చదువుతో పాటు సమాజాన్ని అర్థం చేసుకున్నాడు. శారీరక అసక్తత, ఉన్నత ఉద్యోగము అయినా చదువు తన కోసమే కాదు సమాజం కోసం అని నమ్మి ఆచరించిన ఆదర్శమూర్తి. పీడిత ప్రజల విముక్తి ఉద్యమాలకు బాసటగా నిలిచి తన మేధో సంపత్తిని అందించాడు. ఆ విధంగా చదువుకు అర్థం చెప్పటమే కాక మేధావులకు కర్తవ్యాన్ని బోధించి ఒక మార్గాన్ని చూపించాడు.

3) అనగారిన ప్రజల హక్కుల కోసం పోరాడటానికి అంగవైకల్యం ఆయనకు అడ్డం రాలేదు. రిజర్వేషన్ అనుకూల ఉద్యమం, జైలు ఖైదీల హక్కుల సాధన ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమం , ఆదివాసిల హక్కుల ఉద్యమంలాంటి ఎన్నో ఉద్యమాలకు అండగా ఉన్నాడు. అఖిలభారత ప్రజా ప్రతిఘటన వేదిక ఏఐపీఆర్ఎఫ్ సంస్థకు స్వయంగా నాయకత్వం వహించాడు. ఉద్యమాలకు నాయకత్వం వహించడానికి అంగవైకల్యం గానీ, ఉన్నత ఉద్యోగం గానీ అడ్డు కావని ఆయన నిరూపించారు.

4) ఉద్యమకారులు అనేక మందికి జైలు జీవితం చాలా అనుభవం. కానీ సాయిబాబా గారు అనుభవి ంచిన జైలు జీవితం వాటన్నిటికీ భిన్నమైంది. తొమ్మిది సంవత్సరాలు "అండా సెల్" లో జీవితం కొనసాగటం అంటే నిత్యం చచ్చి బ్రతకటమే. మనుషులు ఎవరు కానరారు. ఎండ, వాన, చలి తట్టుకోలేక చనిపోయే విధంగా అతి చిన్నగా కోడిగుడ్డు ఆకారంలో "సెల్" పైకప్పు లేకుండా ఉంటుంది. ఇంతటి దుర్భర జీవితాన్ని అనుభవించి తొమ్మిది సంవత్సరాలు బ్రతకడం అంటే ఎంత ధైర్యం, ఎంత మనోనిబ్బరం, తన లక్ష్యంపై ప్రజలపై ఎంత ప్రేమ, నమ్మకం. నిర్దోషిగా విడుదలై న ఏడు నెలలకు చనిపోవడంతో అది సాయిబాబాకు మాత్రమే సాధ్యమైందని ఆయన మరణం తెలియజేస్తుంది. నేరారోపణ కాకుండా సంవత్సరాల తరబడి అనేకమంది బహుజనులు జైళ్లలో ఇలాంటి దుర్భర జీవితాన్ని అనుభవి స్తున్నారు.

5) కామ్రేడ్ సాయిబాబా మరణానికి మనువాద రాజ్యం కారణం అని అందరి కంటే ఎక్కువ ఆయనకు తెలుసు. రాజ్యం పని రాజ్యం చేసింది. కానీ ఈ రాజ్యం మారాలనుకునే వారు ఏం చేశారు? అనేది ఆయన మరణం ప్రశ్నిస్తుంది? మనువాద ఫాసిస్టు పాలక ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నాం అని చెప్పే విప్లవ పార్టీలు,వామపక్ష, బహుజన, ప్రజాతంత్ర, లౌకిక , అభ్యుదయ వాదులను ఐక్యం కమ్మని ఆయన మరణం కోరుతుంది.

6) ఈ రాజ్యాన్ని, రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్నాం. అందుకే ఈ రాజ్యంపై పోరాటం చేస్తున్నాం అని చెప్పే విప్లవ పార్టీలకు ఆయన మరణం చెప్పేదే మంటే.. చేయని నేరానికి 9 సంవత్సరాలు నాగపూర్ సెంట్రల్ జైల్లో అండా సెల్‌లో కఠిన కారాగారం అనుభవించిన తర్వాత నైనా ఈ రాజ్యాంగ పరిధిలోనే తాను నిర్దోషిగా నిరూపించ బడ్డాడు. కోర్టు తీర్పులే పాలకుల నిజ స్వరూపాన్ని మరోమారు ప్రజల ముందు బట్టబయలు చేసింది. చట్ట వ్యతిరేక పోరాటాలే కాదు చట్టబద్ధ పోరాటాలు కూడా అనివార్య అవసరమని ఆయన మరణం చెప్పింది.

7) "ప్రపంచ కార్మికులారా ఏకంకండి! జయిచేందుకు ప్రపంచ ఉంది" !! అని మార్క్స్ మహాశయుడు చెప్పాడు. "రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం" అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారు. ఆ రాజ్యాధికారం కోసం మార్క్స్ అంబేద్కర్ లు మన మార్గదర్శకులు కావాలి. లాల్ నీల్ మైత్రి నేటి చారిత్రక అవసరం కావాలి. మనువాధ వ్యతిరేక పోరాటం అందుకు కీలకంగా ఉండాలి.

మార్క్సిస్ట్ లెనినిస్ట్ సాయిధ పోరాట పార్టీలు చిన్నా, చితక అనేక వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను కలుపుకొని మన కళ్ళ ముందు మన పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంకలో అధికారంలోకి రావడాన్ని మనం చూసాం. మనదేశంలో ఆ ప్రయోగాలు చేయాలి. రాజ్యాధికారం మన చేతుల్లో ఉంటే సాయిబాబా లాంటి మేధావులను రక్షించుకుంటాం. దేశాన్ని, ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని రక్షించు కుంటాం.

**రెడ్ సెల్యూట్ సాయిబాబా**
**అమర్ హై అమర్ రహే...**

# 'బాబా'సిద్ధిఖీని చంపాల్సింది కాదు!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223



వెస్ట్ ముంబైలో విజయదశమి నాడు హత్యకు గురి అయిన ఎమ్మెల్సీ బాబా సిద్ధిఖి ని హత్య చేయాల్సినంత తప్పు ఏమి చేసాడు!ఆయనను చంపాల్సింది కాదు! ఆయన గతంలో దావుద్ ఇబ్రహీం లాంటి గ్యాంగ్ స్టర్ నుంచి కూడ బెదిరింపులను ఎదురుకున్నాడు అంటారు. ఒక సామాన్య వాచ్ రిపేరర్ కొడుకు అయిన సిద్ధిఖీ బీహార్ లోని గోపాల్ గంజ్ లో పుట్టాడు. ముంబయిలో దివంగత సినీ నటుడు,బొంబే షరీఫ్ అవార్డు గ్రహిత,మాజీ కేంద్ర మంత్రి సునీల్ దత్ ద్వారా తన 19 వ ఏటనే కాంగ్రెస్ లో చేరి రెండు సార్లు కార్పొరేటర్, మూడు సార్లు వెస్ట్ బాంద్ర ఎమ్మెల్యే గా గెలిచి, మాజీ సీఎం, దివంగత విలాస్ రావ్ దేశ్ ముఖ్ మంత్రి వర్గంలో మంత్రిగా కూడ ఉన్నారు. 2014లో ఓడిపోయాడు. ప్రస్తుతం ఆయన కొడుకు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. ప్రస్తుత మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ వెంట, కాంగ్రెస్ వీడి ఎన్సీపీ (అజిత్ గ్రూప్)లోకి వెళ్ళాడు. పవార్ మాదిరే సిద్ధిఖీ మీద ఈడీ కేసు ఉంది. 400 కోట్ల ఆయన ఆస్తులు అటాచ్ చేశారు. నిజానికి సిద్ధిఖీకి ముంబై పేదల్లో, సినీ, ఇతర ప్రముఖుల్లో మంచి పేరు, ప్రతిష్టలు ఉన్న నాయకుడు! పీడితులకు పిలిచి సహాయం చేస్తాడనే పేరున్నది.



ముంబైలో ఇఫ్తార్ విందు ఇవ్వడంలో ఆయనకు, ఆయనే సాటి, సల్మాన్ ఖాన్, షారుఖ్ ఖాన్‌ల మధ్యన మాటలు లేని సమయంలో వారిద్దరినీ సిద్ధిఖీ కాంప్రమైస్ చేశారు అంటారు. సంజయ్ దత్‌తోనూ ఆయనకు మంచి అనుబంధం ఉంది. సిద్ధిఖీ దాన ధర్మాల గురించి కథలు, కథలు గా చెప్పు కుంటారు. ఇటీవల సల్మాన్ ఖాన్ ఇంటి ఆవరణలో ను గాలిలో కాల్పులు జరిపిన విషయం తెలిసిందే! ఇటీవల ఇద్దరు పొలిటిషియన్స్ ను ముంబయిలో ఇలాగే చంపారు. కొడుకు కార్యాలయం ముందు, కారు ఎక్కుతుండగా జరిగిన ఈ కాల్పుల లో సిద్ధిఖీ మరణించాడు. ఈ సంఘటన ముంబై లా అండ్ ఆర్డర్ ముందు ఎన్నో సవాళ్ళను నిలిపింది. సల్మాన్ ఖాన్‌ను లారెన్స్ బిష్ణోయ్ టార్గెట్ చేసి చంపుతామని హెచ్చరిక చేస్తున్న నేపథ్యంలో ఆయన మిత్రుడు సిద్ధిఖీ హత్యకు గురి కావడం ఆందోళనకరం. ఒక సారి పీఎం నరేంద్ర మోడీ సంక్రాతి సందర్భంగా సల్మాన్ ఖాన్ పతంగులు ఎగిరేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అప్పుడు ఇక్కడ మోడీ మంచి అభ్యర్థి ఆయనను ఎన్నుకోండి, మా వద్ద బాబా సిద్ధిఖీ మంచివాడు, ఆయనను అక్కడ ఓటర్లు ఎన్నుకుంటారు అన్నారు. అంత దోస్తానా వారిద్దరి నడుమ ఉంది అన్న మాట. అప్పట్లో సినీ నటుడు రాకేష్ రోషన్‌పై కాల్పులు, మ్యూజిక్ డైరెక్టర్ టీ సీరిస్ అధినేతః గుల్షన్ కుమార్ హత్య లాంటివి ఆందోళన కలిగించాయి. ఇప్పుడు చాలా ఏండ్ల తర్వాత ఇలా! విఐపిలలో, బాలిఉడ్‌లో ఈ సంఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. కాల్పులు జరిపిన ముగ్గిరిలో ఇద్దరిని పోలీస్‌లు అరెస్ట్ చేసారు. వీరు యూపీ, హర్యాణకు చెందిన 19,23 ఏండ్ల యువకులు, నిరుద్యోగులు అని చెబుతున్నారు. మనిషికి 50వేల రూపాయల సుపారి తీసుకుని వచ్చారనే ప్రచారం జరుగుతున్నది. నిరుద్యోగం, అవసరం యువతను, వారు చంపే వ్యక్తి వల్ల ఈ సమాజానికి ఎంత ఉపయోగం ఉంటుంది. ఆయన ఎవరూ, ఏంటి అనేది అవసరమే లేకుండా, 15 రోజుల పాటు రెక్కి చేసి, ఆయన ఉనికిని కనుగొని చంపేశారు. అంతే వాళ్ళు నిరుద్యోగులు, వారికి డబ్బు కావాలి! అలాంటి వారు టార్గెట్ లు నిర్ణయించే వారికి కావాలి!ఒకరి బలహీత, మరొకరికి ఆసరా!సల్మాన్ ఖాన్ నిజానికి సమాజానికి ఎంత ఉపయోగ పడుతున్నారు, సిద్ధిఖీ అవసరం సమాజానికి ఎంత? వీళ్ళను టార్గెట్ చేసి చంపడం వల్ల ఎవరికి నష్టం!రాజకీయాల మీద కూడ ఇలాంటి హత్యల ప్రభావం ఎంత ఉంటుంది?ఒక రాజకీయ, సామాజిక కార్యకర్త అయిన సిద్ధిఖీ హత్యోదంతం ఒక వైపు అసలుకే దేశంలో రాజకీయాలకోసం, అధికారం కోసం కులం, మతం అంటూ మనుషులను విడదీసి మరి, ఏదో ఒక నెపం తో వెలి వేసినట్లు చేస్తున్న, చంపుతున్న ఒకే సామాజిక వర్గం టార్గెట్ గా జరుగుతున్న కుట్రలు, కుహకాలను ఎలా చూడాలి!తమకు రక్షణ లేదా? అని ఒక వర్గం ప్రజల్లో భయాందోళనలను ఎలా ఆపుతారు! ఏది ఏమైనా ఇలాంటి హత్యల ను ఆపాలి! సల్మాన్ ఖాన్ లాంటి ఈ సమాజానికి, తన సామాజిక కార్యక్రమంల ద్వారా సేవలు అందిస్తున్న వ్యక్తులను కాపాడుకోవాలి.

## విగ్రహాలు..

ఏ చౌరస్తా చూసినా
ఒక్క విగ్రహమైనా
నిగ్రహములా నిల్చుంటుంది
చరిత్ర సృష్టించినవి కొన్ని
వక్రీకరించినవి మరికొన్ని

బతికున్నప్పుడు ఏం ఉద్ధరించాడో
చచ్చి శిలా ప్రతిమై శాసిస్తున్నట్లుంది

ఆ విగ్రహలను తలుచుకున్నప్పుడల్లా
విగ్రహారాధన ఎంత అజ్ఞానమోననిపిస్తుంది

అంధకారుడికీ అద్దం చూపినట్లు
విగ్రహనికీ వినతి పత్రాలిస్తారు జనం
చెవిటివాడి ముందు శంఖముదినట్లు
విగ్రహనికీ అనుగ్రహనికీ వేడ్కొంటారు

ఏ నిరసననైనా మౌనంగా చూస్తూ
చేతకాని ప్రభుతకీ ప్రత్యక్ష సాక్షి విగ్రహం
ఆ కళ్లు ఏ కడగండ్లను తీర్చలేవు
ఆ చేతి వేళ్ళు సరైన దారిని చూపలేవు
లక్షలాది మంది నిస్సహాయంగా
అభ్యర్థిస్తున్నా ఏ విగ్రహము అభయమివ్వలేదు

ప్రాణ స్పందనలు లేని
రాతి కట్టడాలు మోసపూరిత
రాజకీయాలకు క్షుద్ర ప్రతీకలు

ఏ నిరసన ధ్వంసానికో బలియ్యి
నడిరోడ్డున తమను తాము
రక్షించుకోలేని శిలారూపాలు
వరాలివ్వలేని ఉత్సవ విగ్రహాలు

రాతితోనే ఖ్యాతి తెచ్చుకోవాలనే
స్వార్థ తలంపునకు నిదర్శనాలు
స్వార్థ రాజకీయాలకు సజీవ సాక్ష్యాలు

డా.ఐ. చిదానందం
చరవాణి - 8801444335

## ఆమె..

ఆమె పాలలాంటిది , తోడేస్తే
పెరుగవుతుంది మజ్జిగవుతుంది
వెన్నవుతుంది నెయ్యవుతుంది
ఆమె రక్తాన్ని తోడేస్తే
నిద్రలేచిన అడవి సివంగి అవుతుంది
పడిలేచిన కడలి తరంగి అవుతుంది

**కోటం చంద్రశేఖర్ 9492043348**

## చీమ - చిత్రసీమ

చీమ.....
పుట్టలో వేలు పెడితే
కుట్టకుండా ఉన్నదా!
చిత్రసీమ.....
చీమ కన్న చిన్నదా?

**జగ్గయ్య.జి, 9849525802**

మావోయిస్టులతో శాంతిచర్చలు

# భారత రాజ్యాంగానికి విరుద్ధమా?

**ఏమి కాదు అనేది మా జవాబు..**

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో జరిగిన భీకర ఎన్‌కౌంటర్ తర్వాత సెర్చ్ ఆపరేషన్‌లో, శనివారం ఉదయం మరో ముగ్గురు నక్సలైట్ల మృతదేహాలను సాయుధ బలగాలు స్వాధీనం చేసుకున్నాయనేది మరోవార్తను మీడియా మోసుకవచ్చింది. మొత్తం మృతుల సంఖ్య 31కి చేరుకుంది అని ప్రభుత్వ లెక్కలు. వారిలో 13 మంది మహిళా నక్సలైట్లు ఉన్నారు అని ఒక బిగ్ బ్రేకింగ్ న్యూస్ గాప్రజలమధ్య చక్కర్లు కొట్టింది. మరియు ఈ వార్త యావత్ సమాజంలో ప్రకంపనలను సృష్టించింది. ఎదురు కాల్పుల్లో 13 మంది మహిళలే అనేది మరొక తీవ్రమైన చర్చ.

అభివృద్ధి, భద్రతా సంబంధిత అంశాల ద్వారా నక్సల్ సమస్యను విజయవంతంగా పరిష్కరించవచ్చని ఒక విస్తృతంగా ఆమోదించబడిన అభిప్రాయం సమాజంలో ఉన్నది. కారణం, సమస్యను పూర్తిగా శాంతిభద్రతల సమస్యగా చూడకూడదు అని కొందరి మేధావుల అభిప్రాయము కూడా ఉన్నది, ఎట్ ది సేమ్ టైం..

మే 2022, ఛత్తీస్‌గఢ్ అప్పటి ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్, రాష్ట్రవ్యాప్త పర్యటనలో ప్రజలను కలుసుకున్నప్పుడు, మావోయిస్టులు ఆయుధాలు వదిలివేస్తే, వారితో శాంతి చర్చలకు రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించినది,అయినా, నేను మావోయిస్టులతో ఏ ప్రాతిపదికనశాంతి చర్చలపై మాట్లాడతాను? భారతదేశం ఫెడరల్ రిపబ్లిక్, ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, నేను ఎవరితోనైనా ముఖాముఖిగా మాట్లాడితే, వారు రాజ్యాంగంపై విశ్వాసంవ్యక్తం చేయడం చాలా ముఖ్యమైన విషయం. భారత రాజ్యాంగంపై మీకు నమ్మకం లేకపోతే నేను మీతో మాట్లాడలేను' అని కూడా అన్నారు.

పై రెండింటిని పరిశీలిస్తే.. అభివృద్ధి, భద్రతా సంబంధితమునకు చెందినది మావోయిస్టుల పోరాటము అనుకుంటే, అప్పటి ముఖ్యమంత్రి భారత దేశం ఫెడరల్ రిపబ్లిక్ దేశం అనియు, రాజ్యాంగం పై విశ్వాసం ఉంటె శాంతి చర్చలకు సంసిద్ధం అని చెప్పటంపై కొంచెంలోతు పరిశీలన అవసరం.

2004లో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో శాంతి చర్చలకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వము, దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(మార్క్సిస్ట్, లెనినిస్ట్) పీపుల్స్ వార్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) జనశక్తి నాయకులతో శాంతి చర్చలు చేసింది. ఆ సమయములో కేంద్రప్రభుత్వమూ ఈ శాంతి చర్చలకు సుముఖంగా ఉండాలి, ఒక్క రాష్ట్రంతోనే ముగింపు పలక వద్దు అని ఒక మెసేజ్ కూడా బయటకు వచ్చింది.

2004 సంవత్సరపు శాంతి చర్చలు జరిగేవిధంగా సుమారుగా 15ఏళ్ళ శ్రమ పౌర హక్కుల ప్రజాసంఘం, తెలంగాణ రాష్ట్ర బ్రాంచిది (అప్పుడు పియుసిఎల్-ఏపీ, ఇప్పుడు పియుసిఎల్ టీఎస్). ఇందులోకేశవరావు జాదవ్, జయ వింధ్యాల, ఇక్బాల్ ఖాన్, చంద్రశేఖర్, బాలకిషన్ రావ్, బాబు రావ్, ఎక్స్ హైదరాబాద్ మేయర్ శివరాజ్, ఎక్స్ ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి, రియాజుద్దీన్, కృష్ణ ప్రసాద్, హరీత్ రూధ తదితరులు, ఇంకా చాలామంది శాంతి చర్చలు రాష్ట్ర ప్రభుత్వానికి, సాయుధ నక్సలైట్స్ మధ్య జరగాలి అని వివిధ పద్ధతుల్లో మా అభిమతాన్ని తెలియచేసాము. జానా రెడ్డి, నాయని నర్సింహా రెడ్డిలు శాంతి చర్చల గురించి మేము ఎప్పుడు వెళ్లి మద్దతు గురించి అడిగిన మద్దతు తెలిపేవారు. జానారెడ్డి ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేతప్పనిసరిగా శాంతి చర్చలకు తగిన వాతావరణమును సృష్టిద్దాము అని కూడా వాగ్దానం చేసారు. చెప్పినట్లే 2004లో శాంతి చర్చలకు దారిని సుగమము చేసారు. మొదటి రౌండ్ చర్చలు సాఫీగా సాగిపోయాయి. రెండవ రౌండ్ చర్చలు 2005లో జరగవలసి ఉండే. కానీ జరగలేదు. మొదటిరౌండ్ చర్చల తరువాత, రెండవ రౌండ్ చర్చలు జరగాలంటూ మళ్లి పౌర హక్కుల ప్రజా సంఘం , తెలంగాణ రాష్ట్ర బ్రాంచిది (అప్పుడు పియుసిఎల్-ఏపీ, ఇప్పుడు పియుసిఎల్ టీఎస్) మొదలు పెట్టింది. అయితే, చర్చలలో పాలుగొన్నటువంటి నాయకులు ఎదురుకాలుపులు అనే పేరుతో చంపబడ్డారు, మరియు చర్చల్లో పాలుగొన్న ముఖ్యమైన నాయకుడు, జనశక్తి నాయకుడు రియాజ్ ఎన్కౌంటర్, చర్చల డిమాండ్‌కు పెద్ద క్వశ్చన్ మార్క్ అయ్యింది.





శాంతి చర్చలకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖత తెలియ చేయాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పుడు మొదటిసారి ఉధృత ఉద్యమాన్ని పౌరహక్కుల ప్రజా సంఘం, తెలంగాణ రాష్ట్ర బ్రాంచి (అప్పుడు పియుసిఎల్-ఏపీ, ఇప్పుడు పియుసిఎల్ టీఎస్) చేపట్టింది. 1995 నుండి మా కార్యక్రమాలలో శాంతి చర్చలు అనే ప్రస్తావన లేకుండా ఏకార్యక్రమము ముగిసేది కాదు. అటువంటి పరిస్థితుల్లో మేము శాంతి చర్చలు జరగాలి అనేడిమాండ్ ను సమాజం ముందు పెట్టినప్పుడు, నక్సల్స్ అనుబంధ సంఘాలలోని కొన్ని సంఘాలు ఎలా సాధ్యం ఇది అని వ్యతిరేకించాయి. 2003-2004 ప్రాంతాలలో మా ఉద్యమానికి పూర్తి సపోర్ట్రావటం మొదలయ్యింది. కానీ, కొన్ని పెద్దతలకాయలు అంటే, ప్రభుత్వాలతో లోపాయికారులుగా దోస్తాన కలిగిఉన్న వారు, ఆ రిలేషన్స్ ను మైంటైన్ చేసే పెద్దలు, పౌర హక్కుల ప్రజా సంఘం , తెలంగాణ రాష్ట్ర బ్రాంచి (అప్పుడు పియుసిఎల్-ఏపీ, ఇప్పుడు పియుసిఎల్ టీఎస్)కు పెద్దపీఠ ఎందుకువేయాలనే ఒక కుట్రతో మేమే చేస్తున్నాము, మేమే చేసామనే ఒక ఫీలింగ్ క్రియేట్ చేయటం జరిగింది. ఈ విషయంపై నేను, కేశవరావు జాదవ్ సార్ కలిసి చాలాసార్లు చర్చించటం అయ్యేది. ఆ పెద్దలు సార్ కు కూడా మంచి స్నేహితులు. సిద్ధాంతపరంగా విభేదాలు ఉన్నప్పటికిని, కామన్ ఎజెండా ప్రోగ్రామ్ లలో కలిసి పని చేసేవారిమి.

శాంతి చర్చలలో నేను మానిటరింగ్ కమిటీలో ఒక మెంబర్ ని. చర్చల విధి విధానాలపై రోజు కలిసిచర్చ చేసేవారిమీ. అందుకే శాంతి చర్చలు అర్ధాంతరంగా ముగిసిపోయాయని చాన్నాళ్లు బాధపడే వారిమీ. రక్తం వేరులై పారుతుంది, అందుకే, ఇలానే వదిలివేస్తే, హక్కుల సంఘం నాయకులుగా చూస్తూ ఉండలేము అని మళ్ళీ మొదలు పెట్టాము. సిస్టర్ సంఘాల నుండి ముక్కువిరుపులు మొదలయ్యాయి. 2005 లో ఢిల్లీ ఆంధ్ర భవన్ ముందు ప్లే కార్డ్స్ తో 4/5 మందిమిశాంతి చర్చలు ఢిల్లీ కేంద్రంగా జరగాలి , కేంద్ర ప్రభుత్వం ముందుగా ఇనీషియేషన్ చేయాలి అనిపిలుపునిచ్చాము. అప్పుడు దేశానికి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారున్నారు. మీడియావాళ్ళు ఇది అయ్యేపని కాదు అని పెదవులు విరిచారు. మేము ఇచ్చిన పిలుపు ఏ పత్రికలోవచ్చినట్లు మేము చూడలేదు. ఆ తరువాత, కేశవరావు జాదవ్ సార్, కొన్ని రోజులు నిశ్శబ్దంగా గమనిద్దాము, శాంతి చర్చలు జరగాలి అనే అంశాన్ని కొన్ని రోజులు పక్కన పెడుదాము అనిచెప్పటంతో ఆగిపోయాము. కానీ, ఎక్కడ ఎన్కౌంటర్ జరిగినా, మేము విలవిలలాడే వారిమీ. ఇలాంటి పరిస్థితులలో నుండి వచ్చిన ఆలోచన.

సాయుధ పోలీసులు, ఆయుధం ధరించి పోరాటం చేసేవారు ఎవరు చనిపోయిన మాకుఅభ్యంతరం లేదు, కానీ, వీరిద్దరి యుద్ధం మధ్య సామాన్య ప్రజలు చనిపోతే మాత్రం మేము ఊరుకోము అని ఒక నినాదంను బయటకు తీసాం. రెండవ నినాదం, ఆయుధం ధరించినవారిలోని ఏ ఒక్కరు అయినా, సామాన్య ప్రజలను టార్గెట్ చేస్తే మాత్రం, నష్టపోయిన ఆ సామాన్య కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వాల్సిందే అని తీసుకున్నాము. ఒక ప్రెస్ మీట్‌లో ఈవిషయాన్ని కేశవరావు జాదవ్ సార్ స్టేట్మెంట్ ఇస్తే .. అందరు స్టన్ అయ్యారు. ఆ తరువాత రాష్ట్రహై కోర్టు కూడా ఆలోచనలో పడింది. కొందరు బాధితులు కోర్టును ఆశ్రయించారు.

ఈపై ప్రస్తావనను ఎందుకు ఇప్పుడు తెచ్చాను అంటే దంతెవాడ నెత్తురోడుతున్నది. శాంతిచర్చలకు కేంద్ర హోమ్ శాఖ బాధ్యత తీసుకోవాలని కొన్ని గళాలు ముందుకు వస్తున్నాయి. 2022 సంవత్సరంలో ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి మంచి ప్రశ్నను ముందు పెట్టారు. భారతరాజ్యాంగంపై మీకు విశ్వాసం ఉన్నట్లు వ్యక్తం చేస్తే .. చర్చలకు రెడీ అంటూ దీనికి ప్రతిస్పంద నగా మే, 2022న విడుదల చేసిన కరపత్రంలో, ఈ ఆఫర్ మోసపూరితమైనదనియు, శాంతి చర్చలు జరపడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రభుత్వం ఎక్కడ సుముఖత చూపించకుండా, ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయకుండా ఇలాంటి మోసపూరితమైన మాటలను నమ్మేదెట్లా అంటూ మావోయిస్టు పార్టీ నాయకుడు వికాల్ప్ పేరుతో ఆరోపణలు చేసారు. ముఖ్యంగా పార్టీపై నిషేధాన్ని ఎత్తివేసి చర్చల గురించి మాట్లాడా లన్నారు. ఇప్పుడు అప్పటి ముఖ్యమంత్రి ఆ రాష్ట్రానికి లేరు.

అసలు సంగతిలోకి వెలితే.. శాంతి చర్చలు రాజ్యాంగం ప్రకారం చేయవచ్చా అనేది జంపన్న ఒకప్రశ్న వేసారు. ఇది సాధ్యమేనా.. రాజ్యాంగాన్ని విశ్వసించని సాయుధ విప్లవకారులతో శాంతిచర్చలకు ఏమైనా రాజ్యంగంలో వెసులుబాటున్నదా అని నాలోను ఆలోచన మొలకెత్తింది. ఇదేప్రశ్నను సుప్రీం కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకెట్‌ను అడిగాను. ఏంటండీ, మీరు నన్ను అడుగుతున్నారు. మీకు చెప్పేంత పెద్ద వాళ్ళం. గొప్పవాళ్ళం కామన్నారు. ఆ ఆ, అది కాదు జస్ట్ అప్డేట్ గురించి అడుగుతున్నాను అన్నాను. రూల్ అఫ్ లానే అప్డేట్ కదా మేడం అన్నారు. రూల్ అఫ్ లా ఒకటి, దీనిపై కేస్‌లాస్‌లు ఈ మధ్యకాలంలో ఏమైనా వచ్చాయేమోనని అడుగుతున్నాను అన్నాను. ఇందిరా గాంధీపై వేసిన కేసునే బేసిక్ ప్రిన్సిపల్ దానిపైననే స్ట్రాంగ్ చర్చ నేటికీ ఉన్నది అన్నారు.

**(ఇంకా ఉన్నది)**

**జయ వింధ్యాల**
రాష్ట్ర ప్ర.కాశీ పియుసియల్,
తెలంగాణ రాష్ట్రం.

## సాయిబాబా జ్ఞాన దీపం

**సమతావాదికి విప్లవ జోహార్లు**



పేట నుంచి
బయలుదేరిన ధీరుడు
ప్రేమను పంచిన బుద్ధుడు
అంబేద్కర్ జ్ఞాన వారసుడు
సమసమాజ స్వాప్నికుడు
**సాయి బాబా....**
పుట్టుకతోనే అంగవైకల్యం
కన్న తల్లికి పుట్టెడు దుఃఖం
పట్టు సడలని మనోధైర్యం
ఆచార్యుడై నిలిచే సంకల్పం
**స్వయంగా.....**
లేచి నిలబడలేదు
కాలు కదపలేదు
కుర్చీలో కూర్చోలేదు
మంచంపై పడుకోలేదు
**అయినా..**
భయకంపితుడైన పాలకుడు .
**అవ్వ తోడు ఆయన..**
కఱ్ఱ పట్టలేదు
కత్తి దూయ లేదు
తుపాకీ ఎత్తలేదు
**అయినా..**
ఫాసిజానికి వెన్నులో వణుకు తగ్గలేదు
**ప్రేమించాడు...**
భూతల్లి ఒడిని
పచ్చని అడవిని
స్వచ్ఛమైన నీటి ఊటని
అమాయకపు ఆదివాసీని
**ఎత్తిచూపాడు..**
కార్పొరేట్ మాయాజాలాన్ని
పాలకుల నక్కజిత్తుల్ని
అభివృద్ధి విధ్వంసాన్ని
అసమానతల లోకాన్ని
**ఇక్కడ నేరం....**
జ్ఞానం పంచడం
స్వేచ్ఛను కోరడం
అన్యాయాన్ని ప్రశ్నించడం
ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవడం
**చావును భయపెట్టి.....**
అధికార కుట్రలను ఓడించి
చీకటిలో వెలుగులు పంచి
అండాసెల్‌ను జయించి
బతుకుకే భరోసా ఇచ్చి ..
**స్వేచ్ఛగా...**
తల్లిలా ప్రేమించావు
పక్షిలా ఎగిరావు
సింహంలా గర్జించావు
ఆదిపత్యాన్ని కూల్చావు
**ఆ నవ్వు...**
స్వేచ్ఛను కోరింది
ప్రజాస్వామ్యాన్ని
కాంక్షించింది
పౌర హక్కులను
లేవనెత్తింది
మానవత్వాన్ని పంచింది
మృత్యువును
పరిహాసించింది
**పొందావు..**
కన్న తల్లుల దీవెనలు
సహచరుల ప్రేమలు
పోరు బిడ్డల ఆకాంక్షలు
మోసుకుంటూ నింగికెగిసిన
అరుణతార మన ధృవతార
సాయిబాబా.. వందనం.. వందనం

**మాదాసి రామమూర్తి**
**సీనియర్ జర్నలిస్ట్**

## భయానికే భయం

ఫోటోలు
వీడియోలు
మహిళా వసతి నిలయాల్లో
వనితల వసతి గృహాల్లో
చిచ్చుపెట్టె
చిక్కుముడులకు
ఎందరో లతాకుసుమాలు
బలి పశువులు...
నగ్నచిత్రాలకు వెల
వీడియోలకు పవిత్రత
సంతలోని పశువుల వేలం
పాపం తెలియని పాపాయిలు
జనజీవన పాపలు...
అబలల ఆర్తికి
అచ్చులు హల్లులు సరిపోవు
ఆయుధాలు కావాలి
చైతన్యం జ్వాలగీతికలు కావాలి...
అవిశ్రాంత రక్షణ వలయం
పోరాట పాటవ శిక్షణం
వారికి వారే ఆయుధం
భయాని కే భయం కలిగేలా...
దొంగ చూపుల గుడ్లగూబల
కండ్లు ఊడపెర్కాలి
నగ్నచిత్రాలు తీసే వారిని
రహస్య కెమరాలు పెట్టె వారిని
ఉరి తీయాలి చట్టాలు మారాలి

**రేడియమ్, 9291527757**





# ప్రజావాణి విజ్ఞప్తుల పరిష్కారానికి చొరవ చూపాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (జనంసాక్షి):**
ప్రజావాణి విజ్ఞప్తుల పరిష్కారానికి చొరవ చూపాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ సురేష్ మోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి సహకరిస్తా

### నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి

**వనపర్తి,అక్టోబర్14 (జనంసాక్షి):**
వనపర్తి జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తానని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి హామీ ఇచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నివాసంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గోవర్ధన్ సాగర్ ఎంపీ మల్లు రవిని సన్మాంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ బలోపేతం కోసం పాటు పడే వారికి కాంగ్రెస్ సముచిత స్థానాలను కల్పిస్తుందని అన్నారు. ప్రజల మన్ననలు పొందినపుడే ప్రజా జీవితానికి సార్థకం చేకూరుతుందని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించినందుకు కాంగ్రెస్ నాయకులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలో పలు గ్రంథాలయాలకు శాశ్వత భవనాలు లేవని, వాటి నిర్మాణాలకు ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు ఇప్పించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ నెల 17న జిల్లా కేంద్రంలో జరిగే గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ప్రమాణ స్వీకారానికి



హాజరు కావాల్సిందిగా మల్లు రవిని గోవర్ధన్ సాగర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి,సుధా నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి పాన్ గల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, మాజీ ఎంపీపీ వెంకటేశ్ నాయుడు,సగర సంఘం రాష్ట్ర నేత మోడల తిరుపతయ్య సాగర్, మాజీ సర్పంచు జయ రాములు సాగర్, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి పుచ్చల గద్వాల నర్సింహ్మా రాజ్, శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మూసి బాధితులకు భరోసా: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్‌బి నగర్ అక్టోబర్ 14(జనం సాక్షి)**
చైతన్యపూరి డివిజన్ పరిధిలోని ఫణిగిరి కాలనీవాసులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డితో కలసి వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. దానిలో భాగంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం ఒక ప్రముఖ వార్త ఛానెల్ నందు ఫణిగిరి కాలనీ చుట్టుపక్కల మూసినది పరివాహక ప్రాంతాల్లో ఉన్న కట్టడాలు



కూల్చివేస్తామని అని తెలపడంతో వారు సుధీర్ రెడ్డి కలిశారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీరు ఎవరు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. ఒక ఇటుక కూడా కూల్చకుండా చూస్తామని తెలిపారు. మీకు నేను అండగా వుంటానని వారికి ధైర్యం తెలిపారు.దానికి వారు సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమం లో పవన్, కడియం మోహన్ రాజ్,కాలనీవాసులు వేణుగోపాల్, వీరచారి, నిరంజన్ జ్యోతి, ఆంజనేయులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మర్డర్ కేసును చేదించిన జగద్గిరిగుట్ట పోలీసులు

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 14 (జనం సాక్షి) :**
జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని దీన బంధు కాలనీలో శనివారం అర్ధరాత్రి జరిగిన మర్డర్ కేసును జగద్గిరిగుట్ట పోలీసులు చేదించారు. బాలానగర్ ఏసిపి హనుమంతరావు తెలిపిన ప్రకారం సంగారెడ్డి జిల్లాకు చెందిన నదీమ్ పాషా, జగద్గిరిగుట్ట కు చెందిన మహమ్మద్ ఖలీల్, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కట్టా ప్రసాద్, వర్మ ప్రసాద్ లు స్నేహితులుగా ఉన్నారు. వేరువేరు ప్రాంతాలకు చెందిన వీరు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని దీనబంధు కాలనీలో నివాసం ఉంటున్నారు. వృత్తిరీత్యా అందరూ ఒకే దగ్గర పనిచేస్తుండటం వలన వీరికి పరిచయాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో వరప్రసాద్ బర్త్ డే పార్టీ కోసం తన ఫ్రెండ్స్ ను ఆహ్వానించాడు. అర్ధరాత్రి వరకు వడ్డేపల్లి ఎన్క్లేవ్ ఎదురుగా ఉన్న మద్యం దుకాణంలో వీరు మద్యం సేవించారు. ఈ క్రమంలో నవీన్ పాషా తో మహమ్మద్ ఖలీల్ , కట్ట ప్రసాద్ ల మధ్య మాట మాట పెరిగి గొడవ కు దారితీసింది. నదీమ్ ను వెంబడించిన ఖలీల్ భాషా ప్రసాదులు దిన బంధు కాలనీ చౌరస్తా పిజిఆర్ విగ్రహం వద్ద ఇనుపరాడ్ దాడి చేసి హత మార్చారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు



నదిమ్ ను హాస్పిటల్‌కు తరలించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా నిందితులను పట్టుకున్న పోలీసులు మహమ్మద్ ఖలీల్ పాషా, ప్రసాద్లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# పోరాటాల ఫలితమే బీసీ కులగణనకు జీవో విడుదల

### హర్షం వ్యక్తం చేసిన బీసీ సమాజ్, బీసీ కుల సంఘాలు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :**
బీసీ సమాజ్, బీసీ కుల సంఘాల పోరాట ఫలితంగానే బీసీ కుల గణనను చేయడానికి ప్రభుత్వం జీవన విడుదల చేసిందని, బీసీల డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బీసీ కులగణనకు జీవో విడుదల చేయడం పట్ల బీసీ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన విషయంలో గత కొన్ని నెలలుగా ఓటర్ల జాబితా ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఆలోచన వచ్చినప్పటి నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాలలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాలతో సభలు, సమావేశాలు నిర్వహిస్తూ సమగ్ర కుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి లో జరిగిన బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తూ కుల గణన చేసిన తర్వాత 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటించిన విషయాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీలను చైతన్య పరచడం జరిగిందన్నారు. బీసీలు సంఘటితమయ్యారని, బీసీ కుల గణన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిలోతుందని గమనించిన పార్టీ అధిష్టానం కులగణన చేయడానికి సిద్ధపడిందన్నారు. ప్రభుత్వం సమగ్ర కులగణనకు జీవోను విడుదల చేయడంలో బీసీ సమాజ్ కీలక పాత్ర పోషించిందని ఈ సందర్భంగా శ్రీనివాస సాగర్ స్పష్టం చేశారు. బిసి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ చిరంజీవులు, కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ కుల గణన చేయాలని, 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని వాళ్ళు చేసిన ఎన్నో కార్యక్రమాలు, దీక్షలలో బీసీ సమాజ్ పాల్గొనడం జరిగిందన్నారు.




పిసిసి అధ్యక్షుడి హోదాలో మహేష్ కుమార్ గౌడ్ బీసీ బిడ్డగా ఈరోజు సమగ్ర కుల గణనకు ప్రభుత్వం జీవో జారీచేయడం వెనక అపారమైన కృషి ఉందని, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచన విధానానికి రూపకల్పన చేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తెలంగాణ సమగ్ర కుల గణన కు జీవోను విడుదల చేయడం పట్ల బీసీ సమాజ్ వర్షం వ్యక్తం చేసిందన్నారు. ప్రభుత్వం కుల గణన చేయడంలో బీసీలు చాలా అప్రమత్తంగా ఉండాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.
అనంతరం వివిధ కుల సంఘల పెద్దలు మాట్లాడుతూ రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణనకు జీవోను తీసుకొచ్చి 60 రోజుల్లో రిపోర్టు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లు తీసుకున్న నిర్ణయానికి బీసీ సమాజ్ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, పద్మశాలి సంఘం జిల్లా ఆధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, సీనియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ, పద్మశాలి సంఘం నాయకుడు సుకుమార్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, దేవరకద్ర నియోజకవర్గ బీసీ సమాజ్ కన్వీనర్ బి. శేఖర్, బీసీ సమాజ్ సభ్యులు తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి పిలుపు

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను శేరిలింగంపల్లి ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పిలుపునిచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 5 లక్షల రూపాయల మంజూరి పత్రాలను సోమవారం సీనియర్ కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన బాధితులకు అందజేశారు. ఇందులో భాగంగా కొండాపూర్ పరిధి కొత్తగూడ విలేజ్ కు చెందిన శివశంకర్ రెడ్డికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్న తామంతా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రగతి కోసం పాటుపడతామని భరోసాని వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క ఎమ్మెల్యే గెలిపించిన ప్రజలకోసం తప్పకుండా సేవ చేయాల్సిన బాధ్యత ఉంటుందని, ప్రజల ఆశీర్వాదంతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఓవైపు రాష్ట్ర ప్రజల సంక్షేమం, మరోవైపు తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం స్థానికంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, ప్రత్యేక నివేదికలు తయారుచేసి ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. శేరిలింగంపల్లి ప్రజలు ఎంతో అభిమానంతో తనను గెలిపించారని, వారి అభ్యున్నతి కోసం వీలైనంతవరకు తన సహాయ సహకారాలు అందిస్తానని అరికపూడి హామీని ఇచ్చారు. అపరిష్కృతంగా ఉన్న పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు బాధ్యతతో ముందుకు సాగాలని గుర్తుచేశారు. శేరిలింగంపల్లిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఉద్దేశించి గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, చంద్రమోహన్ సాగర్, కుమార్, నాయకులు పాల్గొన్నారు.

### పోలీస్ స్టేషన్‌లలో న్యాయం జరగకపోతే..

# మాకు ఫిర్యాదు చేయవచ్చు

### జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ లలో తమకు న్యాయం జరగకపోతే ప్రతి సోమవారం నేరుగా తమను కలిసి ఫిర్యాదు చేయవచ్చునని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు స్వయంగా స్వీకరించారు. వారి సమస్యలను విని అర్జీలను స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. బాధితులకు ప్రతి సోమావారం అందుబాటులో ఉంటానని, బాధితులు ఎవరైనా తమకు పోలీస్ స్టేషన్ లో న్యాయం జరగలేదని భావించినట్లు అయితే ప్రతి సోమవారం నేరుగా తమని కలిసి పిర్యాదు ఇవ్వవచ్చని అన్నారు.భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడటం జరుగుతుందని అన్నారు. ప్రజావాణి ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## శంకర్‌పల్లిలో భారీ వర్షం -రోడ్లన్నీ జలమయం





**శంకర్‌పల్లి అక్టోబర్ 14(జనంసాక్షి) :** సోమవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు 50 నిమిషాల పాటు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురవడంతో రోడ్లపై నుంచి వర్షపు నీరు పారడం మురుగు కాలువల సైతం వర్షపు నీరుతో నిండి ప్రవహించడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగించింది. గత వారం పది రోజులుగా వాతావరణం పొడిగా మారడంతో వర్షాలు తగ్గుముఖం పట్టాయని అందరూ భావించగా ఒక్కసారిగా బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మూలంగా ఉదయం కొద్దిపాటి ఎండా కనిపించినప్పటికీ అప్పుడే వాతావరణం లో మార్పు రావడం ఆకాశం మేఘావృతం కావడం ఒక్కసారిగా మూడు గంటల నుంచి సుమారు 50 నిమిషాల పాటు భారీ వర్షం కురిసింది. శంకర్ పల్లి లోని సాయిబాబా కమాన్ వద్ద వర్షపు నీరు వెళ్లడానికి దారి లేక మరో కాలువలు మూతపడి ఒక అడుగు మేరకు రోడ్డుపై నీరు నిలబడి పాదచారులకు వాహనదారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగించింది. ఎప్పుడు వర్షం పడినా ఇక్కడ ఇదే పరిస్థితి నెలకొంటుంది. మున్సిపల్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేకుండా పోయాయి. వర్షం పడితే చాలు నీరుతో నిండిన కాలువలో నుంచి నడిచినట్లుగా అవుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ కమిషనర్ వర్షం పడిన వేళ సాయిబాబా కమాన్ వద్ద సందర్శించి పరిస్థితిని సమీక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఎస్ ఎం కాలనీలో రోడ్లు మురుగు కాలువలు లేకపోవడంతో వర్షపు నీరంతా రోడ్లపై పారి ప్రజలకు తీవ్ర ఇబ్బందిని కలిగించిందని మైనార్టీ నాయకుడు మహబూబ్ హుస్సేన్ తెలిపారు.

## నంది వనపర్తిలో మాల కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

- న్యాయమైన రిజర్వేషన్ల కోసం మాలలంతా ఐక్యం కావాలి
- ఇబ్రహీంపట్నం మాల ఐక్యవేదిక కన్వీనర్ మారయ్య



**యాచారం, (జనం సాక్షి ) :** మాలల రిజర్వేషన్ల హక్కులను కాపాడుకో వాల్సిన బాధ్యత మాల అందరి పై ఉందని ఇబ్రహీంపట్నం మాల ఐక్యవేదిక కన్వీనర్ మరయ్య పేర్కొన్నారు. ఆదివారం ఇబ్ర హీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం పరిది లోని నంది వనపర్తి గ్రామంలో మాలల ఆత్మీయ సమ్మేళనం జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా మాలల ఐక్యవేదిక కన్వీనర్ సారయ్య, సలహాదారులు అనుమండ్ల కృష్ణ, కో కోన్వేనర్లు ఈగల రాములు, చిలకల బుగ్గ రాములు, ఆవుల మల్లేష్ హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ... న్యాయమైన రిజర్వేషన్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి మాల కులస్తుని పై ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను తొలగించాలని మాల మాదిగల మధ్య పోట్లాట పెట్టి వర్గీకరణ ప్రేరేపిస్తుందన్నారు. ఎస్సీల వర్గీకరణ న్యాయమైనది కాదని ఎప్పుడో తేలిన భారతీయ జనతా పార్టీ అగ్రకుల పార్టీ అని దళితులను విడగొట్టి పాలించేందుకే ఈ ఎత్తుగడని దుయ్యబట్టారు. త్వరలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాలల ఐక్యత ఉనికి చాటాల్సిన సమయం సన్నద్ధమైందని క్షేత్రస్థాయిలో అందరూ మేల్కొని చిన్న పెద్ద అందరు సమిష్టిగా వర్గీకరణ వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమం చాటాలన్నారు. విద్యావంతులు ఉద్యోగులు ప్రతి ఒక్కరు న్యాయమైన రిజర్వేషన్లను కాపాడేందుకు కదం తొక్కలన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ అధ్యక్షులు మరాఠి వివేక్, మానిటర్ గుండె రాఘవేందర్, ప్రధాన కార్యదర్శి భూపతి గౌతమ్, సలహాదారులు కాలే యాదయ్య, కర్ణ హరిప్రసాద్, పంబాల యాదయ్య, మరాటి నరసింహ, భూపతి రాధాకృష్ణ తదితరుల పాల్గొన్నారు.

# ఇద్దరు భగీరథ ఏఈలపై సస్పెన్షన్ వేటు

- సంజీవన్ రావ్ పేట.. "ఘటనపై అదనపు కలెక్టర్ ఆరా
- పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్, పలువురికి షోకాష్ నోటీసులు..!





**సంగారెడ్డి ప్రతినిధి , అక్టోబర్ 14, (జనం సాక్షి) :**
గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచి పోవడంతో వ్యవసాయ బావినీటిని త్రాగి అస్వస్థత గురై ఇద్దరు మృతిచెందగా, మరో 50 గురికి పైగా అస్వస్థకు గురైన ఘటనపై సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ నేరుగా పరిశీలించారు. సోమవారం నారాయణఖేడ్ మండలం, సంజీవన్ రావుపేట్ గ్రామంలో వివిధ శాఖల అధికారులు, బాధిత కుటుంబీకులు, గ్రామస్తులతో నేరుగా జరిగిన ఘటనపై ఆరా తీశారు. మిషన్ భగీరథ నీటి సరఫరా మూడు రోజులుగా నిలిచి పోవడంతో గ్రామ పంచాయతీ అధికారులు సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో బోరు మోటార్ ను ఏర్పాటు చేసి గ్రామంలోని 120 కుటుంబాలకు మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా నీటి సరఫరాను అందజేశారు. వివిధ శాఖల అధికారులతో చర్చించిన అనంతరం వెంటనే మిషన్ భగీరథ ద్వారా నీటిని సరఫరా అయ్యేలా ఏర్పాట్లు చేశారు. గ్రామంలో పారిశుద్యం పై మరింతగా దృష్టి సారించాలని లేనిచో చర్యలు తప్పవని పంచాయతీ అధికారులకు అదనపు కలెక్టర్ హెచ్చరించారు. సేకరించిన బావి నీటిని పరిశోధన అనంతరం వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని బాధితులు, గ్రామస్తులకు వివరించారు.





**ఇద్దరు భగీరథ ఏఈ లపై సస్పెన్షన్ వేటు.**
మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచి పోవడం, స్థానిక పంచాయతీ అధికారులు బావినీటిని పరిశీలించ కుండానే నీటిని సరఫరా చేయడం, కలుషిత మైన వ్యవసాయ బావినీటిని మిషన్ భగీరథ పైప్లైన్ ద్వారా సరఫరా చేయడం పట్ల ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అందుకు కారణమైన మిషన్ భగీరథ ఏఈలపై సస్పెన్షన్ వేటు పడింది. మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు శ్రీకాంత్, రవి కుమార్ లను సోమవారం సస్పెండ్ చేశారు. బావినీటిని పరిశీలించ కుండానే నీటి సరఫరాను గ్రామస్తులకు సరఫరా చేయడంతో ఇద్దరు మృతి చెందగా, మరో 50 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే మిషన్ భగీరథ ఏఈలను బాధ్యులుగా చేస్తూ సస్పెన్షన్ వేటు వేసింది.

**పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్, పలువురికి షోకాష్ నోటీసులు.**
నారాయణఖేడ్ మండలం, సంజీవన్ రావ్ పేట్ గ్రామంలో త్రాగునీటి సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మిని సస్పెన్షన్ వేస్తూ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని జిల్లా పంచాయతీ రాజ్ అధికారికి ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఎంపీఓ ఇందిరమ్మ, సంజీవన్ రావుపేట్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిలకు షోకేస్ నోటిలను జారీ చేస్తూ జిల్లా పంచాయతీ రాజ్ అధికారి సాయిబాబాకు ఆదేశించారు.

# వానాకాలం పంటలకు బీమా లేనట్లే..!

**ఖరీఫ్ రైతు భరోసాపై నీలినీడలు**

**తేలని మాఫీ లెక్కలు.. అందని పంట రుణాలు**

**గుదిబండలా మారిన పాలకుల హామీలు**

**వనపర్తి,అక్టోబర్ 14(జనంసాక్షి):**
ఆరుగాలం శ్రమించే రైతులను రాజులు చేస్తామన్నరు. అధికారం చేపట్టిన రోజే పంట పెట్టుబడి సాయం కోసం రైతు భరోసా అందజేస్తామని అన్నదాతలెవరూ అడగని హామీలిచ్చారు. ఒక్కో పంటకు ఎకరాకు రూ.7,500 ల ప్రకారం ఒక్క క్లిక్ తో ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని, పంటల బీమా కొరకు రైతులు తమ వాటా కింద చెల్లించాల్సిన ప్రీమియం ప్రభుత్వమే భరిస్తుందని చెపితే నిజమని నమ్మారు.పాలకులు మారితే తమ తల రాతలు కూడా మారుతాయన్న భ్రమలు పెంచుకున్న అన్నదాతలు గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్పును కోరి తీర్పునిచ్చారు. కాని తీరా చూస్తే గత రబీ సీజన్,ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లు ముగిసినా రైతు భరోసా, పంటల బీమా అమలు కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.
అడగని వాగ్దానాలు చేసి ఆశలు రేపారని, వాటి అమలుకు పెట్టిన చిక్కుముడులను చూస్తే ,అవి ఇప్పట్లో అమలు కావని,ఏ రాయి అయితేనేమి తల పగులగొట్టుకోవడానికి అన్న చందంగా తమ బతుకులు కొనసాగుతున్నాయన్న దిగులును దిగమింగాల్సిన దీన స్థితి రైతాంగంలో నెలకొంది.పాలకుల నిర్ణయాల కారణంగా పది మందికి పంచి పెట్టాల్సిన రైతులు ప్రభుత్వ సాయం కోసం చేతులు జాపాల్సిన దుర్భర పరిస్థితులు ఏర్పడిందనడంలో సందేహం లేదనిపిస్తోంది.

**పంటల బీమాకు రాజకీయ గ్రహణం...**
గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి కేంద్రంతో ఏర్పడ్డ విభేదాల కారణంగా ఏడెనిమిదేళ్ళ పాటు ఫసల్ బీమాకు తెలంగాణ రైతులు నోచుకోలేదు. కాని కేంద్ర ప్రభుత్వ బీమానే కాకుండా ప్రైవేట్ క్రాప్ ఇన్సూరెన్సులు చేయడానికి చెల్లించాల్సిన ప్రీమియం తామే భరించి పంటల నష్టానికి ధీమా కల్పిస్తామన్న ఎన్నికల వాగ్దానాన్ని రేవంత్ సర్కార్ నిలబెట్టుకోవడం లేదన్న చర్చ మొదలైంది.పంట రుణమాఫీ, రైతు భరోసా, పంటల బీమా ఈ మూడు హామీలతో తెలంగాణ రైతన్నకు తోడుగా నిలుస్తానన్న మాటలు ఒక్కటీ పద్ధతిగా నెరవేర్చడం లేదని, ప్రభుత్వ అకాల నిర్ణయాలు, అరకొరగా వాటి అమలు తీరుతో రైతు చేతిలోంచి వానాకాలం పంటల వ్యవధి ముగిసిపోతున్నది.ప్రస్తుతం ప్రారంభమైన యాసంగి పంటకైనా బీమా ప్రక్రియకు శ్రీకారం ఉంటుందా అన్న అనుమానాలు చోటు చేసుకుంటున్నాయి .పంట రుణమాఫీ, రైతు భరోసా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన




ఇష్టానుసారంగా నడవవచ్చు.కాని పంట బీమా మాత్రం సకాలంలో ప్రీమియం చెల్లించకపోతే కవరేజీ లభించదు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం అమలుచేస్తున్న పంటల బీమా పథకమే విచిత్రమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నదని వ్యవసాయ రంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.2016లో కేంద్రం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన' ప్రభుత్వ, ప్రైవే టు కంపెనీల సారథ్యంలో నడుస్తున్నది. దీనితో రైతును బతికిస్తున్నామా లేదా వారిని దోచి బీమా కంపెనీల గల్లా పెట్టె నింపుతున్నామా అనేది ఇప్పటికీ జవాబు లేని ప్రశ్ననే.ఈ 'యోజన' ప్రకారం వరి పంట వేసే రైతు బ్యాంకు నుంచి లక్ష రూపాయలు అప్పుగా తీసుకుంటే రూ.2 వేలు బీమా ప్రీమియం చెల్లించాలి. చిన్న, సన్నకారు రైతులకు సగం ప్రీమియంను చెల్లించగా,మిగిలిన వాటాను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చెరిసగం భరిస్తాయి. అయితే, ఏ సంవత్సరం కూడా ప్రీమియంకు సమానమైన క్లెయిమ్ సొమ్ము రైతులకు అందడం లేదు. భారీ పంట నష్టాల్లో సైతం ఆ కం పెనీలు లాభాలే మూటగట్టుకున్నాయి. పేరుకే కేం ద్రం నిర్వహణలో ఉన్న ఈ పథకం రైతుకు అసలే మేలు చేయని, ఎవరికీ అర్థం కాని బ్రహ్మపదార్థంలా తయారైంది. దీనివల్ల రైతులకు, ప్రభుత్వానికి భారమే తప్ప ఫలితం లేదనే భావనతో నాటి సీఎం కేసీఆర్ తమ రాష్ట్రానికి ప్రైవేటు రంగానిదే పెత్తనం గల పంటల బీమా వద్దని నిర్ణయం తీసుకున్నారు. పంటల బీమాకు బదులు పెట్టుబడి సాయం అందించాలని భావించి 2018లోనే రైతుబంధును ప్రవేశపెట్టారు.

**మిగతా వాటి మాదిరిగానే పంటల బీమా**
ఆరోగ్య, వాహన బీమా మాదిరే పంటల బీమా కూడా ఉంటుంది. అయితే, ప్రమాదాలతో పోల్చి తే పంటలు దెబ్బతినే సందర్భాలు ఏటికేడు పెరిగి పోతున్నాయి. వచ్చే ప్రీమియం కన్నా పరిహారం సొమ్ము ఎక్కువగా చెల్లించే పరిస్థితి రావడంతో బీమా కంపెనీలు విధి విధానాలు కఠినం చేసి క్లెయి మ్ సెటిల్‌మెంట్ నుంచి తప్పించుకుంటున్నాయి. పంట కోతలు కాగానే నష్టాన్ని లెక్కించి రైతులకు రెండు నెలల్లో చెల్లించాలి. పంట నష్టం అంచనా, చెల్లింపులకు చాలా సమయం తీసుకుంటున్నాయి. ఏదో సాకుతో క్లెయిమ్‌లు ఏండ్ల తరబడి పెండింగ్ పెడుతున్నాయి. 2017-18లో రూ.2,282 కోట్ల క్లెయిమ్స్ పక్కన పెట్టడంతో అప్పట్లో కోర్టు జోక్యం చేసుకోవలసి వచ్చింది. పరిహారం చెల్లించలేకపోతే కనీసం రైతుల ప్రీమి యం సొమ్మునైనా వాపస్ ఇచ్చేయండని కోర్టు కన్నెర్ర జేయడం బీమా రంగంలో సంచలనంగా మారింది.ఏటా జరిగే బిడ్డింగ్ ద్వారా పంటల బీమా వ్యాపారాన్ని చేజిక్కించుకునే బీమా సంస్థలు ప్రీమియం నిర్ణయాల్లో, పరిహార చెల్లింపుల్లో ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నాయి. రైతుకు సాయం చేయాలన్న సంకల్పం పోయి పంటల బీమాను కూడా లాభాల పంటగానే అవి చూస్తున్నాయి. 2016 నుంచి ఏ ఒక్క సంవత్సరం కూడా బీమా కంపెనీలు ప్రీమియంను మించిన క్లెయిమ్స్ చెల్లించలేదు. 2016-17లో దేశవ్యాప్తంగా ప్రీమియం మొత్తం రూ.21,950 కోట్లు కాగా రూ.16,827 కోట్లు మాత్రమే పంట నష్టంగా రైతులకు చెల్లించాయి. 2021-22 విషయానికి వస్తే బీమా సొమ్ముగా రూ.27,901 కోట్లు పొందిన కంపెనీలు రూ.5,761 కోట్లు మాత్రమే పరిహారంగా నిర్ధారించాయి.

**ఆశాజనకంగా పంటలొస్తే బీమాకు ఆశపడరు**
పంట బాగా పండితే రైతులు కూడా బీమా సొమ్ము కోసం ఆశపడరు. పంట చేతికిరాని సందర్భాల్లో ప్రీమియం వసూలు చేసిన కంపెనీ ముఖం చాటేస్తే బీమాకు అర్థమే లేదు. పంట నష్టాన్ని నిర్ధారించడానికి కంపెనీలు పాటిస్తున్న విధానాలు ఘోరంగా ఉన్నాయి. ఎవరి పంటను వారికి లెక్కేయకుండా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోని నష్టాన్ని లెక్కిస్తారు. గ్రామం మొత్తంలో 33 శాతం పంట దెబ్బ తింటే నష్టంగా పరిగణిస్తారు. గత మూడేండ్ల పంట దిగుబడిని సగటుగా తీసుకొని దానికన్నా 33 శాతం తక్కువ పంట వస్తే పరిహారానికి అర్హతగా ప్రకటిస్తారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖల ద్వారా ప్రభుత్వాలు సేకరించిన లెక్కలను వారు అంగీకరించరు. పంటల పరిశీలన, దిగుబడి గణాంకాలన్నీ బీమా కంపెనీ సిబ్బందియే చేపడుతుంది. వారి సిఫారసు మేరకే క్లెయిమ్ సెటిల్‌మెంట్ ఉంటుంది. రైతుకిచ్చిన హామీలు ఎక్కడికక్కడే ఉండగా, పంటల బీమా ఈ ప్రభుత్వంతో సాధ్యపడేనా అనే అనుమానం కలగకమానదు. కచ్చితంగా చేసి తీరుతామనుకుంటే ఇప్పటికే మాటిచ్చిన ప్రకారం ప్రభుత్వం బీమా ప్రీమియం సకాలంలో చెల్లించి రైతులకు ధీమా కలిగించాలని, వ్యవసాయ రంగానికి జవసత్వాలు కలిగించాలని కోరుతున్నారు.



## ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించారు

**• జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 14 జనంసాక్షి:**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు సమర్పించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్లు నర్సింగ్ రావు, లక్ష్మీనారాయణతో కలసి కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డాక్టర్లకు రోల్ మోడల్‌గా నిలిచిన డాక్టర్ సౌజన్య

**కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన కమాలొద్దిన పూర్**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. సౌజన్య లత**

**ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితమైన, సాధారణ ప్రసవాలు**

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జయచంద్ర మోహన్**



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 14 (జనంసాక్షి)**
ప్రసుత్వ ఆసుపత్రి లో సురక్షితమైన సాధారణ ప్రసవాలు జరుగుతాయని, పెద ప్రజలు అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులతో పాటు ఆరోగ్యం పాడు చేసుకోవద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్ అన్నారు. కమాలొద్దీన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ అయిన డా. సౌజన్యలత గర్భిణీ అయిన తను స్వయంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తకోటలో చేరి సోమవారం పండంటి బిడ్డను జన్మనిచ్చినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిడ్డకు జన్మనిచ్చిన డా. సౌజన్యలత ఒక రోల్ మోడల్ గా నిలిచిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొనియాడారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తకోట చేరుకొని తల్లి బిడ్డలను పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అవసరం ఉన్న లేకున్నా సీజేరియన్ అని ఇతరత్రా కారణాలు చూపించి డబ్బులు వసూలు చేస్తారని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా సురక్షితమైన పద్ధతిలో సాధారణ ప్రసవాలు జరిపిస్తారని ఆయన వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది ఉండటం వల్ల సాధారణ ప్రసవాలు చేయించడానికి ప్రాధాన్యత ఇస్తారు కాబట్టి ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగే విధంగా చూడాలని సూచించారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..**

**దౌల్తాబాద్ అక్టోబర్ 14(జనంసాక్షి):**
రైతు భరోసా నిధులు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలో గోవిందపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్యతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. కెసిఆర్ సీఎం గా ఉన్నప్పుడే రైతు మహారాజుల బతికాడని అన్నారు. ఎమ్మెల్యేగా అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి వస్తే కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటామని పలుమార్లు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నది మీరు. మీరు ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రజలు అడ్డుకోవాలని మేము పిలిపినిస్తే మీ పరిస్థితి ఏమవుతుందని ఆయన హెచ్చరించారు. రుణమాఫీ చేయలేదని రైతు భరోసా ఇవ్వలేదని కల్యాణ లక్ష్మిలో తులం బంగారం ఇవ్వలేదని ఆసరా పింఛన్ 4వేలకు పెంచలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ మధుసూదన్, డిపిఓ రాజయ్య, తహసిల్దార్ చంద్రశేఖర రావు, ఎంపీ ఓ గఫూర్ ఖాద్రి, ఏఎంసీ సెక్రెటరీ జాన్సన్, ఏపీఎం యాదగిరి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్,దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ అల్లిశేఖర్ రెడ్డి, సీసీ బాలరాజు మహిళా సమైక్య అధ్యక్షురాలు, రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యాన్ని పట్టుకున్న వనపర్తి సిసిఎస్ పోలీసులు

**పోలీసుల అదుపులో రైస్ మిల్లు యజమాని... మారుతి వ్యాన్ వాహనం స్వాధీనం**

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 14 (జనంసాక్షి):**



వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండల కేంద్రంలోని దివ్య నవ్య రైస్ మిల్లులో రేషన్ బియ్యం తరలిస్తున్న మారుతి వ్యాన్ నుసోమవారం తెల్లవారుజామున వనపర్తి సిసిఎస్ పోలీసులు పట్టుకున్నారు వనపర్తి నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ ప్రాంతాల నుండి అక్రమంగా రేషన్ బియ్యం ను దివ్య నవ్య రైస్ మిల్లులకు తరలిస్తున్నట్లు తెలుసుకున్న సిసిఎస్ పోలీసులు రైస్ మిల్లు సమీపంలో మాటు వేసి సోమవారం తెల్లవారుజామున రేషన్ బియ్యం తో మిల్లులోకి వచ్చిన మారుతీ వ్యాన్ ను స్వాధీనం చేసుకొని ఖిల్లా గణపురం పోలీస్ స్టేషన్కు తరలించారు ఏకంగా రేషన్ దుకాణాల నుండి గోనే సంచుల్లో రేషన్ బియ్యాన్ని రైస్ మిల్లుకు తరలించడం విశేషం మిల్లులో పోలీసులు పట్టుకునే కంటే ముందే మరికొన్ని సంచుల్లో రేషన్ బియ్యం ఉన్నట్లు తెలిసింది దాదాపు 20 క్వింటాళ్ల దాకా రేషన్ బియ్యం ఉన్నట్లు తెలిసింది మిల్లు యజమానితో పాటు వాహనాన్ని రేషన్ బియ్యం తరలించిన ఇద్దరినీ అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం రసాభాస

- పదవీకాలం ముగిసిన అధికారిక కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నేతలు
- ఎమ్మెల్యే సమక్షంలో ప్రోటోకాల్ ఖాతరు చేయని వైనం
- ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్యను ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యే అవమానిస్తునారని మండిపాటు
- ఐకెపి అధికారులు,ఎమ్మెల్యే తీరుపై కాంగ్రెస్ శ్రేణుల అసహనం
- ఎమ్మెల్యే డౌన్ డౌన్ సీఎం జిందాబాద్ అంటూ నినాదాలు చేసినా కాంగ్రెస్ నాయకులు



**దౌల్తాబాద్ అక్టోబర్ 14(జనంసాక్షి)**
మండల పరిధిలోని గోవిందాపూర్ లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రోటోకాల్ విషయమై కాంగ్రెస్ నేతలు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకయ్య కలిసి ప్రారంభించారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, స్థానిక శాసనసభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి,ఐకెపి సిబ్బంది తో పాటు స్థానిక రైతులు పాల్గొనాల్సిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టడం గొడవకు దారి తీసింది. అధికారిక కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆహ్వానించడంపై కాంగ్రెస్ శ్రేణులు బగ్గుమన్నాయి. ప్రోటోకాల్ ఉల్లంఘన గురించి మాట్లాడే ఎమ్మెల్యే ప్రోటోకాల్ పాటించకపోవడంపై కాంగ్రెస్ శ్రేణులు నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకులను పోలీసుల అడ్డుకొని సర్ది చెప్పారు. కాంగ్రెస్ నాయకుల నిరసనల మధ్య కార్యక్రమం ముగించుకొని ఎమ్మెల్యే అక్కడినుంచి వెళ్లిపోయారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ సీఎం రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పడాల రాములు మాట్లాడుతూ ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగుతుందని స్పీకర్ కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రోటోకాల్ ఉల్లంఘించడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రోటోకాల్ ప్రకారం కార్యక్రమాలు కొనసాగించాలని గత పాలకుల మత్తులో ఉండకూడదని సూచించారు. ప్రోటోకాల్ ఉల్లంఘనకు చేసిన అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్యను సైతం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అవమానిస్తున్నాడని మండిపడ్డారు.అధికారిక కార్యక్రమాలకి చైర్మన్ బక్కి వెంకయ్యను ఆహ్వానిస్తూ ఉద్దేశపూర్వకంగానే కించపరిచే ప్రయత్నం చేస్తున్నారని ఇకమీదట ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య వెనుక విషయంలో ఇలాంటి పొరపాటు జరిగిన ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# ప్రధాన మంత్రి భీమా యోజన అమలు పై బ్యాంకర్ల నిర్లక్ష్యం

**నిరుపేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భీమా పాలసీల పై ప్రజలకు అవగాహన కల్పించి భీమా చేయించండి**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అధికారులు, బ్యాంకర్లు పకడ్బందీగా అమలు చేస్తేనే ప్రజలకు లబ్ధి చేకూరుతుంది**

**వనపర్తి జిల్లా దిశ చైర్ పర్సన్ డా. మల్లు రవి**





**వనపర్తి బ్యూరో అక్టోబర్14 (జనంసాక్షి):**
పేదల అభ్యున్నతి, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో బిల్లు పెట్టీ అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, ప్రధాన మంత్రి సురక్ష యోజన, ఆటల్ భీమా యోజన వంటి ముఖ్యమైన పథకాల పై ప్రజల్లో అవగాహన కల్పించకుండా లక్ష్యం సాధించడంలో బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వనపర్తి జిల్లా దిశ కమిటీ చైర్ పర్సన్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా మల్లు రవి అన్నారు.
సోమవారం వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించగా డా. మల్లు రవి అధ్యక్షత వహించారు. ఈ సమీక్ష సందర్భంగా మొదటగా బ్యాంకర్ల ద్వారా నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు వాటి లక్ష్య సాధన పై సమీక్ష నిర్వహించారు. ఒక్కో బ్యాంకు కు నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన అంశాల పై లీడ్ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ మేనేజర్ లను వివరాలు అడిగారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి 430 కడితే 2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే ఒక లక్ష రూపాయలు, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే 2 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ వస్తుందన్నారు. అటల్ భీమా యోజన పెన్షన్ స్కీం కింద నెలకు రూ. 300/- చెల్లిస్తే 60 సంవత్సరాల తర్వాత నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంత ముఖ్యమైన భీమా పథకాలను ప్రజలకు చెరవేయడంలో బ్యాంకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో బ్యాంకు ఒక్కరూ, ఇద్దరు రెండంకెల సంఖ్యలో భీమా చేయించారని వాటిని రెన్యువల్ వచ్చేసరికి జీరో అయ్యిందని అన్నారు. ఇంత నిర్లక్ష్యం ఏమిటని బ్యాంకర్లను ప్రశ్నించారు. ముద్ర రుణాలు, టర్మ్ లోన్, ప్రయారిటీ సెక్టార్, నాన్ ప్రయారిటీ సెక్టార్ వారీగా ఇవ్వాల్సిన రుణాలు సైతం నిర్దేశించిన లక్ష్యాలు సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. పంట రుణాలు సైతం బ్యాంకర్లు లక్ష్యం మేరకు రైతులకు రుణాలు ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వచ్చే దిశ సమావేశం నాటికి ప్రజలకు అవగాహన కల్పించి లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు. రైతులకు లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సి సంక్షేమ శాఖ ద్వారా యువతకు, మహిళలకు స్వయం ఉపాధికి 80 శాతం సబ్సిడీ తో 2021-22 లో మంజూరు అయిన రుణాలు ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకపోవడం పై చైర్ పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 80 శాతం డబ్బులు ప్రభుత్వం ద్వారా మంజూరు అయి బ్యాంకుల్లో డబ్బులు మూలుగుతున్న బ్యాంకులు ఇవ్వాల్సిన 20 శాతం ఇవ్వకుండా తాత్సారం చేయడం ఏంటని ప్రశ్నించారు. వారం రోజుల్లో సబ్సిడీ రుణాలు గ్రౌన్డింగ్ చేయాలని ఆదేశించారు. కొంతమంది బ్యాంక్ మేనేజర్లు సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరు పై కలక్టర్ కు సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పేద ప్రజల సంక్షేమం , అభివృద్ధి కొరకు అమలు చేస్తున్న పథకాలను అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా అమలు చేస్తే ప్రజలకు ఫలాలు అందుతాయని సూచించారు. సమాజంలో కుల మత భేదభవాలు లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 28 సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలియజేశారు. అన్ని మతాలు కులాల విద్యార్థులు ఒకేచోట నాణ్యమైన విద్యను అభ్యసించెందుకు ఒక్కోటి 25 ఎకరాల్లో సమీకృత గురుకుల పాటశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలోని ప్రస్తుతం ఉన్న అన్ని గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మేరకు మరుగుదొడ్లు , వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు ఇవ్వాలని, ఎంపీ నిధులు మంజూరు చేసి మరుగుదొడ్ల నిర్మాణాలు, మరమ్మతులు పూర్తి చేయిస్తామని సూచించారు. అనంతరం విద్యా, వైద్యం, గ్రామీణ అభివృద్ధి శాఖ, మిషన్ భగీరథ, పౌర సరఫరాల శాఖ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ పై సమీక్ష నిర్వహించారు. అన్ని గురుకుల పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయించడానికి దిశ సభ్యులకు బాధ్యతలు అప్పగించారు. వనపర్తి జిల్లా నుండి మిల్లర్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన బియ్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బియ్యం ఇవ్వని మిల్లర్ల నుండి డబ్బులు వసూలు చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ పై సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో ఇళ్లపై నుండి వెళుతున్న విద్యుత్ తీగలు తొలగింపు, కొత్త ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సబ్ స్టేషన్ లో అవసరం పై పూర్తి నివేదిక ఇవ్వాలని విద్యుత్ శాఖ ఎస్. ఈ ను ఆదేశించారు. బి.ఎస్.ఎన్.ఎల్ శాఖ సమీక్ష సందర్భంగా జిల్లాలో సెల్ ఫోన్ సిగ్నల్ కు సమస్య రాకుండా కొత్త సెల్ టవర్ల కు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దాదాపు అన్ని శాఖల పై సంక్షిప్త సమీక్ష నిర్వహించారు.అక్టోబర్ 22 న నాగర్ కర్నూలు జిల్లాలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ ఒక రోజు వర్క్ షాప్ ఉంటుందని వనపర్తి జిల్లా సంబంధిత అధికారులు సైతం పాల్గొని వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సంక్షేమ శాఖల ద్వారా సబ్సిడీ రుణాల గ్రౌండింగ్ పై నివేదిక ఇవ్వాలని, అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, డి.సి.సి.బి. చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, మైనారిటీ బోర్డు చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, దిశ కమిటీ సభ్యులు కే. వీరయ్య, గంధం ఆంజనేయులు, చిన్నమ్మ థామస్, వెంకటేష్, శంకర్ నాయక్, ధనలక్ష్మి, డి.ఆర్డీఏ పి.డి. ఉమాదేవి, జిల్లా అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే , బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.




### మహిళ హక్కుల చట్టాల గురించి
## అవగాహన అవసరం

బాలిక దినోత్సవం, మహిళా దినోత్సవం అమ్మల దినోత్సవం జరపడం పరిపాటిగా మారింది అయితే వారికి చట్టం కల్పించిన హక్కులపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలి మహిళల సంరక్షణకు పార్లమెంట్ చేసిన చట్టాలు కొన్నిటిని పరిశీలిద్దాం వ్యభిచార నిరోధక చట్టం 1956 మహిళల అసభ్య ప్రదర్శన నిరోధక చట్టం 1986 మహిళలను కించపరిచే విధంగా అడ్వర్టైజ్మెంట్లు బొమ్మలు రాతలు నగ్న చిత్రాలు మొదలైనవి ఈ చట్టం ద్వారా నిరోధించారు సతి నిరోధక చట్టం 1987 వరకట్న నిషేధ చట్టం 1961 వివాహానికి ముందు కానీ వివాహం తర్వాత కానీ మరెప్పుడైనా కానీ వరకట్నం ఇవ్వడం లేదా తీసుకోవడాన్ని ఈ చట్టం నిషేధిస్తుంది గర్భనిరోధక చట్టం 1971 ముస్లిం వివాహాల రద్దు చట్టం 1939 తన వివాహాన్ని రద్దు చేసుకునే హక్కుని ముస్లిం స్త్రీలకు ఈ చట్టం అవకాశం కల్పిస్తుంది విడాకులు పొందిన ముస్లిం మహిళా రక్షణ చట్టం 1939 భర్త నుంచి విడాకులు పొందిన ముస్లిం స్త్రీలకు కాపాడేందుకు ఈ చట్టం చేశారు కుటుంబ న్యాయస్థానాల చట్టం 1984 కుటుంబ తగాదాలను త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయస్థానాలను ఏర్పాటు చేశారు లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం మహిళా చట్టం ద్వారా రాజ్యం స్త్రీలకు ఉచిత న్యాయ సలహా అందిస్తుంది హిందువుగా చట్టం 1955 ప్రకారం హిందూ మహిళ వివాహ విడాకుల విషయంలో పురుషులతో సమాన హక్కులు కలిగి ఉన్నాయి ఈ చట్టం ఏకపత్ని విధానం కొన్ని సందర్భాల్లో స్త్రీ తన భర్త నుంచి విడాకులు పొందే హక్కు కల్పిస్తుంది కనీస వేతన చట్టం 1948 ప్రకారం లింగ వివక్ష ఆధారంగా స్త్రీలకు కనీస వేతనాన్ని పురుషులతో సమానంగా ఇవ్వాలి గను ల చట్టం 1952 ప్రకారం కన్నుల్లో ఫ్యాక్టరీ లో గనుల్లో పనిచేసే స్త్రీలలో సాయంత్రం ఏడు గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య పని చేయించరాదు హిందూ వారసత్వ చట్టం 1956 ను 2005లో సవరించారు ఈ చట్టం ప్రకారం మహిళలకు తమ తండ్రి ఆస్తిలో పురుషులతో సమాన హక్కు ఉంటుంది క్రైస్తవ వివాహాలకు విడాకులకు సంబంధించిన అంశాలను 1872 ప్రకారం నిర్ణయించారు సమాన వేతన చట్టం 1976 ప్రకారం స్త్రీపురుషుల సమాన వేతనాన్ని ఇవ్వాలి మాతృత్వ ప్రయోజనాల చట్టం 1961 ప్రకారం పని చేసే మహిళలకు ప్రసూతి ముందు ప్రసూతి అనంతరం కొన్ని ప్రత్యేక ప్రయోజనాలు కల్పించాలని ఈ చట్టం నిర్దేశిస్తుంది గృహ హింస నిరోధక చట్టం 2005 ప్రకారం ఎవరైనా కుటుంబ సభ్యులు స్త్రీల పట్ల లైంగిక వేధింపులు శారీరక మానసిక మాటల ద్వారా వేధిస్తే ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది క్రింద పేర్కొన్న చట్టాలలో స్త్రీల సంరక్షణకు సంబంధించిన నిబంధనలు ఉన్నాయి రాష్ట్ర ఉద్యోగుల భీమా చట్టం 1948 ప్లాంటేషన్ లేబర్ యాక్ట్ 1951 కట్టు బానిసత్వ నిరోధక చట్టం 1976 భారత విడాకుల చట్టం 1989 జాతీయ మహిళా కమిషన్ చట్టం 1990 పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల చట్టం 2013 ప్రైవేటు ప్రభుత్వ సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న మహిళలకు లైంగిక వేధింపుల నుంచి స్త్రీలకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది 2012లో వచ్చిన చట్టం 18 ఏళ్ల లోపు పిల్లలందరికీ లైంగిక వేధింప ల నుంచి 18 ఏళ్లలో పిల్లలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది 12 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలికలపై అత్యాచారానికి పాల్పడే నిందితులకు కఠినమైన శిక్ష అమలయ్యేలా ఈ చట్టాన్ని రూపొందించారు వారిపై అత్యాచారం పాల్పడ్డ దోషులకు మరణశిక్ష విధిస్తారు అత్యాచారానికి పాల్పడిన వారికి జీవిత ఖైదుగా 10 సంవత్సరాల నుండి ఎడు సంవత్సరాల కు కఠినంగా శిక్షిస్తారు పదహారేళ్లలోపు బాలికపై అత్యాచారం జరిపితే కనీసం 10 నుంచి 20 సంవత్సరాల వరకు జైలు జీవితం అనుభవించవలసి ఉంటుంది అత్యాచార కేసుల వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం రెండు నెలల కాల పరిమితిని విధించింది అయితే ఈ చట్టం లో ప్రధానమైన లోపం లైంగికంగా గురైన స్త్రీ ఫిర్యాదు చేయడానికి ముందుకు రావట్లేదు దీనివల్ల నిందితులు చట్టం నుంచి తప్పించుకు తిరుగుతున్నారు భారతదేశం లాంటి దేశంలో గిరిజన ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో జరిగే సంఘటనలు బాహ్య ప్రపంచానికి తెలియటం లేదు షీ టీం మొదలగు వాటి ద్వారా పోలీసు వారు మరింత చైతన్యం తేవాలి ముఖ్యంగా పశుపవర్తనకు ప్రేరేపించే వెబ్ సిరీస్ లు యూట్యూబ్ ఛానల్స్ పత్రికలు టీవీలను అట్లాంటి ప్రకటనలు ఇచ్చే కంపెనీలపై నిషేధం విధించాలి ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు మానవుడు పశు సంస్కృతికి లోబడిపోయినట్లుగా అనిపిస్తుంది మనిషికి నైతికత హృదయ సంస్కారం ఇంటి నుండే మొదలవ్వాలి స్త్రీ లేకుండే సృష్టి లేదు అందుచేత స్త్రీల రక్షణ దేశ రక్షణ సమాజ రక్షణ అనే భావన విస్తృతం అవ్వాలి చట్టాలు కన్నా మనిషి మంచి చెడుల విశక్షనే సమాజాన్ని రక్షిస్తుంది




**ఉమారాణి వైద్య**
అంగన్వాడీ టీచర్

## వృక్షాల ప్రాధాన్యత

వృక్షాలు మనకు ఆక్సిజన్ అందించి, కార్బన్ డై ఆక్సైడ్ ను గ్రహించి, వాయు కాలుష్యాన్ని తగ్గిస్తాయి. అవి వర్షాలను ఆకర్షించడంలో కూడా కీలకపాత్ర పోషిస్తాయి. అడవులు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో, భూగర్భ జలాలను పెంపొందించడంలో కీలకమైనవి. అంతేకాకుండా, వృక్షాలు మనకు ఔషధాలు, కాఠం, పండ్లు, పూలు వంటి ఎన్నో ఉపయుక్తమైన వస్తువులను అందిస్తాయి.

**వృక్షాల నరికివేత వల్ల ప్రభావం:**
అధిక సంఖ్యలో చెట్లను నరికివేయడం వలన అడవులు తగ్గిపోతాయి, ఫలితంగా పర్యావరణ సమతుల్యతకు భంగం కలుగుతుంది. అడవుల నరికివేత వల్ల జీవజాలం నాశనం చెందుతుంది. ఎన్నో జాతుల జంతువులు నివాసాన్ని కోల్పోతాయి. వాయు కాలుష్యం పెరుగుతుంది, వర్షపాతం తగ్గిపోతుంది, ఎండల తీవ్రత పెరుగుతుంది.

**వృక్షాలను రక్షించే చర్యలు:**
వృక్షాలను నాటడం: ప్రతి ఒక్కరు తమ పరిసరాలలో ఎక్కువగా చెట్లను నాటి, వాటిని సంరక్షించాలి.
అడవుల సంరక్షణ: అటవీ ప్రాంతాలను కాపాడుతూ, ఎవరైనా చెట్లను నరికివేసినప్పుడు కఠిన చర్యలు తీసుకోవాలి.
పునర్వినియోగ ఉత్పత్తులు: చెక్క నుండి తయారైన వస్తువుల వినియోగాన్ని తగ్గించి, పునర్వినియోగ ఉత్పత్తులను ప్రోత్సహించాలి.
**విద్యావ్యాప్తి:** ప్రజల్లో వృక్షాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించి, వాటిని రక్షించాల్సిన అవసరాన్ని తెలియజేయాలి.
**ముగింపు:** వృక్షాలను రక్షించడం అంటే పర్యావరణాన్ని, మన భవిష్యత్తును రక్షించడం. మనమందరం కలిసి వృక్షాలను రక్షించే చర్యలు తీసుకుంటే, భూమికి సుసంతులితమైన జీవన విధానాన్ని అందించవచ్చు. వృక్షాలను రక్షించడం ద్వారా మన పిల్లలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలుగుతాం.
వృక్షాలను రక్షించడంలో వ్యక్తుల పాత్ర:
నాటే ప్రతి చెట్టును సంరక్షించడం: వృక్షాలను నాటిన తర్వాత వాటిని సంరక్షించడంపై దృష్టి పెట్టాలి. తగినంత నీరు అందించి, ఎరువులు వేయడం వంటి చర్యలు తీసుకోవాలి.
**స్వచ్ఛమైన జీవన విధానం పాటించడం:**
పునర్వినియోగం, పునర్వి నియోగ వస్తువులను ప్రోత్సహించడం ద్వారా చెట్ల వినియోగాన్ని తగ్గించవచ్చు. ఇది వృక్షాలను సంరక్షించడంలో సహాయపడుతుంది.
**సమాజ అవగాహన:** సమాజంలో అందరినీ వృక్షాల ప్రాధాన్యత గురించి చైతన్యపరచడం అవసరం. విద్యార్థులకు, గ్రామస్తులకు వృక్ష సంరక్షణపై అవగాహన కల్పించాలి. ప్రభుత్వాలు తీసుకోవలసిన చర్యలు:
**చట్టాలు రూపొందించడం:** వృక్షాల నరికివేతను నియంత్రించేం దుకు కఠినమైన చట్టాలను అమలు చేయాలి.
**పర్యావరణ హిత చట్టాలు:** అడవులను కాపాడుతూ, అభివృద్ధి కార్యక్రమాల్లో పర్యావరణ హిత విధానాలను పాటించాలి.
**వృక్ష సంపద పెంపొందించడంలో ప్రోత్సాహాలు:** రైతులు, రైతు సంఘాలు చెట్ల పెంపకంపై దృష్టి పెట్టేలా ప్రత్యేక ప్రోత్సాహాలు ఇవ్వాలి.
**అంతిమం:** వృక్షాలను రక్షించడం ద్వారా భూమి, వాతావరణం, జీవజాలం అన్నీ రక్షించబడతాయి. "ఒక చెట్టు, ఒక జీవితం" అనే నినాదం ప్రతి ఒక్కరి జీవితంలో అమలు చేయాలి. చెట్లను నాటడం, వాటిని సంరక్షించడం మన బాధ్యతగా భావిస్తే, మన భవిష్యత్తు ప్రకృతి సౌందర్యం, జీవన వాతావరణం మెరుగుపడుతాయి.
"వృక్షాలను కాపాడండి, ప్రకృతిని పరిరక్షించండి, భవిష్యత్తును అందించండి."
"వృక్షాలను రక్షించండి, భూమిని కాపాడండి.



**చకిలం సునిష**
సిద్ధిపేట



## క్రీడల్లో గెలుపోటములు సహజం

**డిఎల్ డి ఏ మాజీ చైర్మన్ గాజీపూర్ నారాయణరెడ్డి.**

**పెద్దేముల్, అక్టోబర్14(జనం సాక్షి ):** క్రీడల్లో గెలుపోటములు సహజమని, డిఎల్ డి ఏ మాజీ చైర్మన్ గాజీపూర్ నారాయణరెడ్డి అన్నారు, సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ గ్రౌండ్‌లో గత పది రోజులుగా చిట్టెపు ప్రకాష్ రెడ్డి, (సిపిఆర్) మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను, నిర్వహకుడు చిట్టెపు రాఘవేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో కొనసాగించారు. సోమవారం ఫైనల్ మ్యాచ్ పెద్దేముల్ తట్టేపల్లి మధ్యలో హోరాహోరిగా సాగిన మ్యాచ్ లో నిర్ణీత 10 ఓవర్లలో తట్టెపల్లి 107 పరుగులు చేశారు. అనంతరం పెద్దేముల్ ఫ్రెండ్స్ 11 బ్యాటింగ్ వచ్చి పది ఓవర్లలో 107పరుగులు చేయగా మ్యాచ్ సూపర్ ఓవర్ దిశగా మారింది, ఈ ఉత్కంఠ పోరులో పెద్దేముల్ ఫ్రెండ్స్ 11సూపర్ ఓవర్ లో ఒక వికెట్ కోల్పోయి,10 పరుగులు చేయగా తట్టేపల్లి బ్యాటింగ్ గు వచ్చి కేవలం 3 పరుగులుచేసి ఓటమిపాలయిది, అనంతరం గెలిచిన పెద్దేముల్ ఫ్రెండ్స్ 11 టీంకు ట్రోఫీ తో పాటు 21000 రూపాయలు అందించడం జరిగింది,అలాగే రన్నర్ టీం తట్టేపల్లి కి11000 మరియు ట్రోఫీ అందించరు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు గ్రామాలలో యువత నైపుణ్యాన్ని గుర్తించడానికి,సి పిఆర్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిచమన్నారు.యువకులు క్రీడల పట్ల మక్కువ కలిగి ఉండాలన్నారు. క్రీడలు ఆడుతూ ఉంటే వారి మేధస్సు దేహదారుఢ్యం దృఢంగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రువారు, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఎల్లారెడ్డి. కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి. పెద్దేముల్ ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి .తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి.ఆజం ఖాన్. ఇందుర్ ప్రకాష్. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్. గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై పెద్ద నర్సింలు.మాజీ ఎంపిటిసి విద్యాసాగర్. సీనియర్ నాయకులు. రుద్రారం మహిపాల్ రెడ్డి. మంబాపూర్ శ్రీనివాస్ రెడ్డి.నరేష్ రెడ్డి.శిబ్లి.రవికాంత్. అంజిల్ రెడ్డి .డివై నర్సింలు. బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఐటిసీ నూతన శ్రేణి అగరుబత్తి' ఫ్యూజన్' విడుదల

**ఖైరతాబాద్, (జనం సాక్షి) :** ప్రముఖ అగరుబత్తి బ్రాండ్‌లో ఒకటైన ఐటిసి మంగళ్‌దీప్ తమ తాజా శ్రేణి అగరుబత్తి మంగళ్‌దీప్ ఫ్యూజన్ ను విడుదల చేసినట్లు ఐటిసి లిమిటెడ్ మ్యాచెస్, అగరుబత్తి వ్యాపార విభాగం చీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తాయల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. క్లాసిక్, ఆధునిక పరిమళాల యొక్క వినూత్న మిశ్రమమైన ఈ అగరుబత్తి, తమ వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరిచడం లక్ష్యంగా చేసుకుందన్నారు. ఆధునికతను స్వీకరించిన ప్పటికీ తమ ఆధ్యాత్మిక అభ్యాసాలను అనుసరించాలని కోరుకునే వారి కోసం మంగళదీప్ ఫ్యూజన్ రూపొందించ బడిం దన్నారు. ఈ వినూత్న ఉత్పత్తి శ్రేణి భారతీయ గృహాలలో సాంప్రదాయకంగా ఉపయోగించే సహజ పదార్థాలు సువాసనలను జాగ్రత్తగా ఎంపిక చేసి రూపుదిద్ద బడిందని, ఇది అగరుబత్తి అనుభవాన్ని భక్తి కోసం ఆధునిక సుగంధ ప్రయాణంగా మార్చే లక్ష్యంతో ఉందన్నారు. ఫ్యూజన్ యొక్క ప్రతి ప్యా క్ మూడు రకాల అగరుబత్తిలను కలిగి ఉంటుంద న్నారు. ప్రతి ప్యాక్ లోనూ ఒక సాంప్రదాయ మరియు ఒక ఆధునిక సువాసనను వినూత్నంగా మిళితం చేశారన్నారు.

## జిహెచ్ఎంసి పరిధిలో ప్రజావాణికి 78 ఆర్జీలు




**హైదరాబాద్ సిటీ, అక్టోబర్ 14(జనంసాక్షి):** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతితో పాటుగా అడిషనల్ కమీషనర్ యాదగిరి రావు,వేణుగోపాల్ రెడ్డి, అడిషనల్ సి సి పి గంగాధర్ విజ్ఞప్తులను స్వీకరించారు. ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 06, ప్రజావాణి కార్యక్రమంలో 26 విన్నపాలు వచ్చాయి. అందులో టౌన్ ప్లానింగ్ 12, ట్యాక్స్ సెక్షన్ 06, సిఈ మెయింటెనెన్స్ 02, ఎఫ్ఏ సెక్షన్ 02, ఎస్టేట్, అడ్వర్టైజ్ మెంట్, హెల్త్, ఎల్ డబ్ల్యూ ఎస్ విభాగాలకు ఒక్కొక్కటి వచ్చాయి.జిహెచ్ఎంసి పరిధిలో ఆరు జోన్లలో మొత్తం 52 అర్జీలు వచ్చాయి.అందులో కూకట్ పల్లి జోన్ లో 25, సికింద్రాబాద్ జోన్ లో 14, ఎల్బీనగర్ జోన్ లో 05, చార్మినార్ జోన్ లో 04, శేరిలింగంపల్లి జోన్ లో 03, ఖైరతాబాద్ జోన్ లో ఒక అర్జీ వచ్చాయి. ఈ కార్యక్రమంలో వెటర్నరీ చీఫ్ అబ్దుల్ వకీల్, ఎంటమాలజీ డా రాంబాబు, జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, సిఈ మెయింటెనెన్స్ భాస్కర్ రెడ్డి, ఈవీడిఎం ఏసిపి సుదర్శన్, ఆయా విభాగాల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులకు
## సత్వరమే పరిష్కరించాలి

- అధికారులకు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశం
- మేడ్చల్ జిల్లా ప్రజావాణికి 33 ఫిర్యాదులు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన (33) ఫిర్యాదుదారులు, సమస్యల అర్జీలను, లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ, వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతుల పై చేపట్టిన చర్యలను వివరిస్తూ, ఆన్ లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు.






## దామగుండం నేవీ రాడార్ శంకుస్థాపన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కలెక్టర్

**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 14( జనం సాక్షి) :** దామగుండం అటవీ ప్రాంతంలో విఎల్ఎఫ్ (వెరీలో ఫ్రీక్వెన్సీ) స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కేంద్ర నావికాదళ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించారు. వికారాబాద్ సమీపలోని దామగుండం ప్రాంతంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిలు మంగళ వారం నేవి రాడర్ కేంద్రంకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నారు. ముందుగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ భద్రత, ఇంటలిజెన్స్ సెక్యూరిటీ బృందాలతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, నావికాదళ అధికారులు సమావేశాన్ని నిర్వహించి తగు సూచనలు, సలహాలు చేశారు. శంకుస్థాపన చేపట్టే కార్య స్థలాన్ని, వికారాబా ద్ కలెక్టరేట్లోని హెలిప్యాడ్ పనులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్ , సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లు పాల్గొన్నారు.

## కష్టంగా మారిన రాత్రి ప్రయాణం

- విద్యుత్ దీపాలు వెలగక అవస్థలు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని బల్దియా అధికారులు





**అల్వాల్, అక్టోబర్ 14 ( జనం సాక్షి ):** రాత్రయితే ఆ రహదారులు నరకమే. వీధులలో ప్రయాణించాలంటే భయాందోళనకు గురవుతున్నారు. ఆయా కాలనీల ప్రజలు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర పార్క్, రాజీవ్ వీకర్ సెక్షన్లలో వీధి దీపాలు లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటు ప్రధాన కూడళ్లలో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద లైట్లు వెలగడం లేదు, వెంకటేశ్వర పార్కులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినప్పటికీ విద్యుత్ దీపాలు అమర్చక పోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు సమస్య పరిష్కరించడం లేదని అధికారుల తీరు పలు స్థానికులు మండి పడుతున్నారు. చీకటిగా ఉండటం వలన రాత్రి సమయాలలో పార్కులోకి వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందని పరిసర ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజీవ్ వీకర్ సెక్షన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు లైట్లు అమర్చక పోవడంతో ఇబ్బందులు గురి అవుతున్నాయి అన్నారు. అదేవిధంగా పట్టపగలు కూడా కాలనీలో కొన్ని చోట్ల దీపాలు వెలుగుతున్నాయని ఈ విషయమై మున్సిపల్ అధికారులకు వివరించినప్పటికీ పట్టించుకోవడంలేదని తెలిపారు.

లైట్లు మార్చక పోవడంతో రాత్రి సమయాలలో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వివరించిన మున్సిపల్ అధికారుల తీరులో మార్పు రావడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
15 అక్టోబర్ 2024
తెలంగాణ

# ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో శానిటేషన్

## జిల్లాలో ఇందిరమ్మ కమిటీలను రెండు రోజులలో ఏర్పాటు

## గ్రామ సభల ద్వారా అర్హులను గుర్తింపు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):** దసరా సెలవుల అనంతరం ప్రభుత్వ, అన్ని సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల్లో పాఠశాలల పునః ప్రారంభమవుతున్న తరుణంలో శానిటేషన్ పై చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహు రాజ్ అధికారుల ఆదేశించారు. సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా అభివృద్ధి సంక్షేమంపై పలు శాఖల అధికారులకు సూచన చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు అందించేందుకు అధికారులు చొరవ చూపాలని, దసరా సెలవులు ముగించుకుని జిల్లాలో ప్రభుత్వ మరియు సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు ప్రారంభమవుతున్న తరుణంలో ఫ్రైడే డ్రై డే గా చేపట్టి పరిసరాల పరిశుభ్రత పై చర్యలు తీసుకోవాలని అన్నారు . కలెక్టరేట్ కార్యాలయంలో పలు శాఖలకు సంబంధించిన ఫైల్స్ ఈ ఆఫీస్ విధానం పగడ్బందీగా అమలు చేయనున్నట్లు. ప్రతి ఫైలు ఈ ఆఫీస్ ద్వారానే రావాలని మాన్యువల్ ఫైల్స్ చూడడం జరగదని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. .ప్రభుత్వ ఆదేశాలకు మేరకు జిల్లాలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటులో భాగంగా అకాల వర్షాల వలన కూలిన పోయిన ఇండ్లకు, మొత్తంగా ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలను గుర్తించి రిజర్వేషన్ ప్రతిపాదికన వారికి మొదటి ప్రాధాన్యత గా ఇందిరమ్మ ఇండ్లు. ప్రతి గ్రామ పంచాయతీ లో గ్రామ సభ పెట్టి అర్హత గల లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకుంటా మన్నారు గ్రామ పంచాయతీ, మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు.



ముఖ్యంగా మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ కమిటీల మార్గదర్శకాలను చదవాలని సూచించారు ఇందిరమ్మ పథకం కింద ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లను కేటాయించినున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎంపికైన లబ్ధిదారులకు మూడు దశల్లో ఐదు లక్షలను ప్రభుత్వం చెల్లించనుందని తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది అన్నారు.. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ, జిల్లా యువజన సంక్షేమ అధికారి దామోదర్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్ సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాయకుల మధ్య చిచ్చుపెట్టిన ఇందిరమ్మ కమిటీలు..

**కరకగూడెం,(జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్ల పథకంకు అమలుకు సంబంధించి మండలంలోని గ్రామ పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన 'ఇందిరమ్మ కమిటీల' విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య చిచ్చు రాజేసి వర్గపోరుకు దారితీసింది. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమత్ భట్టుపల్లి, భట్టుపల్లి గ్రామ పంచాయతీ ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడిన పూనెం బుచ్చయ్య, బరపాటి వెంకన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉంటున్న తమకు పార్టీ గుర్తించి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మండల నాయకుల, కార్యకర్తల సమక్షంలో అందరి అభిప్రాయాలతో 'ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా ఎన్నుకుంటే అది జీర్ణించుకొని సమత్ భట్టుపల్లి, భట్టుపల్లి మాజీ సర్పంచులు పోలెబోయిన తిరుపతయ్య,తోలెం నాగేశ్వరరావు, మండల నాయకుడు ఎర్ర సురేష్ తమపై విషం చిమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అదేవిధంగా ఇటువంటి నాయకులతో పార్టీకి తీరని నష్టం జరగడమే కాకుండా కార్యకర్తల మధ్య విభేదాలు వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. మరలా ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఎమ్మెల్యే దృష్టి సారించి ఆ నాయకులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ పై ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**నలగొండ బ్యూరో,అక్టోబర్13, (జనంసాక్షి)** ఈ వానాకాలం ధాన్యం సేకరణ పై ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సిబ్బంది పగడ్బందీగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.సోమవారం ఆయన వానకాలం ధాన్యం సేకరణ కు సంబంధించి సమాచారం,ఫిర్యాదుల స్వీకరణకు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు.ఈ వానాకాలం ధాన్యం కొనుగోలు లో ఏవైనా సమస్యలు తలెత్తిన రైతులు లేదా ఇతరులు ఈ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన, 24 గంటలు పని చేసే ఫోన్ నెంబర్ 9963407064 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటలకు పని చేసే విధంగా రెండు విడతలలో విధులు నిర్వహించేలా సిబ్బందిని నియమించడం జరిగిందని, ఈ కంట్రోల్ రూమ్ లో వ్యవసాయ,మార్కెటింగ్, పౌరసరఫరాలు,రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించిన సిబ్బంది పని చేస్తారని స్పష్టం చేశారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఏర్పడిన,లేదా ఎక్కడైనా ధాన్యం కొనుగోలు జరగకపోయినా వెంటనే కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి తెలియజేయవచ్చని, సంబంధిత అధికారులతో ఆ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో సైతం ధాన్యం సేకరణ,కొనుగోలు కు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1967 లేదా 180042500333 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయ వచ్చుని ఆయన స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.



## నేడు ఇందిరమ్మ కమిటీల ఏర్పాటును పూర్తి చేయాలి : కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**నలగొండ బ్యూరో,ఆగస్టు13,(జనంసాక్షి)** నేడు ఇందిరమ్మ కమిటీల ఏర్పాటును పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చైర్మన్ గా,స్వయం సహాయక మహిళ సంఘాల నుండి ఇద్దరు,ఎస్ సి,ఎస్టీ,బీసీ,ఇతరుల నుండి ముగ్గురు,కన్వీనర్ గా గ్రామ పంచాయతీ కార్యదర్శి తో గ్రామస్థాయిలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని,అలాగే మున్సిపల్ పట్టణ స్థాయిలో వార్డ్ కౌన్సిలర్ లేదా ప్రత్యేక అధికారి చైర్మన్ గా,స్వయం సహాయక మహిళా సంఘాల నుండి ఇద్దరు,ఎస్ సి,ఎస్టీ,బీసీ, ఇతరుల నుండి 3,వార్డు అధికారి కన్వీనర్ గా ఉండేలా వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని,ఈ మొత్తం ప్రక్రియ మంగళవారం నాటిక పూర్తి చేయాలని ఆదేశించారు.గతంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇచ్చి బ్యాంకు మార్టి గేజ్ నుండి రిలీజ్ ఆయన పట్టాలను మండలాలు,గ్రామాల వారిగా జాబితా రూపొందించి సిద్ధంగా ఉంచాలని చెప్పారు.పది రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు.ఈ విషయంపై మండల ప్రత్యేక అధికారులు ఈ నెల16 న వారి మండలాలకు వెళ్లి పర్యవేక్షించాలని చెప్పారు.జిల్లాలో తక్షణమే నిర్దేశించిన చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన చోట లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని చెప్పారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులన్నింటిని వెంటనే పరిష్కరించాలని,ఫిర్యాదులు పెండింగ్ లో ఉంచవద్దని తెలిపారు.ఈ గ్రీవెన్స్ డే లో మొత్తం 34 మంది ఫిర్యాదులుదారులు వారి ఫిర్యాదులను సమర్పించగా అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి24,ఇతర శాఖలకు సంబంధించి10 ఫిర్యాదులు అందజేశారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



## రవి హైబ్రిడ్ సీడ్స్ ఫామ్‌ను సందర్శించిన కలెక్టర్

**సుజాతనగర్ (అక్టోబర్ 13) జనంసాక్షి :** శాస్త్రీయ పద్ధతిలో సేంద్రియ ఎరువులు, విత్తనాలతో అద్భుతంగా పంటలు పండిస్తున్న రవి హైబ్రిడ్ సీడ్స్ అధినేత రవి రైతాంగానికి ఆదర్శ ప్రాయమని జిల్లా కలెక్టర్ జితేష్ పటేల్ అన్నారు. దసర పండుగ సందర్భంగా కుటుంబంతో సహా మండల పర్యటనకు వచ్చిన ఆయన ఫామ్ హౌస్ లో పెరుగుతున్న కూరగాయలు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంట పండించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. పంట అధిక దిగుబడి కోసం ఎరువులు అధికంగా వాడడం వల్ల అనారోగ్యాలు కలుగుతున్నాయని వివరించారు. సేంద్రియ ఎరువుల వాడకం శ్రేయస్కరం అని ఉద్బోధించారు. కలక్టర్ రాకతో ఆ ప్రాంతం సందడిగా మారింది. పండుగ రోజున తమ పంట పొలాలు సందర్శించడం ఎంతో సంతోషంగా ఉందని రవి ఆనందం వ్యక్తం చేశారు.



# ప్రజావాణిలో 32 దరఖాస్తుల స్వీకరణ

**ధాన్యం పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి**

**ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**గ్రామాలలో మున్సిపాలిటీలలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల్లో ప్రతి మండలంలో సన్న రకం వడ్లకి, దొడ్డు రకం వడ్లకి విడివిడిగా ఒక్క కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని,15 రోజుల్లో అన్ని కొనుగోలు ప్రారంభించాలని అన్నారు.జిల్లాలో పత్తి కొనుగోలు చేయుటకు ఏడు మిల్లులు ఏర్పాటు చేయటం జరిగిందని, అన్ని మిల్లులకి సూచనలు ఇవ్వటం జరిగిందని తెలిపారు.రైతులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయటానికి అధికారులు చూడాలని తెలిపారు.జిల్లాలో ఎక్కువ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు కాబట్టి అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని అన్నారు.ఏమైనా కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరిగితే అధికారులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.తేమ కొలిచే యంత్రాలు, పాడి క్లీనర్స్ లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రాలలో కనీస మౌలిక వసతులు, టార్పలీన్ పట్టాలు ఏర్పాటు చేయాలని డిఆర్డిఏ పిడికి సూచించారు.మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలకి సంబందించి క్షేత్రస్థాయిలో పర్యటన లు చేస్తూ మండల స్థాయి బృందాలతో కలిసి ఎక్కడ ఏర్పాటు చేయాలో ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలు అందించాలని తెలిపారు.ప్రత్యేక అధికారులు మండలాలలో, గ్రామాలలో వారంలో రెండు రోజులు పర్యటనలు చేస్తూ అభివృద్ధి పనులు,శానిటేషన్, హెల్త్,పాఠశాలలకి సంబందించిన పనులపై నివేదికలు అందించాలని తెలిపారు.ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయుటకు జిఓ విడుదల చేసిందని గ్రామాలలో, మున్సిపాలిటీలలో త్వరగా ఏర్పాటు చేయాలని అధికారులకి సూచించారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ కింద నియోజకవర్గానికి ఒక్క గ్రామం, ఒక్క వార్డు సర్వే పూర్తి చేసి ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయటం జరుగుతుందని, మిగిలిన గ్రామాలలో కూడా త్వరలో సర్వే జరుగుతుంది కాబట్టి అధికారులు జిల్లా మొత్తానికి సర్వేకి సంబంధించి ప్రణాళికలు యుద్ధప్రతిపాదికన సిద్ధం చేయాలని సూచించారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేస్తూ పరిష్కరించాలని అన్నారు.తహసీల్దార్ లు అందరు ఎస్ఎస్ఆర్, స్పెషల్ క్యాంపెనింగ్ డే స్ నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.దసరా పండుగ సెలవులు పూర్తయి మరలా రెసిడెన్సియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ప్రారంభ మవుతాయి కాబట్టి జిల్లా సంక్షేమ అధికారులు పరిశీలించి రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలు ప్రారంబానికి సిద్ధం చేయాలని తెలిపారు. ప్రజావాణిలో భూ సమస్యలకి సంబంధించి 9 దరఖాస్తులు, జిల్లా పంచాయతీ అధికారికి 6, డిఆర్డిఏకి 3 ధరఖాస్తులు, వ్యవసాయ శాఖకి 3 ధరఖాస్తులు, డిడబ్ల్యూఓకి 2 ధరఖాస్తులు,ఇతర శాఖలకి సంబంధించి 9 ధరఖాస్తులు, మొత్తం 32 ధరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిపిఓ నారాయణ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ కోట చలం, డిఈఓ అశోక్, డిసిఓ పద్మ, డిఎఓ శ్రీధర్ రెడ్డి,సంక్షేమ అధికారులు శంకర్, లత,జగదీశ్వర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ స్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార వేగాన్ని పెంచాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి
- శనివారం నాటికి మండల, గ్రామ వారీగా ఇందిరమ్మ ఇండ్ల పట్టాల జాబితా సిద్ధం చేయాలి
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి





**నలగొండ బ్యూరో,అక్టోబర్ 13,(జనంసాక్షి):** గ్రామీణ స్థాయిలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం బాగున్నప్పటికీ, పట్టణస్థాయిలో దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్లు,ఆర్డీవోలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.సోమవారం ఆయన ఎల్ఆర్ఎస్ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, తదితర అంశాలపై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో టెలికాన్ఫరేన్స్ నిర్వహించారు.కొండమల్లేపల్లి వంటి గ్రామీణ మండలంలో గత వారం వెయ్యి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, వారిని స్ఫూర్తిగా తీసుకొని మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో దరఖాస్తుల పరిష్కార వేగం పెంచాలని, వీటి విషయంలో నిర్లక్ష్యం చూపిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఇరిగేషన్, రెవిన్యూ,టౌన్ ప్లానింగ్ అధికారులు అందరూ సమన్వయంతో ఒక చోట కూర్చొని దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తి చేయాలని చెప్పారు.2014 కు ముందు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇచ్చి బ్యాంకుల్లో మార్టి గేజ్ లో ఉండి రిలీజ్ అయిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల లబ్ధిదారుల జాబితాను మండలాలు,గ్రామాల వారిగా శనివారం లోపు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ, మున్సిపాలిటీ వార్డుల వారిగా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన చోట పారదర్శకంగా లబ్ధిదారుల గుర్తింపు పూర్తిచేయాలని, 10 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, వర్షాలకు దాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షం వస్తే తక్షణమే టార్పాలిన్లు కప్పాలని,ఎట్టి పరిస్థితు లలో వర్షానికి ధాన్యం తడవకూడదని ఈ విషయం లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం లారీలో లోడ్ అయ్యే వరకు రైతులు అక్కడే ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఇంకా బాగా పనిచేసి ధరణి దరఖాస్తులను పూర్తి చేయాలని, ప్రత్యేకించి తిరుమలగిరి సాగర్ లో చేపట్టిన పైలట్ ప్రాజెక్టు కింద సర్వే,సబ్ డివిజన్ రికార్డ్ వంటి పనులనుంటిని నవంబర్ 15 లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అతను కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఇంచార్జ్ ఆర్డి ఓ శ్రీదేవి, దేవరకొండ ఆర్ డి ఓ శ్రీరాములు, చండూర్ ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,తదితరులు ఈ టెలికాన్ఫెరెన్స్ లో మాట్లాడారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతు కె .జెండగే



**యాదాద్రి భువనగిరిజిల్లా బ్యూరో అక్టోబర్ 14 (జనంసాక్షి):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరగా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె .జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 18 దరఖాస్తులను స్వీకరించారు.అందులో రెవిన్యూ శాఖ 6, జిల్లా పంచాయతీ అధికారి 4,జిల్లా ఎంప్లాయ్ మెంట్ 3 డిఇఇ హౌసింగ్,మున్సిపాలిటీ,అటవీ శాఖ, పోలీస్ శాఖ,ఆరోగ్యశాఖనుండి ఒక్కొక్కటి చొప్పున రావడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే: వేముల వీరేశం


**చిట్యాల అక్టోబర్ 14(జనం సాక్షి):** రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం పైన ఉంది అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.చిట్యాల పట్టణం,చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం నాడు ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి గింజ కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యంగా సన్న రకం వడ్లను ప్రత్యేక సెంటర్లు ఏర్పాటు చేసి రైతుకు 500 రూపాయల బోనస్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే రైతు రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వంగా పేరు తెచ్చుకుందని తెలిపారు. రైతులు ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలు సాధారణ ధాన్యానికి 2300 రూపాయలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,డీఎస్ఓ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,ఏవో పగిడిమర్రి గిరిబాబు,పిఎసిఎస్ చైర్మన్ లు సుంకరి మల్లేష్,కాంగ్రెస్ జిల్లా నాయకులు పోకల దేవదాసు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, నర్రా మోహన్ రెడ్డి,జడల చిన్న మల్లయ్య,మారగోని ఆంజనేయులు,ఏర్పుల పరమేష్, ఎద్దులపూరి కృష్ణ, బొబ్బిలి రాంరెడ్డి, బొంతల అంజిరెడ్డి, పిశాటి బిష్మా రెడ్డి, టేకుల కవిత,దేశబోయిన మల్లమ్మ,అంతటి పారిజాతనరసింహ, గోలి గణేష్,స్థానిక కౌన్సిలర్లు,వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# తమిళనాడులో టెక్కీలకు వర్క్ ఫ్రం హోమ్




**చెన్నయ్, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** వాస్తవానికి దేశంలోని ఐటీ సేవల రంగంలోని కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హెూమ్ విదానాన్ని దాదాపుగా నిలిపివేశాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కంపెనీలు తమ ప్రొడక్టివిడీ దెబ్బతినకుండా అలాగే ఉద్యోగులకు ఇబ్బందులు ఎదురవకుండా ముందు జాగ్రత్తల్లో భాగంగా వర్క్ ఫ్రమ్ హెూమ్ వెసులుబాటును కల్పిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే ప్రస్తుతం తమిళనాడులో వాతావరణం కారణంగా భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే హెచ్చరికలు వచ్చాయి. ఈ క్రమంలో తమిళనాడులోని చెన్నై, తిరువనంతపూర్, కాంచీపురం, పుదుచ్చేరీతో పాటు అనేక ఇతర జిల్లాల్లో భారీ వర్ష సూచనలు ఉన్నట్లు ఇప్పటికే %×వీణ% హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో భారీ వరదలతో పాటు ఉరుములు మెరుపులతో కూడిన వాతావరణం ఉంటుందని హెచ్చరికలు జారీ అయ్యాయి. దీనివల్ల కలిగే అంతయారాలకు ప్రజలు సిద్ధంగా ఉండాలని వెల్లడించింది. దీంతో ఈ నగరాల్లో ఉన్న టెక్ కంపెనీలకు సైతం హెచ్చరికలు జారీ అయ్యాయి. దీని కారణంగా చెన్నై, చెంగల్ పట్టు, తిరువల్లూర్, కాంచీపురంలోని అధికారులు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హెూమ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతికూల వాతావరణంలో భద్రతలో భాగంగా ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హెూమ్ అందించాలని ఐటీ రంగంలోని కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. దీంతో టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వంటి పెద్ద కంపెనీలతో పాటు మరిన్ని టెక్ సంస్థలు తమ ఉద్యోగులకు ఇప్పటికే వర్క్ ఫ్రమ్ హెూమ్ అడ్వైజరీని జారీ చేసినట్లు తెలుస్తోంది. వర్షం సమయంలో పవర్ కట్స్, ఇంటర్నెట్ సేవల్లో అంతరాయాలు వంటివి ఇంటి నుంచి పనిచేసే టెక్కీలకు పెద్ద తలనొప్పిని కలిగించొచ్చని తెలుస్తోంది. ముఖ్యంగా కోస్తా జిల్లాల్లో గంటకు 40 నుంచి 60 కి.మీ వేగంతో ఉరుములు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. పుదుచ్చేరిలో కూడా భారీ వర్షాలు, ఉరుములు, పిడుగులు పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తమిళనాడుతో పాటు ఏపీకి కూడా భారీ వర్ష సూచనలు జారీ చేయబడ్డాయి. రానున్న నాలుగేళ్ల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాకాతంలో ఉపరితల ఆవర్తన రేపు అల్పపీడనంగా మారుతుందని తెలిపింది. దీంతో రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో భారీ వర్షాలు పడతాయని హెచ్చరించింది. ఈ హెచ్చరికలపై ఏపీ ప్రభుత్వం సైతం అప్రమత్తం అయ్యింది.




## 591 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్

**ముంబై, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** రెండువారాలుగా అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్న దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలకు తోడు.. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రియాల్టీ, బ్యాంకింగ్ స్టాక్స్ కొనుగోళ్ల మద్దతుతో మార్కెట్లు లాభాలబాట పట్టాయి. 30 షేర్ల సెన్సెక్స్ 591.69 పాయింట్లు పెరిగి.. 81,973.05 వద్ద ముగిసింది. మరోవైపు ఎన్ఎస్ఈ నిఫ్టీ 163.70 పాయింట్లు బలపడి 25,127.95కి పెరిగింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,576.93 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,541.20 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 82,072.17 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 591.69 పాయింట్ల లాభంతో 81,973.05 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 163.70 పాయింట్లు పెరిగి.. 25,127.95 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 షేర్లలో విప్రో, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, ఎల్అండ్‌టీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లాభపడ్డాయి. ఓఎన్‌జీసీ, మారుతీ సుజుకీ, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ పతనమయ్యాయి. మీడియా ఇండెక్స్ అత్యధికంగా 1.31 శాతం పతనం కాగా.. రియల్టీ, ఐటీ, బ్యాంకింగ్ వంటి రంగాలు లాభాలబాటలో పయనించాయి. విస్తృత మార్కెట్‌లో నిఫ్టీ మిడ్‌క్యాప్-100 స్వల్పంగా పెరిగింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 0.24 శాతం పెరిగింది.

## బోయింగ్‌లో త్వరలో 17 వేల మంది ఉద్యోగులపై వేటు!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** ప్రముఖ విమానాల తయారీ సంస్థ బోయింగ్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. సంస్థలోని మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10 శాతం మంది అంటే సుమారు 17 వేల మంది ఉద్యోగులపై వేటుకు రెడీ అయింది. ఈ విషయాన్ని సంస్థ సీఈవో కెల్లీ ఓర్ట్‌బెర్గ్ ఈ-మెయిల్ ద్వారా ఉద్యోగులకు తెలియజేశారు. కంపెనీ తీవ్రమైన ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. సియాటెల్ ప్రాంతంలో ఆ సంస్థకు చెందిన 33 వేల మంది కార్మికులు నెల రోజులుగా సమ్మె చేస్తున్నారు. దాంతో పలు విమానాల ఉత్పత్తి నిలిచిపోయింది. సమ్మె కారణంగా 2025లో డెలివరీ చేయాల్సిన 777 ఎక్స్ విమానాలను ఆ తర్వాత ఏడాదికి అంటే 2026కు వాయిదా వేసింది. ఇప్పటికే ఉన్న ఆర్డర్లు పూర్తయిన తర్వాత 2027 నుంచి 767 ఫైటర్ విమానాల ఉత్పత్తిని కూడా నిలిపివేయాలని కంపెనీ యోచిస్తోంది. ఇక ఉద్యోగులను తొలగిస్తున్నట్టు ప్రకటించిన తర్వాత కంపెనీ షేర్లు 1.7 శాతం పతనమయ్యాయి. కార్మికుల సమ్మె కారణంగా మూడో త్రైమాసికంలో సంస్థ 5 బిలియన్ డాలర్ల నష్టాన్ని మూటగట్టుకుంది. ఈ నష్టాలను పూడ్చుకునేందుకు ఇప్పుడు 17 వేల మంది ఉద్యోగులపై వేటుకు సిద్ధమైంది.




## పండగ తర్వాత కుప్పకూలిన గోల్డ్ రేటు



**ముంబై, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** గతవారం తగ్గినట్లే తగ్గి గోల్డ్ రేట్లు తిరిగి భారీగా పుంజుకున్నాయి. దసరా పండుగకు షాపింగ్ చేద్దామని ప్లాన్ చేసిన చాలా మందికి పసిడి ధరల పెరుగుదల షాక్ ఇచ్చింది. అయితే పండుగ హడావిడి ముగిసిన తర్వాత సోమవారం గోల్డ్ రేట్లు కొనుగోలుదారులకు ఊరటను కలిగించాయి. ఈ క్రమంలో నెలాఖరున వస్తున్న దీపావళికి గోల్డ్, సిల్వర్ కొనాలనుకుంటున్న చాలా మంది ప్రస్తుతం హడావిడిలో ఉన్నారు.

22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.500 తగ్గుదలను నమోదు చేసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో నేడు తగ్గిన గోల్డ్ రేట్లను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7115, ముంబైలో రూ.7115, దిల్లీలో రూ.7130, దిల్లీలో రూ.7130, కలకత్తాలో రూ.7115, బెంగళూరులో రూ.7115, కేరళలో రూ.7115, వడోదరలో రూ.7120, అహ్మదాబాదులో రూ.7120, జైపూరులో రూ.7130, లక్నోలో రూ.7130, మంగళూరులో రూ.7115, నాశిక్ లో రూ.7118, అయోధ్యలో రూ.7130, బళ్లారిలో రూ.7115, గురుగ్రాములో రూ.7130, నోయిడాలో రూ.7130 వద్ద కొనసాగుతున్నాయి.

ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.500 స్వల్ప తగ్గుదలను నమోదు చేసింది. ఈ క్రమంలో దేశంలోని ప్రముఖ నగరాల్లో తగ్గిన గోల్డ్ రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7762, ముంబైలో రూ.7762, దిల్లీలో రూ.7777, కలకత్తాలో రూ.7762, బెంగళూరులో రూ.7762, కేరళలో రూ.7762, వడోదరలో రూ.7767, అహ్మదాబాదులో రూ.7767, జైపూరులో రూ.7777, లక్నోలో రూ.7777, మంగళూరులో రూ.7762, నాశిక్ లో రూ.7765, అయోధ్యలో రూ.7777, బళ్లారిలో రూ.7762, గురుగ్రాములో రూ.7777, నోయిడాలో రూ.7777గా ఉన్నాయి.

ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖలో గ్రాము ధర రూ.7115గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7762 వద్ద ఉంది. ఇదే క్రమంలో హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.7115గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7762 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.1,03,000 వద్ద స్థిరంగా విక్రయాలు జరుగుతున్నాయి.




## అతి వేగంతో కారును ఢీకొన్న బైకర్

- ప్రమాదంలో బైకర్‌తో సహా ఇద్దరు మృతి
- వైరల్‌గా మారిన సిఐ కెమెరా దృశ్యాలు




**కోల్‌కతా, అక్టోబరు 14 (జనంసాక్షి) :** ట్రాఫిక్ నియమాలను పాటించకుండా అతివేగంతో ప్రయాణిస్తూ తమ ప్రాణాలను రిస్క్‌లో పెట్టడమే కాకుండా, ఇతరులకు కూడా ప్రమాదకరంగా పరిణమిస్తారు. రెండ్రోజుల క్రితం పశ్చిమబెంగాల్ లోని కూచ్‌బెహార్‌లో జరిగిన ప్రమాద దృశ్యాలు చూస్తే ఒళ్లు గగుర్పొడవడం ఖాయం. సీసీటీవీ కెమెరాలో రికార్డ్ అయిన ఆ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కూచ్‌బెహార్‌లోని ఓ జంక్షన్ వద్ద ఓ ఎస్‌యూవీ కారు మెల్లిగా టర్న్ అవుతోంది. ఆ సమయంలో ఓ బైకర్ అత్యంత వేగంగా వచ్చి ఆ కారును ఢీకొన్నాడు. ఆ బైకర్ వేగానికి క్షణాల వ్యవధిలో భారీగా మంటలు చెలరేగాయి. ఆ మంటల్లో చిక్కుకున్న బైకర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఆ బైక్ ఢీకొట్టిన వేగానికి కారులో కూర్చున్న ఇద్దరు వ్యక్తులు కూడా స్పాట్‌లోనే ప్రాణాలు వదిలేశారు. ఈ ఘటన అక్టోబర్ 11వ తేదీ రాత్రి జరిగింది. ఆ యాక్సిడెంట్‌కు సంబంధించిన దృశ్యాలు అక్కడ సీసీటీవీ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది బాగా వైరల్ అవుతోంది. చాలా మంది ఈ వీడియో చూసి ఆందోళన వ్యక్తం చేశారు.

## గ్రామీణ ప్రాంత అభివృద్ధికి కేంద్రం భారీ నిధుల విడుదల

**అమరావతి, అక్టోబరు 14(జనంసాక్షి) :** ఏపీకి కేంద్రం మరో భారీ శుభవార్త చెప్పింది. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన రిజల్ట్ కేంద్రం కేటాయింపుల్లో కనిపిస్తోంది. తాజాగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్రం భారీ నిధులను విడుదల చేసింది. మొత్తం రూ. 988.773 కోట్లు రాష్ట్రంలోని పంచాయతీలకు అందించాయి. ఈ నిధులు 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ద్వారా విడుదల చేయబడ్డాయి. అన్‌టైడ్ గ్రాంట్ కింద రూ. 395.5091 కోట్లు, టైడ్ గ్రాంట్ కింద రూ. 593.2639 కోట్ల నిధులకు కేంద్రం ఏపీకి కేటాయించింది. ఈ నిధులు రాష్ట్రంలోని 9 జెడ్పీలు, 615 మండల పంచాయతీలు, 12,853 గ్రామ పంచాయతీలకు వర్తిస్తాయి. అన్‌టైడ్ గ్రాంట్ వినియోగం: ఈ నిధులను స్థానిక అవసరాల కోసం వినియోగించుకోవచ్చు. కానీ జీతాలు లేదా పరిపాలన ఖర్చుల కోసం వినియోగించ రాదు. వ్యవసాయం, గ్రామీణ గృహని ర్మాణం, పారిశుద్ధ్యం, విద్య వంటి అంశాల కోసం ఈ నిధులను వాడుకోవచ్చు. టైడ్ గ్రాంట్ వినియోగం: ఈ నిధులను నీటి యాజమాన్యం, వాననీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, మురికినీటి రీసైక్లింగ్ వంటి మౌలిక సదుపాయాల కోసం వినియోగించాలి. ఏపీ ప్రభుత్వం పల్లెపండగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల అభివృద్ధికి పెద్ద ఎత్తున కార్యక్రమాలను ప్రారంభి స్తోంది. రూ. 4,500 కోట్ల నిధులతో 30,000 అభివృద్ధి పనులకు శంకుస్థా పనలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ కృష్ణా జిల్లా కంకిపాడులో పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పల్లెపండగ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ నెల 20వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి. గ్రామాల్లో రోడ్లు, వాననీటి సంరక్షణ కందకాలు, గోకులాలు వంటి మౌలిక వసతుల పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.

# పునర్వినియోగ రాకెట్ టెక్నాలజీ

- స్పేస్ ఎక్స్ అరుదైన ఘనత



**న్యూఢిల్లీ, అక్టోబరు 14 (జనంసాక్షి) :** ఎలన్ మస్క్ కంపెనీ స్పేస్ ఎక్స్ అరుదైన ఘనతను సాధించింది. నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్ బూస్టర్ తిరిగి లాంచ్‌ప్యాడ్ దగ్గరకే చేర్చి చరిత్ర సృష్టించింది. దీంతో రాకెట్ ప్రయోగ టెక్నాలజీలో గణనీయమైన విజయాన్ని నమోదు చేసుకుంది. అమెరికాలోని టెక్సాస్ నుండి నిర్వహించిన ఈ చారిత్రాత్మక టెస్ట్ ఫ్లైట్, పునర్వినియోగ రాకెట్ సాంకేతికతను అభివృద్ధి చేయడానికి, అంతరిక్ష పరిశోధనల్లో తన సత్తాను చాటుకుంది స్పేస్ ఎక్స్. అపోలో ప్రోగ్రాం సాటర్న్ కంటే రెట్టింపు శక్తి కలిగిన బూస్టర్ రాకెట్ తెల్లవారుజామున ఆకాశంలోకి నీలిరంగు జ్వాలలకు చిమ్ముతూ నేలపైకి దూసుకువచ్చింది. వ్యోమనౌకలో రోదసీలోకి వెళ్లిన అమెరికాకు చెందిన బూస్టర్ సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్ బూస్టర్ తిరిగి లాంచ్‌ప్యాడ్ దగ్గరకే చేర్చిన ఘనతను సాదించింది. ఆకాశం నుంచి వచ్చిన రాకెట్ బూస్టర్‌ను.. లాంచ్‌ప్యాడ్ దగ్గర ల్యాండ్ చేశారు సైంటిస్టులు. మనుషులను అంతరిక్షంలోకి పంపే ప్రక్రియలో ప్రయోగాలు నిర్వహిస్తున్న స్పేస్ ఎక్స్.. మరి సరికొత్త ప్రయోగంతో చరిత్ర సృష్టించింది. ఈ ప్రయోగం ద్వారా రాకెట్ నుంచి విడిపోయిన 71 మీటర్ల బూస్టర్, 30 నిమిషాల తర్వాత ప్రయోగించిన చోటుకే వచ్చి సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. ఇలాంటి ప్రయోగం సక్సెస్ కావడం ఇదే తొలిసారి రాకెట్ బూస్టర్లను తిరిగి రప్పించడం స్పేస్ ఎక్స్‌కు కొత్తేమీ కాదు. ఉపగ్రహాలు, వ్యోమగాములను కక్ష్యలో ప్రవేశపట్టిన తర్వాత భూమికి తిరిగొచ్చే ఫాల్కన్-9 రాకెట్లకు ఉండే బూస్టర్లను తొమ్మిదేళ్లుగా రికవరీ చేస్తూనే ఉంది. అయితే మహాసముద్రాల్లో ఏర్పాటు చేసిన తేలియాడే ప్లాట్ ఫామ్‌లమీద లేదా కాంక్రీట్ శ్లాబులపై ల్యాండ్ అయ్యేవి. కానీ ఇలా భూమి మీద ఏర్పాటు చేసిన స్ట్రక్చర్‌లో ల్యాండ్ కావడం మాత్రం ఇదే తొలిసారి.

## పొన్నవోలుకు హైకోర్టులో చుక్కెదురు

**అమరావతి, అక్టోబరు 14 (జనంసాక్షి) :** మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. తనకు భద్రత కల్పించాలని పొన్నవోలు వేసిన పిటిషన్ను హైకోర్టు కొట్టివేసింది. తనకు ప్రాణభయం ఉందని.. భద్రత కల్పించాలని ఆయన పిటిషన్ వేశారు. సుదీర్ఘ వాదనల తర్వాత తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. సుధాకర్ రెడ్డికి భద్రత కల్పించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. దీంతో పొన్నవోలు పిటిషన్ను డిస్మిస్ చేసింది.

## ఉద్యోగ కల్పన లక్ష్యంగా ప్రభుత్వం కృషి

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం
- అందుకు అనుగుణంగా పాలసీల రూపకల్పన
- సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



**అమరావతి, అక్టోబర్14 (జనంసాక్షి) :** 'ఉద్యోగ కల్పన ప్రథమ లక్ష్యం' అనేదే ప్రభుత్వ విధానమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం చేసేలా పాలసీలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక అభివృద్ధి, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ డ్రాఫ్ట్ పాలసీలపై సచివాలయంలో అధికారులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కొత్త పాలసీతో భారీగా పెట్టుబడులు తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. సమగ్ర మార్పులతో 7-8 శాఖల్లో కొత్త పాలసీలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని చంద్రబాబు అన్నారు. కొత్త పాలసీలపై అధికారులు 3 నెలలుగా సమగ్ర కసరత్తు చేశారు. ముఖ్యమంత్రి సూచనలు, పరిశ్రమ వర్గాల అభిప్రాయాలు, ఇతర రాష్ట్రాల విధానాల ఆధారంగా వివిధ డ్రాఫ్ట్ పాలసీలు రూపొందించారు. ప్రతి పాలసీ తయారీలో తన అనుభవాలు, ఆలోచనలు పంచుకున్న ముఖ్యమంత్రి... ఏ రాష్ట్రంతో పోల్చుకున్నా ఏపీ పారిశ్రామిక విధానం అత్యుత్తమం గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పారిశ్రామిక అభివృద్ధి నూతన పాలసీ, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చకు తీసుకొస్తామని చంద్రబాబు తెలిపారు. పాలసీలు అమల్లోకి వచ్చిన వెంటనే పెట్టుబడిదారులకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా డ్రాఫ్ట్ పాలసీలో ప్రతిపాదనలు చేశారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే సంస్థలకు అదనంగా 10శాతం ప్రోత్సాహకం ఇచ్చేలా ఇండస్ట్రియల్ పాలసీ ఉండనుంది. 'ఒక కుటుంబం.. ఒక పారిశ్రామిక వేత్త' అనే కాన్సెప్ట్‌తో ఎంఎస్ఎంఈ పాలసీ ఉండాలని చంద్రబాబు తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రత్యేక హబ్ తీసుకురావాలని నిర్ణయించారు. స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్, స్టార్టప్స్, ఫెసిలిటేషన్‌ల కేంద్రంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో హబ్‌కు అనుబంధ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో సెంటర్‌కు ఒక్కో మల్టీనేషనల్ కంపెనీ మెంటార్‌గా ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆక్వా, పౌల్ట్రీ రంగంలో వచ్చిన విధంగా ఫుడ్ ప్రాసెసింగ్‌లోనూ ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు అవసరమైన విధానాలపై చర్చించారు. ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా వ్యాపారవేత్తలకు అదనంగా 5 శాతం ఇన్సెంటివ్ వచ్చే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీపైనా చర్చించారు. మరింత కసరత్తు తరువాత కేబినెట్ ముందుకు ఈ పాలసీ రానుంది.

## ఏపీలో ముగిసిన మద్యం లాటరీ ప్రక్రియ

**అమరావతి, అక్టోబరు 14 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కొత్త మద్యం పాలసీ కి అనుగుణంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 3,396 మద్యం దుకాణాలకు రాష్ట్రవ్యాప్తంగా 89,882 దరఖాస్తులు వచ్చాయి. కాగా ఈ దరకాస్తులకు సంబంధించిన లాటరీ విధానాన్ని సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం అయింది. కాగా పూర్తి బందోబస్తు నడుమ నిర్వహించిన ఈ లాటరీ కొన్ని ప్రాంతాల్లో జాతరను తలపించింది. ఉదయం నుంచి నిరాటంకంగా జరిగి లాటరీ విధానం మధ్యాహ్నం 3 గంటల వరకు పూర్తి అయింది. కాగా డ్రాలో మద్యం షాప్ లైసెన్స్ (దుకాణం) దక్కించుకున్న వ్యాపారులు.. 24 గంటల్లో లైసెన్స్ ఫీజు చెల్లించాలనే నిబంధన విధించారు. దీంతో డ్రాలో షాపులు వచ్చిన వారు ప్రస్తుతం నగదు సమీకరణ పనిలో పడ్డారు. గత ప్రభుత్వం పాత మద్యం పాలసీని రద్దు చేసి కొత్త పాలసీ నీ తీసుకొచ్చింది. కాగా ఈ రోజు లక్కీ డ్రాలో షాప్ లు వచ్చిన వారు. 16 నుంచి కొత్త షాప్ లో అమ్మకాలు జరుపుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఈ కొత్త మద్యం పాలసీ కారణంగా ప్రభుత్వానికి.. నాన్ రిఫండబుల్ రుసుముల రూపంలో రూ.1,797.64 కోట్ల మేర ఆదాయం సమకూరింది.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
15.10.2024

## సంక్షిప్తంగా..



### షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం


**బిచ్కుంద (జనంసాక్షి):** ప్రమాదవశాత్తు ఓ ఇంట్లో కరెంట్ బోర్డు షాట్ సర్క్యూటై ఇంట్లో సామాగ్రికి అంటుకొని చాలా ఆస్తి నష్టం వాటిల్లిన సంఘటన మండలంలోని పుల్కల్ గ్రామపంచాయతీ పరిధిలోని చోటు చేసుకుంది. ఇంటి యజమానురాలు మంగలి కాశవ్వ పూర్తి కథనం ప్రకారం ఆదివారం నాడు రాత్రి తన ఇంట్లో ఉన్న విద్యుత్ బోర్డు నుంచి ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూటై ప్రక్కనున్న బట్టలకు, బ్యాగులకు మంటలు అంటుకొని కాలిపోయినట్లుగా కన్నీరుమున్నీరైయ్యారు. అగ్ని మాపక సిబ్బంది బట్టల్లో రూ.50 వేలు నగదు, బ్యాగుల్లో ఉన్న విలువైన బట్టలు, కరెంట్ తీగలు ధ్వంసం కావడంతో ఆస్తి నష్టం బాగా వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధించిన అధికారులు వచ్చి విచారణ చేపట్టారు.

### అగ్ని ప్రమాద బాధితులకు మున్సిపల్ చైర్ పర్సన్ పరామర్శ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ సూ చన మేరకు, అశోక్ నగర్ 15 వ వార్డు లో షార్ట్ సర్క్యూట్, జరగడంతో వెంటనే విష యం తెలుసుకొని, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి పరా మర్శించారు. మహమ్మద్ షబానా,, ఇంట్లో ఆదివారం షార్ట్ సర్క్యూట్ జరగడంతో ఇల్లు కాలిపడంతో ఆ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ వెంటనే స్పందించి, అధికారులతో మాట్లాడి, తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో.వార్డ్ కౌన్సిలర్, వనిత రామ్మోహన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

### గుండెపోటుతో చక్కెర ఫ్యాక్టరీ కార్మికుడి మృతి



**బోధన్(జనంసాక్షి):**బోధన్ నిజాం షుగర్స్ లో వేతన కార్మికులుగా పనిచేస్తున్న కేశవ్ (36) అనే కార్మికుడు సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. ఫ్యాక్టరీ మూతపడడంతో ఎక్కడ పనులు దొరకక ఆర్థిక ఇబ్బందులతో నానా యాతన పడుతూ చివరకు పండగను కూడా పూర్తిగా జరుపుకోకుండా మనోవేదనకు గురయ్యినట్లు కార్మికులు తెలిపారు. ప్రభుత్వం ఈ మధ్యకాలంలో షుగర్ ఫ్యాక్టరీ నడుపుతామని తెరిపిస్తామని కార్మికుల్లో ఎన్నో ఆశలు రేకెత్తించారు ఏ చర్యలు తీసుకోకపోగా కనీసం పెండింగ్లో ఉన్న వేతనాలు కూడా చెల్లించకపోవడంతో అనేకమంది కార్మికుల పరిస్థితి కూడా అలాగే ఉందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. త్వరతగతిన కార్మికులకు రావలసిన వేతన బకాయిలు మరియు దినసరి వేతన కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ డబ్బులు మిగతా కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుని వెంటనే రిలీజ్ చేస్తే కార్మికులకు ఈ పరిస్థితి వచ్చేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు

### 16న సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు



**గోదావరిఖని, జనంసాక్షి :** జిల్లా స్థాయి బాలబాలికల సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు ఈ నెల 16న (బుధవారం) ఉదయం 9 గంటలకు గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్టు నిర్వహణ కార్యదర్శి భాషాబోయిన వాసు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు 01-01-2010 నుంచి 01-01-2014 జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు.వివరాలకు 8919 885111లో సంప్రదించాలన్నారు

# ధాన్యం కొనుగోళ్లపై నిఘా

- ఖరీఫ్‌లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా చర్యలు
- సరిహద్దుల్లో చెక్‌పోస్టుల ఏర్పాటు చేసి పోలీస్,రెవెన్యూ శాఖల నిఘా
- జిల్లాలో 356 కొనుగోలు కేంద్రాలు



**కామారెడ్డిబ్యూరో,అక్టోబర్14(జనంసాక్షి):** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో భారీగా వరి దిగుబడి రావడంతో అధికార యంత్రాంగం పకడ్బందీగా చర్యలు చేపట్టింది.3.51 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు అవుతుంది.దీంతో ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధ్యానం సేకరించడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం ముందుకెళ్తుంది.జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై అధికార యంత్రాంగం పకడ్బందీ నిఘాను ఏర్పాటు చేసింది .పోరుగు రాష్ట్రాల నుంచి గతంలో తెలంగాణలో విక్రయించారని నిఘా వర్గాలు తెలుపడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం అయింది.పోరుగు రాష్ట్రాల ధ్యానం తెలంగాణలో విక్రయించకుండా చూడాలని ఆయా జిల్లాల యంత్రాంగానికి పకడ్బందీ ఆదేశాలు జారీ చేసింది.రైతులను మోసం చేస్తే ప్రవేట్ వ్యాపారులు టెడర్లపై నిఘా పెట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.దీంతో జిల్లా యంత్రాంగం సైతం ధాన్యం కొనుగోళ్లలో అవతకవతలు జర్గకుండా ఇతర రాష్ట్రాల నుంచి దళారులు ధాన్యాన్ని జిల్లాలో విక్రయించకుండా చర్యలు తీసుకుంటున్నారు.జిల్లాలోని సరిహద్దులపై రెవెన్యూ,పోలీస్‌శాఖలు నిఘాలు పెట్టాయి.సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి పోరుగు రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. అదే విధంగా రైస్‌మిల్లుల్లోను ధాన్యం నిల్వలపై ఎన్‌పోర్స్‌మెంట్ నిఘా పెట్టింది.జిల్లాలో ధ్యానం కొనుగోలు కొనసాగుతున్నాయి.ఖరీఫ్ పంట చేతుకు రావడంతో రైతులు కోతలను ప్రారంభించారు.మార్పిడి చేసిన ధాన్యాన్ని రైతులు మార్కెట్‌కు తరలిస్తున్నారు.ప్రభుత్వం సైతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది.అయితే కొందరు రైతులు,ప్రవేట్ వ్యక్తులు టెడర్లను ఆశ్రయిస్తూ ధ్యానం విక్రయాలు జరుపుతున్నారు.రైతులు ఆర్థిక పరిస్థితులను ఆసరా చేసుకుని దళారులు వ్యాపారులు ట్రెడర్స్ తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో స్పందించిన ప్రభుత్వం రైతులను మోసం చేసే ట్రెడర్స్,వ్యాపారులు, మిల్లులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.దీంతో అధికారులు వర్గాలు, కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లులు, దళారులు,టెడర్లపై నిఘా పెట్టారు.ధాన్యం కొనుగోలు చేసే ట్రెడర్స్,మిల్లర్లకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

**కొనుగోలు కేంద్రాలు,రైస్‌మిల్లులపై నిఘా:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఇప్పటికే సిద్దమైంది.జిల్లా యంత్రాంగం సైతం కొనుగోలు ప్రణాళికను రూపొందించి కొనుగోళ్లను చేపడుతున్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకొ కుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం కొనుగోలు కేంద్రాలతో పాటు ధాన్యం కేటాయించిన రైస్‌మిల్లులపై నిఘా పెట్టింది.జిల్లా వ్యాప్తంగా 356 కొనుగొలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని 35 రైస్‌మిల్లులకు అలార్ట్‌మెంట్ చేస్తారు. కొనుగోళ్లు కేంద్రాలలో,రైస్‌మిల్లులలో తరుగు తియకుండా ఉండేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చే రైతుల నుంచి సరి అయిన దృవపత్రాలు తీసుకోవడంతో పాటు కేంద్రాల నిర్వహకులు వే బిల్లులు ఇవ్వడం అందులో పొందుపర్చిన ధాన్యం తూకం మిల్లులకు వెళ్లే సరికి సమానంగా ఉందా లేదా అనే దానిపై అధికారులు నిఘా పెట్టారు.ఇలా ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరుగకుండా చూస్తున్నారు.

**సరిహద్దులే చెక్ పోస్టులు**

మహరాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులుగా కామారెడ్డి జిల్లా ఉంది.ఈ రాష్ట్రల నుంచి దళారులు కొంతమంది వ్యాపారులు అక్రమంగా ధాన్యాన్ని జిల్లాకు తీసుకొచ్చి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తున్నారనే నిఘా వర్గాలు అధికార యంత్రాంగం దృష్టికి తీసుకొచ్చింది.దీంతో పాటు పోరుగు రాష్ట్రాల నుంచి తెలంగాణకు ధాన్యం రాకుండా చూడాలని సరిహద్దు జిల్లాల యంత్రాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం చేసింది.దీంతో జిల్లా యంత్రాంగం పోరుగు రాష్ట్రాల సరిహద్దులపై నిఘా పెట్టి చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు.మద్నూర్ మండల సలాబాత్‌పూర్,జుక్కల్,పిట్లం మండలాల్లోని కర్ణాటక సరిహద్దులో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి రెవెన్యూ పోలీసులు పోరుగు రాష్ట్రాల నుంచి వచ్చే బారీ లోడ్‌లు గల వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు.పోరుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా ధాన్యం రాకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా అధికారులతో రివ్యూ సమావేశంలో పోరుగా రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.దీంతో అధికార యంత్రాంగం కొనుగోలు ప్రారంభంలోనే ప్రత్యేక దృష్టి సారించింది. ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలోనే వరి సాగు 3.50 లక్షల ఎకరాల్లో వరిపంట సాగు అయింది.6 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేశారు.

**6 లక్షలమెట్రిక్ టన్నుల కొనుగోళ్లు**

ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 3.51 లక్షల ఎకరాలకు పైగా రైతులు వరిపంటను సాగు చేశారు.ప్రధానంగా నిజాంసాగర్ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ దిగువన నిజాంసాగర్,బాన్సువాడ, బిచ్కుంద,బీర్కూర్,నస్రూల్లాబాద్, పోచారం ప్రాజెక్ట్ కింద నాగిరెడ్డిపేట్,ఎల్లారెడ్డి మండలాలతో పాటు కామారెడ్డి,దోమకొండ, మాచారెడ్డి,సదాశివనగర్,గాంధారి,రాజంపేట్, భిక్కనూరు మండలాల్లో రైతులు వరిపంటను సాగు చేశారు.ఈ లెక్కన ఖరీఫ్‌లో 6.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయశాఖ పౌరసరఫరాశాఖ అధికారులు అంచనా వేశారు.అయితే కొనుగోలు కేంద్రాలకు 6 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు.ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి ధ్యానాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 356 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సోమవారం నుంచి జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.మాచారెడ్డి మండలంలో ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు సోసైటీ పరిధిలో నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయి.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది.గన్ని సంచులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటుంది.

# ఆలయ అభివృద్ధి చేయండి

**రహదారి వెడల్పుకు గడువు ఇవ్వండి... ప్రభుత్వ విప్‌కు దుకాణ యజమానుల వినతి**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)** :వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి చేయండి.. రహదారి వెడల్పుకు కాస్త గడువు కల్పించండి అంటూ సోమవారము ప్రధాన రహదారి వెంట ఉన్న దుకాణ యజమానులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దుకాణదారులు మాట్లాడుతూ ప్రధాన రహదారి వెడల్పు చేసినంత మాత్రాన భక్తులకు, వాహనదారులకు ఇబ్బందులు తప్పవన్నారు.రాజన్న ఆలయం ముందు నుండి పాత ఆంధ్రా బ్యాంకు వరకు రోడ్డు వెడల్పు ఉన్నప్పటికీ దుకాణదారులు 10 నుండి 15 ఫీట్ల రేకుల షెడ్డు వేయడంతో పాటు, రహదారిపైనే చిరు వ్యాపారులు తోపుడుబండ్లతో రహదారి ఆక్రమించినారన్నారు. రహదారి పైన ఎలాంటి తోపుడు బండ్లు లేకుండా చేస్తే రహదారి వెడల్పు చేయాల్సిన అవసరం కూడా ఉండదని ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం ముందుగా ఆలయ అభివృద్ధి చేసిన పిదప రహదారి అభివృద్ధి చేయాలని మొరపెట్టుకున్నామన్నారు.

# యువత నైపుణ్యతతోనే ఉపాధి

**రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..**



**గోదావరిఖని, జనంసాక్షి :** ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులలో మనకు నైపుణ్యాలు ఉంటేనే మంచి ఉపాధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం లోని సింగరేణి ఆంజీ-1ఆధ్వర్యంలో నిర్వహించిన యువతకు ఉపాధి శిక్షణ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాటాడుతూ యువతకు నైపుణ్య శిక్షణ అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా సింగరేణి ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని రామగుండంలో ఏర్పాటు చేశామని అన్నారు.రామగుండంలో ఏర్పాటుచేసిన నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా యువతకు ఉపాధి లభించేలా అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని, ఎల్ అండ్ టీ, ఐసిఐసి వంటి ప్రముఖ సంస్థల సహకారంతో యువతకు మార్కెట్ లో డిమాండ్ ఉన్న నైపుణ్యాలను శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.యువత నైపుణ్యాలు నేర్చుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. 60 వేల మంది పైగా యువతకు ప్రభుత్వం ఉద్యోగాల నియామక పత్రాలు అందించిందని, లక్షల మందికి పైగా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించామని అన్నారు. గతంలోని పేపర్ లీకేజీ సమస్యలను పరిష్కరించి పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. మన ప్రాంతంలో చదువుకున్న యువతకు ఉపాధి అందించేందుకు గల అన్ని ప్రయత్నాలు చేస్తామని అన్నారు. గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు కూడా నైపుణ్యాలు లేకపోవడం వల్ల ఉపాధి లేకుండా ఉన్నారని, వీరికి అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వ తరపున చర్యలు చేపట్టామని అన్నారు. యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ సైతం ఏర్పాటు చేస్తుందని అన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో స్కిల్ అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో జిఎం ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆధ్వర్యంలో రామగుండంలో ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.రామగుండం ప్రాంతంలో ఉన్న ఎన్టిపిసి, సింగరేణి, మెడికల్ కాలేజ్, ఆర్.ఎఫ్.సి.ఎల్ లో స్థానికులకు ఉపాధి కల్పించేలా చూడాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్‌జి.1 జియం లలిత్‌కుమార్, రామగుండం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.రమేష్, ఆర్‌జీ1 సి.ఎం.ఓ.ఏ.ఐ. అధ్యక్షులు బి.మల్లేశం, ఎస్.ఈ.డబ్ల్యూ.ఏ అధ్యక్షులు డి.అనిత లలిత్‌కుమార్, సంబంధిత అధికారులు, కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించండి

**టిపిసిసి అధ్యక్షుడికి గురుకుల అభ్యర్థుల వినతి**
**ప్రత్యేక చొరవ చూపిన ఆర్మూర్ కాంగ్రెస్ ఇంచార్జీ వినయ్‌రెడ్డి**



**ఆర్మూర్(జనంసాక్షి):**గురుకుల అభ్యర్థులు తమ సమస్యలపై టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు.గురుకుల 1:2 అభ్యర్థులు గత తొమ్మిది నెలలుగా ప్రయత్నిస్తూ తీవ్ర మనోవేదనతో ఉన్న గురుకుల అభ్యర్థుల సమస్యను వారి దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి, అభ్యర్థుల ఎంపిక విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారన్నారు. అభ్యర్థుల సమస్యను త్వరగా పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ఉన్నత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు సీఎం రేవంత్‌కి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కి, వినయ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వినయ్ రెడ్డి వెంట మున్సిపల్ చైర్మన్ లావణ్య శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ వినిత పవన్, నాయకులు ఉన్నారు.

## డోనాల్డ్ ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం

నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని, అతడిని లాస్‌వెగాస్‌కు చెందిన వేం మిల్లర్(49)గా గుర్తించామని పోలీసులు పోలీసులు పేర్కొన్నారు. అయితే ట్రంప్‌నకు, ర్యాలీకి హాజరైన వారికి గానీ ఎలాంటి ముప్పు వాటిల్లలేదని వెల్లడించారు. నిందితుడు నకిలీ ప్రెస్‌కార్డు, ఎంట్రీ పాస్‌తో ర్యాలీ వేదికకు సమీపంలో లోడ్ చేసిన షాట్‌గన్, హ్యాండ్‌గన్, హై కెపాసిటీ గల మ్యాగజైన్‌తో తిరుగుతుండగా, అతడిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా నిందితుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే మితవాద సంస్థలో సభ్యుడిగా ఉన్నట్లు గుర్తించామన్నారు. సీక్రెట్ సర్వీసెస్ సహాయంతో ట్రంప్‌పై జరగబోయే మరో హత్యాయత్నాన్ని ఆపగలిగామని అన్నారు. రివర్‌సైడ్ కౌంటీ షెరీఫ్ డిపార్ట్‌మెంట్ వెల్లడించిన వివరాల ప్రకారం నిందితుడు శనివారమే జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యాడని, అతడి వాహనానికి కూడా రిజిస్ట్రేషన్ లేదని పేర్కొన్నారు. కారులో మందుగుండు సామగ్రి, తుపాకులు లభించాయన్నారు. నకిలీ పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ సైతం ఉండటం తో హత్య అనంతరం విదేశాలకు పారిపోవడానికి ఏర్పాట్లు చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే విచారణలో భాగంగా నిందితుడు మాట్లాడుతూ.. తనపై వస్తున్న ఆరోపణలను కొట్టిపడేశాడు. తాను ట్రంప్‌నకు మద్దతుదారుడినని పేర్కొన్నాడు. తన వద్ద ఉన్న ఆయుధాలను 2022లో వ్యక్తిగత రక్షణ కోసం కొనుగోలు చేసినట్లు వెల్లడించాడు. వాటిని తీసుకొని బట్లర్ ప్రాంతం మీదుగా వెళున్న సమయంలో పోలీసులు దాడి చేసి, బలవంతంగా తన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారని నిందితుడు ఆరోపించాడు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై దుండగులు పలుమార్లు హత్యాయత్నానికి పాల్పడ్డారు. గత జులైలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు.


## అంబేద్కర్ 68వ దమ్మ దీక్ష..



**గోదావరిఖని,జనంసాక్షి:** శాంతి..కరుణ..ప్రేమకు చిరునామాగా సామ్రాట్ అశోక విజయదశమి..అంబేద్కర్ 68వ దమ్మ దీక్ష దినోత్సవం సోమవారం పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ భవన్లో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా కో కన్వీనర్ దుబాసి బొందయ్య, బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కళింగ యుద్ధం అనంతరం పరివర్తనం చెందిన అఖండ భారతాన్ని పాలించిన సామ్రాట్ అశోక చక్రవర్తి, తథాగత గౌతమ బుద్ధుడు మహాపరినిర్వనం చెందిన తర్వాత సామ్రాట్ అశోక చక్రవర్తి బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారని సీనియర్ జర్నలిస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు అన్నారు.అంబేద్కర్ 5 లక్షల మందితో నాగపూర్‌లో బౌద్ధ దమ్మ దీక్షను చేపట్టిన రోజన అన్నారు.సామ్రాట్ అశోక చక్రవర్తి విజయదశమి బాబాసాహెబ్ అంబేద్కర్ దమ్మ చక్ర పరివర్తన దినోత్సవం జరుపుకోవడం సంతోషకం"మన్నారు. సామ్రాట్ అశోక చక్రవర్తి, అంబేద్కర్ కలలుగన్న రాజ్యాధికారం కోసం అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలన్నారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంపల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, పెద్దపల్లి జిల్లాకు కన్వీనర్ బొందయ్య సంజీవ్,జిల్లా నాయకులు రాజేశం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలా వేములవాడ అభివృద్ధి

**రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం: దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** యాదాద్రి తరహాలో వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారము ఆమె కుటుంబ సభ్యులతో స్వామివారి దర్శనానికి రావడంతో రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహజాన్, ఆలయ ఈవో, ఆర్డీవో రాజేశ్వర్ ఆమెకు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు.ఆమె తన మనవడి పుట్టు వెంట్రుకలు మొక్కుబడులు చెల్లించుకునేందుకు వేములవాడకు వచ్చారు.ఆమె స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అద్దాల మండపంలో ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం నిర్వహించగా ప్రభుత్వ విప్ స్వామి వారి శేష వస్త్రాలను అందజేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ఉంటుందన్నారు.యాదాద్రి ఆలయ అభివృద్ధి లాగానే వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం ఒక లక్ష్యం పెట్టుకుందన్నారు. యాదాద్రి స్వామి వారికి 63 కిలోల బంగారు తాపడం చేపించడానికి ప్రభుత్వం నుండి ఇప్పటికే జీవో మంజూరు చేశామన్నారు. వేములవాడ శ్రీ రాజేశ్వర స్వామి వారి వద్ద ఉన్న 60 కిలోల బంగారంతో స్వామి వారికి బంగారు తాపడం, 5 వేల కిలోల వెండితో పల్లకి సేవ ఉత్సవ విగ్రహాలు తయారు చేసేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు.ఇప్పటికే రాజన్న ఆలయ అభివృద్ధి విషయంలో భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించాలని గతంలో ఉన్న ఈఓ ను కూడ మార్చమన్నారు.రాజన్న ఆలయాకి వచ్చే భక్తులకు మరింత సేవలు కల్పించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం మంత్రి కుటుంబ సమేతంగా శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆమె వెంట వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### మంత్రి రాక..

- ఆలయఅధికారులు అత్యుత్సాహం
- స్వామివారి నివేదన అరగంట ఆలస్యం

మంత్రి కొండా సురేఖ కుటుంబ సమేతంగా సోమవారము స్వామి వారిని దర్శించుకోవడానికి ఉదయం 11 గంటలకు ఆమె రావాల్సి ఉండగా, మధ్యాహ్నం మూడు గంటలకు ఆలయానికి చేరుకుంది. సోమవారం రోజున స్వామి వారికి మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటల వరకు నివేదన చేయాలి. నివేదన జరుగుతున్న సమయంలో భక్తులకు ఎలాంటి దర్శన సౌకర్యము ఉండదు. ఆలయ అధికారులు దేవాదాయ శాఖ మంత్రి రావడంతో స్వామివారి నివేదనను ఆలస్యం చేసి ఆమె దర్శనానంతరం స్వామి వారికి నివేదన సమర్పించారు.ఆలయ సాంప్రదాయము ప్రకారం స్వామివారికి నివేదన సమర్పించే సమయంలో ఎలాంటి మార్పులు లేకుండా చూడాల్సిన అధికారులే ఆ అమ్మగారి అనుగ్రహం కోసం స్వామివారి నివేదన సమయాన్ని అరగంట పొడిగించి నివేదన చేయడంతో క్యూ లైన్ లో ఉన్న భక్తులు ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



# గ్రంథాలయ చైర్మన్‌గా సత్తు మల్లేశం

**బాధ్యతలు స్వీకరణ**



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి)** ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై అభినందించి, శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, విజయ రమణారావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్. జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్గా సత్తు మల్లేశం సోమవారం గ్రంథాలయంలోని తన ఛాంబర్ లో వేద పండితులు ఆశీర్వాదం ఇవ్వగా పదవి బాధ్యతలు స్వీకరించినారు. అనంతరం పలువురు కాంగ్రెస్ శ్రేణులు సన్మానించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ... నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులు పొన్నం ప్రభాకర్,మంత్రి శ్రీధర్ బాబుకి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణకి, మేడిపల్లి సత్యంకి, విజయరమణారావుకి కృతజ్ఞతలు తెలుపు కుంటున్నానని, నాపై నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రంథాలయ అభివృద్ధికి పాటుప డతానని అన్నారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. సిరాజ్ హుస్సేన్, వంగల విద్యాసాగర్, గంగుల దిలీప్ కుమార్, సిరిపురం లావణ్య నాగప్రసాద్, కామ్రెడ్డి రాంరెడ్డి, సాయిని తిరుపతి, మాదాసు శ్రీనివాస్, రోళ్ళ సతీష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మంద మహేష్, ముద్దసాని రంగన్న, పెద్ది గారి తిరుపతి, బుర్ర హరీష్ గౌడ్, రూపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, మారుతీరావు పాల్గొన్నారు.

## ఎమర్జింగ్ ఆసియా కప్‌కు భారత జట్టు ప్రకటన..

ఒమన్ దేశంలో జరగనున్న ఎమర్జింగ్ ఆసియా కప్‌కు 15 మంది సభ్యులతో కూడిన భారత్-ఎ జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఈ జట్టుకు రైజింగ్ స్టార్, ముంబై ఇండియన్స్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ తిలక్ వర్మ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. అదేవిధంగా జట్టులో యువ సంచలనం అభిషేక్ శర్మ, స్పిన్నర్ రాహుల్ చాహర్‌లకు చోటు దక్కింది. వారితో పాటు ఐపీఎల్‌లో అదరగొట్టిన యువ ఆటగాళ్లు ఆయుష్ బదోని (లక్నో సూపర్ జెయింట్స్), రమన్‌దీప్ సింగ్ (కేకేఆర్), ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (పంజాబ్ కింగ్స్), నేహాల్ వదేరా (ముంబై ఇండియన్స్), అనుజ్ రావత్ (ఆర్సీబీ)లకు చోటు దొరికింది. అండర్-19 వరల్డ్‌కప్-2022లో అదరగొట్టిన ఆల్‌రౌండ ర్ నిశాంత్ సింధుకు జట్టులో అవకాశం లభించింది. ఈ టోర్నీ ఈ నెల 18 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు పోటీపడనున్నాయి. గ్రూప్-ఏలో అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, హాంగ్ కాంగ్, శ్రీలంక ఉన్నాయి. గ్రూప్-బీలో భారత్, ఒమన్, పాకిస్థాన్, యూఏఈ జట్లు ఉన్నాయి. గ్రూప్‌లలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు చేరుతాయి. అక్టోబర్ 25న సెమీస్, అక్టోబర్ 27న ఫైనల్ జరగనుంది.






## భారత్, పాకిస్థాన్ మధ్య కీలక పోరు

ఎమర్జింగ్ ఆసియా కప్ 2024 కోసం ఇండియా ఏ జట్టును భారత క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టుకు తిలక్ వర్మకు నాయకత్వం వహించనున్నాడు. అంతేకాదు ఈ జట్టుతో ఆయనతోపాటు పలువురు యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించారు. ఈసారి ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఒమన్‌లో టోర్నీని అక్టోబర్ 18 నుంచి 27 వరకు నిర్వహిస్తోంది. భారత జట్టు అక్టోబర్ 19 నుంచి తన ఆటను ప్రారంభించనుండగా, అయితే ఆసియా కప్‌లో భారత్ తన తొలి మ్యాచ్‌లోనే పాకిస్థాన్ జట్టుతో తలపడనుంది. ఈ మ్యాచ్ అక్టోబర్ 19న జరగనుంది భారత జట్టు అక్టోబర్ 21న యూఏఈతో రెండో మ్యాచ్ ఆడనుంది. కాగా లీగ్ దశలోని చివరి మ్యాచ్‌ను ఆతిథ్య దేశం ఒమన్‌తో మెన్ ఇన్ బ్లూ ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లన్నీ ఒమన్ క్రికెట్ అకాడమీలో జరుగుతాయి. మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్ అక్టోబర్ 25న జరగనుండగా, రెండో సెమీఫైనల్ మ్యాచ్ కూడా అక్టోబర్ 25న జరుగుతుంది. ఫైనల్ మ్యాచ్ అక్టోబర్ 27న ఆదివారం జరగనుంది. శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్గానిస్థాన్ జట్లు కూడా ఈ టోర్నీలో పాల్గొంటాయి. ఎమర్జింగ్ ఆసియా కప్ 2024 కోసం ఐపీఎల్ 2024లో అద్భుత ప్రదర్శన చేసిన ఆటగాళ్లకు ఎక్కువగా అవకాశం ఇచ్చారు. అభిషేక్ శర్మతో పాటు ఆయుష్ బదోని, ప్రభాసిమ్రన్ వంటి ఆటగాళ్లకు బోర్డు అవకాశం కల్పించింది. బంగ్లాదేశ్‌తో జరిగిన 3 మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో కూడా అభిషేక్‌కు అవకాశం కల్పించారు. కానీ ఈ సిరీస్‌లో పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడలేకపోయాడు. అతనితో పాటు, ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన ఆయుష్ బదోని కూడా ఇండియా ఏ జట్టులో సభ్యులుగా ఉన్నారు.

**ఆసియా కప్ 2024 కోసం భారత జట్టు**

తిలక్ వర్మ (కెప్టెన్), అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, ఆయుష్ బదోని, నిషాంత్ సింధు, రమణదీప్ సింగ్, అనుజ్ రావత్, నెహాల్ వధేరా, అన్షుల్ కాంబోజ్, హృతిక్ షొకీన్, వైభవ్ అరోరా, రసిఖ్ సలామ్, సాయి కిషోర్, రాహుల్ చాహర్,




## లార్డ్స్ హీరోకు విశ్రాంతి

సుదీర్ఘ ఫార్మాట్‌లో రికార్డు స్కోర్ కొట్టిన ఇంగ్లండ్‌కు గుడ్‌న్యూస్. రెండు నెలలకు జట్టుకు దూరమైన కెప్టెన్ బెన్ స్టోక్స్ వచ్చేస్తున్నాడు. తొడ కండరాల గాయం నుంచి కోలుకున్న స్టోక్స్ పాకిస్థాన్‌తో రెండో టెస్టుకు జట్టులోకి వచ్చాడు. అక్టోబర్ 15 నుంచి ముల్తాన్‌లో జరుగబోయే మ్యాచ్‌కు ఇంగ్లండ్ రెండు మార్పులు చేసింది. సీనియర్ పేసర్ క్రిస్ వోక్స్, లార్డ్స్ హీరో గస్ అట్కిన్సన్‌లకు సెలెక్టర్లు విశ్రాంతినిచ్చారు. వోక్స్ స్థానంలో స్టోక్స్ జట్టులోకి రాగా.. అట్కిన్సన్ బదులు మాథ్యూ పాట్స్ తుది జట్టులోకి వచ్చాడు. పాకిస్థాన్ గడ్డపై టెస్టు సిరీస్‌లో బోణీ కొట్టిన ఇంగ్లండ్ రెండ్ మ్యాచ్‌లో విజయంపై కన్నేసింది. అందులో భాగంగానే బలమైన టీమ్‌ను ఎంపిక చేసింది. 'పాక్‌తో రెండు టెస్టు కోసం ఇంగ్లండ్ పురుషుల జట్టు 11 మందిని ఎంపిక చేశాం. పేసర్లు అట్కిన్సన్, వోక్స్‌లకు విశ్రాంతినిచ్చాం. ఇక.. కెప్టెన్ బెన్ స్టోక్స్ నాలుగు టెస్టుల విరామం తర్వాత జట్టులోకి వచ్చాడు. ఆగస్టు నుంచి తొడ కండరాల గాయంతో బాధ పడుతున్న అతడు ఇప్పుడు పూర్తిగా కోలుకున్నాడు. లార్డ్స్‌లో శ్రీలంకపై ఆడిన పేసర్ మాథ్యూ పాట్స్‌ను తీసుకున్నాం' అని ఇంగ్లండ్ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది.




ఓవల్ టెస్టులో శ్రీలంక చేతిలో కంగుతిన్న ఇంగ్లండ్ ముల్తాన్‌లో అదరగొట్టింది. యువకెరటం హ్యారీ బ్రూక్(317), మాజీ కెప్టెన్ జో రూట్(162)లు విధ్వంసక బ్యాటింగ్‌తో పాక్ బౌలర్లకు చుక్కలు చూపించారు. ఈ ఇద్దరి రికార్డు భాగస్వామ్యంలో తొలి ఇన్నింగ్స్‌లో 817 -7 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. అనంతరం జాక్ లీచ్ విజృంభణతో పాకిస్థాన్‌ను ఇన్నింగ్స్ 47 పరుగుల తేడాతో గెలుపొందింది.



## అతడే.. టీమ్ మేనేజ్మెంట్ టార్గెట్

ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టో పేలవ ప్రదర్శన చేసిన పాకిస్థాన్ స్టార్ ఆటగాడు బాబర్ అజామ్‌తో పాటు షహీన్ అఫ్రిది, నసీం షా. సర్ఫరాజ్ అహ్మద్లపై వేటు పడిన విషయం తెలిసిందే. ఇంగ్లాండ్‌తో మిగిలిన రెండు టెస్ట కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ప్రకటించిన జట్టులో వీరికి చోటు దక్కలేదు. దీంతో ఈ నిర్ణయంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ మాజీ ఆటగాడు బాసిత్ అలీ మాట్లాడాడు. మేనేజ్మెంట్ అసలు టార్గెట్ షహీన్ అఫ్రిది అని ఆరోపించాడు. 'ముల్తాన్ పిచ్ బ్యాటింగ్‌కి అనుకూలంగా ఉండేలా వారికి నచ్చినట్టు ఏర్పాటు చేశారు. బాబర్ ఫామ్లో లేడు కాబట్టి అలాంటి పిచ్లో కూడా ఔట్ అయ్యాడు.. అది అతడి దురదృష్టం. కానీ ప్రతిసారి మేనేజ్మెంట్ టార్గెట్ చేసేది మాత్రం షహీన్ అఫ్రిదినే. అయితే ఈ సందర్భంగా షహీనికి ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. ఎవరు స్నేహితులో, ఎవరు శత్రువులో గుర్తించాలి. నవ్వుతూ మాట్లాడే వాళ్లందరూ మనవాళ్లు అవ్వరు' అంటూ చెప్పుకొచ్చాడు బాసిత్, బాబర్ అజామ్, షాహీన్ అఫ్రిది, నసీం షా.. ఈ ముగ్గురూ జట్టులోనే ఉండాలన్నాడు. 'బాబర్ అజామ్ అభిమానులు ఇప్పుడు ఏం చేస్తారో చూస్తాను. మీరు ఇప్పుడు బయటికి వచ్చి వారికి మద్దతుగా నిలవండి. మేనేజ్మెంట్ తప్పు చేసింది.. దాని గురించి ప్రశ్నించండి. దేశవాళీ మ్యాచ్లు లేనప్పుడు ఆ ముగ్గురికి విశ్రాంతి ఇవ్వడంలో అర్థం లేదు' అంటూ పిలుపునిచ్చాడు. మరోవైపు.. జట్టు నుంచి తొలిగించిన తర్వాత షహీన్ అఫ్రిది ఎక్స్ వేదికగా స్పందించాడు. రెండో టెస్ట్ ఆడనున్న పాకిస్థాన్ జట్టుకి శుభాకాంక్షలు తెలిపాడు. 'పాకిస్థాన్ జట్టుకి శుభాకాంక్షలు. మీరు బాగా ఆడాలని ఆకాంక్షిస్తున్నా. ఈ మ్యాచ్ కోసం మేమంతా ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాం' అంటూ రాసుకొచ్చాడు. ఇదిలా ఉండగా, పాక్-ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్ట్ మంగళవారం (అక్టోబర్ 15న) ముల్తాన్ వేదికగా జరగనుంది.

## వాళ్ల వల్లే ఓడాం

మహిళల టీ20 వరల్డ్ కప్‌లో సెమీ ఫైనల్ అవకాశాల్ని భారత జట్టు సంక్లిష్టం చేసుకుంది. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా తో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో టీమిండి యా ఆఖరి దాకా పోరాడి ఓడింది. భారీ ఛేదనలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అర్ధ శతకంతో వీరోచిత ప్రదర్శ న చేసినా ఆసీస్‌ను విజయం తప్పింది. అయితే.. బౌలర్లు గొప్పగా రాణించిన చోట బ్యాటర్లు విఫలమవ్వడంతో భారత జట్టు పెద్ద మూల్యమే చెల్లించుకుంది. మ్యాచ్ అనంత రం కెప్టెన్ కౌర్ మీడియాతో మాట్లాడుతూ జట్టు ఓటమికి కారణాలను వెల్లడించింది. ఆస్ట్రేలియా పై 9 పరుగుల తేడాతో భారత జట్టు ఓటమిని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. గెలవాల్సిన మ్యాచ్‌లో ఓపెనర్లు స్వల్ప స్కోర్‌కే వికెట్ పారేసుకున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సైతం టీమిండియా పరాజయానికి ఓపెనర్ల వైఫల్యమూ ఓ కారణమని చెప్పేసింది. 'ఆస్ట్రేలియా జట్టులో ప్రతి ఒక్కరు విజయానికి కృషి చేస్తారు. ఆ జట్టు ఏ ఒక్కరు లేదా ఇద్దరిమీద ఆధారపడదు. బౌలింగ్‌లో మేము వ్యూహాలు పక్కాగా అమలు చేశాం. మ్యాచ్‌లో మేము పోటీలోనే ఉన్నాం. అయితే.. ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేశారు. పరుగులు అస్సలు ఇవ్వలేదు. దాంతో.. మాకు చాలా కష్టమైంది. ఎంతైనా ఆస్ట్రేలియా చాలా అనుభవం గల జట్టు'అని కౌర్ తెలిపింది.



## కోహ్లిలో ఆ పరుగుల దాహం ఎప్పుడూ ఉంటుంది

### మద్దతుగా నిలిచిన గంభీర్

బంగ్లాతో టెస్టు సిరీస్‌లో టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి పెద్దగా రాణించలేదు. అయితే., న్యూజిలాండ్ టెస్టు సిరీస్ లో అతడు తిరిగి పుంజుకుంటాడని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆశాభావం వ్యక్తంచేశాడు. త్వరలో కివీస్, ఆసీస్ తో జరిగే సిరీస్ ల్లో విరాట్ కోహ్లి తిరిగి ఫామ్లోకి వస్తాడని గంభీర్ పేర్కొన్నాడు. "కోహ్లి పట్ల నా ఆలోచనలు ఎంతో స్పష్టంగా ఉన్నాయి. అతడు ప్రపంచస్థాయి క్రికెటర్. సుదీర్ఘకాలం గొప్పగా రాణించిన ఆటగాడు. అరగేంట్రం చేసినప్పుడు ఉన్న పరుగుల దాహం అతడిలో ఇప్పటికీ ఉంది. శ్రీలంకతో మ్యాచ్లో అరగేంట్రం చేసినప్పుడు అతడితో కలిసి బ్యాటింగ్ చేయడం నాకు గుర్తింది. అతడిలో పరుగుల దాహం ఎప్పటికీ ఉంటుంది. వచ్చే సిరీస్ ల్లో అతడు భారీగా పరుగులు సాధించాలనే ఆకలితో ఉంటాడు" అని గంభీర్ పేర్కొన్నాడు. కోహ్లి ఈ ఏడాదిలో మూడు టెస్టులు ఆడాడు. 50o స్కోర్లను సాధించలేకపోయాడు. దీంతో అతడి ఫామ్ పై విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అతడికి మద్దతుగా గంభీర్ నిలిచాడు. ఈ నెల 16 నుంచి న్యూజిలాండ్లో భారత్ మూడు టెస్టులు ఆడనుంది. తొలి టెస్టు బెంగళూరులో జరగనుంది. ఆ తర్వాత నవంబర్లో భారత్-ఆస్ట్రేలియాల మధ్య బోర్డర్- గావస్కర్ ట్రోఫీ ప్రారంభం. కానుంది. గంభీరు జైషా శుభాకాంక్షలు.. టీమ్ ఇండియా హెడ్ కోచ్ గౌతంగంభీర్ పుట్టిన రోజు నేడు. ఈ సందర్భంగా బీసీసీఐ కార్యదర్శి జైషా అతడికి శుభాకాంక్షలు తెలిపారు. 'మా ప్రధాన కోచ్కు పుట్టిన రోజు శుభాకాంక్షలు. భారత క్రికెట్ భవిష్యత్తు రూపొందించే మరో సంవత్సరం ఇక్కడ ఉంది. మీకు ఎల్లప్పుడూ విజయాలు తోడుండాలని కోరుకుంటున్నాను" అని జైషా ఎక్స్లో పోస్టు చేశారు.




## సాయి బాబాకు నివాళులు : సిపిఐ

**ఎల్‌బి నగర్ అక్టోబర్ 14 (జనం సాక్షి) :** రాజ్యం హత్యకు ప్రపంచ విప్లవ మానవుడు, సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా ఉద్యమకారుడు, కవి, మేధావి కామ్రేడ్ జి.ఎన్ సాయిబాబా ఆకస్మికంగా మృతి చాలా బాధాకరం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు వారి మృతికి సంతాపం తెలియజేస్తూ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న.. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ .టీ నర్సింహ్మా, వీఎస్ బోస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, హైదరాబాద్ నగర కార్యదర్శి ఛాయాదేవి, తదితరులు జోహార్లు అర్పించినారు.





## సేల్ చేసిన సీలింగ్ సంగతేంటి?

- అధికారులు స్వాధీనం చేసుకున్న భూమి ఎక్కడ..?
- ఎవరి మెప్పు కోసం తప్పుడు ప్రకటనలు
- అంతా జగన్మాయ


**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి) :**

*ప్రభుత్వ భూముల కబ్జా.. సీలింగ్ భూమిని చెర.. కోట్ల రూపాయల్లో అక్రమార్జన.. నాటి అధికార పార్టీతో సత్సంబంధాలు.. మాజీ మంత్రితో చెట్టాపట్టాల్.. ఇదీ శ్రీనిధి గ్రూప్ యజమాని ఖమ్మం జిల్లాలో చేసిన అరాచకం.. ఆయన ఎంతగా బరితెగించాడంటే గత ఎన్నికల్లో ఆ మంత్రి గెలుపు కోసం తనతో పాటు, శ్రీనిధి గ్రూప్ లో పని చేసే ఉద్యోగులతోనూ ప్రచారం చేసే స్థాయికి తెగించాడు.. ఇలా ఎందుకు చేశాడో రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలియంది కాదు.. ప్రభుత్వ ముఖ్య నేత నా మాట వింటాడు.. ఇక నన్ను ఎవరు ఏం చేస్తారులే అనుకున్నాడు.. తను అనుకున్నది అనుకున్నట్లు చేశాడు.. ప్రభుత్వ అధికారులను సైతం ఏ మార్చి తప్పుడు ప్రకటనలు ఇప్పించే స్థాయికి దిగజారాడు.. యజమాని జగన్మాయపై "జనంసాక్షి" అందిస్తున్న ప్రత్యేక కథనం..*

రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో శ్రీనిధి పేరుతో భారీ స్థాయిలో ఒక వెంచర్ను ఏర్పాటు చేశారు. ఈ వెంచర్లో ప్లాట్లను యాజమాన్యం అమ్మకాలు జరిపి కోట్లు గడించింది. పూర్తిస్థాయి అనుమతులు లేకుండా ప్రజలను ఏమార్చి ప్లాట్లను విక్రయించడం గమనార్హం. అయితే 351 సర్వే నెంబర్ లో ప్రభుత్వ సీలింగ్ భూమిని కబ్జా చేయడం కోసమెరుపు. గతంలో ప్రభుత్వ అధికారులు సీలింగ్ భూమి ఉంది అని గుర్తించి మార్కింగ్ సైతం చేశారు. ఆ తర్వాత వెంచర్ యాజమాన్యం న్యాయస్థానాన్ని ఆశ్రయించి స్టేటస్కో తెచ్చుకున్నారు. దాని కాలపరిమితి ముగిసినప్పటికీ రెవెన్యూ అధికారులు ఆ వైపుగా కన్నీటి చూడలేదు. ఈ తతంగం వెనుక లక్షల రూపాయలు చేతులు మారినట్లు తెలిసింది.

**సీలింగ్ భూమిలో ప్లాట్లు కొన్న యజమానుల పరిస్థితి ఏమిటి?**

శ్రీనిధి వెంచర్‌లో సుమారు 7 ఎకరాల సీలింగ్ భూమిని ఆక్రమించి యాజమాన్యం ప్లాట్లు చేసింది. అడ్డుకునేవారు లేకపోవడంతో యదేచ్ఛగా ఆ ప్లాట్లను అమాయకులైన ప్రజలకు కట్టబెట్టారు. వీరి నుండి కోట్ల రూపాయలు దర్జాగా తమ జేబులు నింపుకున్న యాజమాన్యం ప్రజలకు ప్రభుత్వ భూమిలో చేసిన ప్లాట్లను నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసి చేతులు దులుపుకుంది. భవిష్యత్తులో ప్రస్తుత ప్రభుత్వం ఆ సీలింగ్ భూమిని కచ్చితంగా స్వాధీనం చేసుకుంటుంది. ఇప్పటికే అధికారులు ఆ భూమికి మార్కింగ్ చేసి మరీ పెట్టారు. ఇదే జరిగితే లక్షల రూపాయలు వెచ్చించి ఆ ప్లాట్లను కొనుగోలు చేసిన యజమానులు పరిస్థితి ఏమిటనే ప్రశ్న తలెత్తుతోంది. నేటి రేవంత్ ప్రభుత్వం హైడ్రా పేరుతో ప్రభుత్వ భూములు, స్థలాలు, చెరువులు ఇలా ఒకటి ఏమిటి కబ్జాకు గురైన ప్రభుత్వ ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకుంటుంది. ఖమ్మంలోనూ ఆ పరిస్థితి వచ్చే అవకాశం ఉంది. అదే జరిగితే లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన ప్లాట్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే ఆ సామాన్యులు పడే బాధను, కలిగే ఆర్థిక నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారో తెలియని దుస్థితి నెలకొంది. ప్రభుత్వాన్ని, ప్రజలను మోసం చేసి విక్రయించిన ప్లాట్లతో కోట్లు గడించిన శ్రీనిధి యాజమాన్యం జల్సాలు చేస్తూ, సమాజంలో గొప్ప పలుకుబడిని తెచ్చుకుంటే, వారి వల్ల మోసపోయిన ప్రజలు మాత్రం ఆత్మహత్య చేసుకునే పరిస్థితిని వీరు తీసుకొచ్చారు. దీనిపై ప్రస్తుతం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టి సారించి ఈ వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన వందలాది కుటుంబాలకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## క్షేత్రస్థాయిలో ప్రజానీకానికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి

### మేడ్చల్-మల్కాజిగిరి ఆరోగ్య కేంద్రాలలో కేంద్ర ఆరోగ్య బృందం సందర్శన



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** చిన్న పొరపాట్లను సవరించుకొని క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య సేవలను మెరుగు పరుచుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజానీకానికి మంచి ఆరోగ్య సేవలు అందించాలని కేంద్ర ఆరోగ్య బృందం సభ్యులు సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన పర్యవేక్షక బృందం సోమవారం మేడ్చల్ జిల్లా లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కుషాయిగూడను సందర్శించారు. ముఖ్యంగా పుట్టిన వెంటనే ఇచ్చే టీకాల నిర్వహణను సమీక్షించింది, టీకాలు తక్షణం అందుతున్నాయా, హెఎంఐఎస్, యూ విన్ వ్యవస్థలలో సరిగ్గా నమోదు అవుతున్నాయా, అనే అంశాలను పరిశీలించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల, ఆరోగ్య సూచికలను సమీక్షించడానికి కేంద్ర బృందం జిల్లా ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి కేంద్ర బృందానికి తో సమీక్షలో పాల్గొన్నారు. ఈ పరిశీలనలో ప్రధానంగా వ్యాక్సిన్ లాజిస్టిక్స్, పుట్టిన వెంటనే ఇచ్చే టీకాల ప్రక్రియ, ఎఈ ఎఫ్ ఐ /అనాఫైలాక్సిస్ కిట్‌ల వంటి కీలక వనరుల లభ్యతపై దృష్టి సారించారు. పర్యవేక్షక బృందం, పుట్టిన వెంటనే ఇచ్చే టీకాల నిర్వహణను సమీక్షించింది, టీకాలు తక్షణం అందుతున్నాయా, హె ఎం ఐ ఎస్, యూ విన్ వ్యవస్థలలో సరిగ్గా నమోదు అవుతున్నాయా, అనే అంశాలను పరిశీలించారు. తల్లులతో చర్చలు జరిపి, ఎంసీపీ కార్డుల ద్వారా టీకా ప్రగతిని ట్రాక్ చేయడం ఎలా జరుగుతోంది అన్నదానిపై పరిశీలన జరిగింది. పుట్టిన వెంటనే టీకాలు ఎందుకు ఇవ్వలేకపోయారు అనే కారణాలను కూడా విశ్లేషించారు. ఈ పరిశీలనలో ఉపజిల్లా వైద్య ఆరోగ్య అధికారిలు డా.సత్యవతి, డా.శోభ, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

### జీహెచ్ఎంసీలో అమలు చేస్తున్న

## బెస్ట్ ప్రాక్టీసెస్ భేష్


**- ఒడిస్సా ట్రైనీ ఐఏఎస్‌ల బృందం**



**హైదరాబాద్ సిటీ, అక్టోబర్ 14(జనంసాక్షి):** ఒడిస్సా 2023 బ్యాచ్ కు చెందిన ప్రొబెషనరీ ఐఏఎస్ అధికారుల బృందం జిహెచ్ఎంసి లో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం నిమిత్తం సోమవారం నగరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి జీహెచ్ఎంసీలో ట్యాక్స్, ఫైనాన్స్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వంటి కీలక విభాగాల్లో జీహెచ్ఎంసీ తీసుకుంటున్న చర్యలను, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం, ప్రజలకు అందిస్తున్న ఆధునిక సేవలు, సాంకేతికతపై అధ్యయనం చేశారు. జీహెచ్ఎంసీ ఆయా విభాగాల ఉన్నతాధికారులు ఐఏఎస్ ల బృందంతో కమాండ్ కంట్రోల్ రూం సమావేశమై పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన, జీహెచ్ఎంసీ ఆదాయ వనరులు సమకూర్చుకుంటున్న చర్యల గురించి, పర్యావరణ సుస్థిరత కోసం తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఐఏఎస్‌లు అడిగిన పలు ప్రశ్నలకు జీహెచ్ఎంసీ అధికారులు ఆయా అంశాలపై వివరించారు. ఈ సందర్శనలో అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్, శానిటేషన్ జాయింట్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రొబెషనరీ ఐఏఎస్ లు ఆశ్నీ ఏఎల్, కస్తూరి పాండ, తేజస్విని బేహేరా, దుద్వాల్ అభిషేక్ దిలీప్, ప్రణీత దాష్, ప్రేక్ష అగర్వాల్, సి సరవనన్, ఎంసిహెచ్ఆర్ డి ఫ్యాకల్టీ శ్రీనివాసరావు, జీహెచ్ఎంసీ అధికారులు ,సాలిడ్ వేస్ట్ ఎస్ఈ కోటేశ్వర్ రావు, జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, చీఫ్ పి ఆర్ ఓ మహమ్మద్ ముర్తుజా అలీ, ఓఎస్డిలు అనురాధ, ఏ విరాజ్ కుమార్ పాల్గొన్నారు.

## పందెం వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలి

**రాజేంద్రనగర్, అక్టోబర్14(జనంసాక్షి) :** పందెన్ వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని సోమవారం సిటిజన్స్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో కమిషనర్ ప్రదీప్ కుమార్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వర్షాకాలంలో బ్రిడ్జ్ ద్వారా నీటి ప్రవాహం నివాసుల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారిందని, ముఖ్యంగా వెంకటేశ్వర కాలనీ స్పెక్ట్రమ్ విల్లాస్ నుండి నివాసితులు ఉన్నత స్థాయి బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి కాకపోవడం వలన ఈ పరిస్థితులు నెలకొన్నవని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారని మున్సిపల్ కౌన్సిల్‌లో పందెం వాగు బ్రిడ్జి నిర్మాణం ఆమోదించిన అనంతరం కూడా పనులు జరగడం లేదని, సిటిజన్స్ కౌన్సిల్, స్పెక్ట్రమ్ విల్లాస్ వద్ద బ్రిడ్జ్ నిర్మాణం పనులు ప్రారంభించి వేగవంతం చేయాలని కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి షైక్ ఆరిఫ్ మోహమ్మద్, జాయింట్ కార్యదర్శి బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, స్థానిక నివాసులు నరసింహులు, సందీప్ చావ్వ, తెల్ల జస్వంత్ రాజా ఉన్నారు.



జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
15 అక్టోబర్ 2024

# డెంగ్యూ జ్వరంతో ఏఎస్ఐ మృతి



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ( జనం సాక్షి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న గులాం మసూద్ అహ్మద్ సోమవారం డెంగ్యూ జ్వరంతో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతూ మంచిర్యాల్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం వేకువ జామున మృతి చెందారు. దీంతో కుటుంబీకులు మసూద్ అహ్మద్ మృత దేహాన్ని కాగజ్ నగర్ పట్టణంలోని ఇర్ఫాన్ నగర్ కాలనీలో నివాసముంటున్న మసూద్ అహ్మద్ నివాసానికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న కాగజ్ నగర్ డిఎస్పి రామానుజన్, కాగజ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాసరావు ఇతర పోలీస్ ఉద్యోగులు మసూద్ అహద్ మృతదేహానికి నివాళులు అర్పించారు. కాగా మసూద్ అహ్మద్ గత కొన్ని నెలల క్రితం హెడ్ కానిస్టేబుల్ నుండి ఏ. ఎస్.ఐ గా పదోన్నతి పొందారు.

# దుర్గాదేవి ఊరేగింపు ఉత్సవాల్లో ఘర్షణ

- యువకుడు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం పై దాడి
- జ్యూస్ సెంటర్ సామాగ్రి ధ్వంసం
- 14 మందిపై కేసులు నమోదు
- ఘటన స్థలాన్ని సందర్శించిన ఎస్.పీ శ్రీనివాసరావు



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ దుర్గాదేవి అమ్మవారి ఊరేగింపు సందర్భంగా కాగజ్ నగర్ పట్టణంలో ఆదివారం రాత్రి రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఊరేగింపు సందర్భంగా ఒక వర్గానికి చెందిన యువకుడు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం తో మరో వర్గానికి చెందిన నిర్వాహకులు యువకుడిని చితకబాదారు. అంతటితో ఆగకుండా అతనికి సంబంధించిన జ్యూస్ సెంటర్ పై దాడి చేసి సామాగ్రిని గ్రామసం చేశారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ప్రారంభమైన దుర్గాదేవి సంబరాలు అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత కూడా ఉదయం 2 గంటల వరకు కొనసాగడం ఒకంత పట్టణ ప్రజలకు ఇబ్బంది కలిగించే అంశంగా పలువురు భావిస్తున్నారు. భక్తి పేరిట రాత్రంతా పెద్దపెద్ద డిజె సౌండ్లు పెట్టుకొని ఊరేగింపులు నిర్వహించడం, ఇది జీర్ణించుకోలేని మరో వర్గంఈ విధంగా ఘర్షణలకు కారకులు కావడం పట్ల సమాజంలో అశాంతి, అగ్గి రాసుకుంటుంది. పోలీసు అధికారులు అర్ధరాత్రి దాటేవరకు ఉత్సవాలు కొనసాగించడంపై ప్రజల్లో అసహనం వ్యక్తం అవుతుంది. గత నెల క్రితం జైనూరు మండలంలో ఆదివాసి గిరిజన మహిళపై ఒక వర్గాన్ని చెందిన వ్యక్తులు సభ్య సమాజం తలదించుకునే విధంగా మహిళపై అఘాయిత్యానికి పాల్పడడాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సున్నితమైన అంశాల ( పండగలు, ఉత్సవాలు, ర్యాలీలు) పట్ల పోలీసు అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ కొన్నిసార్లు ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరంగా, పోలీస్ అధికారుల పనితీరుపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. చిన్నచిన్న తప్పిదాలు పెద్దపెద్ద ముప్పుకు, అశాంతికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అంశాలుగా పలువురు మేధావులు పరిగణిస్తున్నారు. జిల్లాలో జైనూర్ తర్వాత కాగజ్ నగర్ పట్టణం సున్నితమైన ప్రాంతం కావడం, మనోభావాలకు సంబంధించి ఏ చిన్న అలజడి మొదలైన సమాజంలో అశాంతి రాజుకుంటుంది. గత 2 సంవత్సరాల క్రితం కాగజ్ నగర్ పట్టణంలో ఒక పర్యాయం రెండు వర్గాల మధ్య ఒక చిన్నపాటి గొడవ ఉద్రిక్తతలకు దారి తీసింది. గత నెల 30 వ తేదీన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు దుర్గాదేవి ఉత్సవాలపై ప్రకటన జారీ చేశారు. అక్టోబర్ 1 వ తేదీ నుండి 31 వరకు జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు. ప్రజలు సభలు, సమావేశాలు, ఊరేగింపుల సందర్భంగా పోలీస్ ఉన్నత అధికారుల అనుమతి పొంది, తదనగుణంగా సమయపాలన ప్రకారం కార్యక్రమాలు ముగించుకోవాల్సి ఉంటుంది. కానీ ఏ వర్గానికి చెందిన వారైనా ఇష్టానుసారం సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించుకోవడం జరుగుతుంది. దీంతో కార్యక్రమాలు దారి తప్పి సమాజంలో ఘర్షణలు, గొడవలకు దారి తీస్తుంది. దుర్గాదేవి ఘర్షణలకు పాల్పడిన 14 మందిని గుర్తించి కేసు నమోదు చేసినట్లు కాగజ్ నగర్ డి.ఎస్.పి రామానుజన్ తెలిపారు. ఇప్పటికైనా జిల్లా పోలీస్ అధికారులు, స్థానిక పోలీస్ అధికారులు శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా, కఠినంగా వ్యవహరిస్తే తప్ప ఇలాంటి ఘర్షణలు , గొడవలు పునరావృతం కాకుండా ఉండవు.

# బొగ్గు శాఖ మంత్రిని కలిసిన రిటైర్డ్ కార్మికులు!

(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి)



బొగ్గు గనుల శాఖ కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ని వరంగల్ లొ కలిసి, సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సంబందిం చిన సమస్యల మీద మెమోరాండం ఇచ్చి, వివరంగా మన బాధలు వివరించారు. పెన్షన్ పెరుగుదల 27 సంవత్సరాలనుండి జరగడం లేదని మరియు బాట్ లొ తీసుకొనే నిర్ణయాలు అమలులో చేయడం లేదని, పెన్షన్ పెంచాలని, రిటైర్డ్ బొగ్గు గాని కార్మికులకు ఫ్రీ (ఉచిత )వైద్య సౌకర్యం కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించాలని, తెల్ల రేషన్ కార్డు కు అర్హత కల్పించేలాగ రాష్ట్రప్రభుత్వం తో చెప్పాలని, ఎం/స్ ఒఎన్జీసీలో అమలులో ఉన్న నగదు చెల్లించే పథకంను సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు ప్రవేశ పెట్టాలని.లాభలలో వాటా సింగరేణి రిటైర్డ్ కార్మికులకు కూడా చెల్లించాలని కోరారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దిగిపోయే రోజున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు చెల్లించే పెన్షన్ కాదు ఈ సిఎంపీఎఫ్ పెన్షన్ అని సింగరేణి సర్టిఫికెట్ జారీ చేయించాలని వారు కోరారు.

## ఇంటింటి సర్వేలో ముస్లిం మైనార్టీలనూ చేర్చాలి

- జీవో నంబర్ 18 ను సవరించాలి
- మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా!

(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి)



రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వేలో భాగంగా చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వేలో ముస్లిం మైనార్టీ వర్గాలను కూడా చేర్చాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం నాడు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీల కన్న ముస్లిం మైనారిటీల స్థితిగతులు అధ్వాన్నంగా ఉన్నాయని గతంలో పలు సర్వేలు పేర్కొన్నడం జరిగిందనీ, ఈ సర్వేలన్నీ కేంద్రం లోని గత కాంగ్రెస్ హాయంలోనే ఏర్పాటు చేయబడినవే అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి యస్సీ, యస్టీ, బీసీ లకు చేపడుతున్న ఇంటింటి సర్వే లో ముస్లిం మైనారిటీ లను కూడా జత చేసినట్లైతే ముస్లిం మైనారిటీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితుల సమగ్ర నివేదిక ఆధారంగా ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పాటుపడే అవకాశం ఉంటుందని కావున, ఈ నెల 10వ తేదీన జారీ చేయబడ్డ ఇంటింటి సర్వే జీవో నంబర్ 18 ను సవరించి ఈ సర్వేలో ముస్లిం మైనారిటీ వర్గాలను కూడా జత చేయాలని కోరారు.

## ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** తెలంగాణ పాఠశాల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 17వ తేదీ వరకు జోగులాంబ గద్వాలలో జరగనున్న అండర్ -14 బాలుర క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలకు స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పి.కేదార్ నాథ్ ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంతరావు తెలిపారు. ఈ నెల 4వ తేదీన సిరిసిల్ల జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కేదార్ నాథ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి ని పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, రమణ, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవాని, సరిత, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, మహేష్, రాజేష్ లు పాల్గొన్నారు.

# విగ్రహం ధ్వంసంపై కుమ్మరిగూడలో ఉద్రిక్తత

- ఆలయాన్ని సిపితో కలసి సందర్శించిన కిషన్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబరు 14 (జనంసాక్షి) :** సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్ సమీపంలోని కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహం ధ్వంసమైంది. దీంతో స్థానికంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసమైందని ఉదాయన్నే తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళన చేపట్టారు. దోషులను వెంటనే పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని ప్రభుత్వం కఠినంగా ఉండాలని చెబుతున్నారు. సికింద్రాబాద్ మోండా మార్కెట్ సమీపంలోని కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయం అమ్మవారి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ విషయం తెలియడంతో ఆలయం వద్దకు పెద్ద సంఖ్యలో స్థానికులు చేరుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలయం వద్దకు చేరుకున్నారు. సీపీ సీవీ ఆనంద్‌తో కలిసి గుడి లోపలికి వెళ్లి పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మరోవైపు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణెశ్ ఘటనాస్థలికి చేరుకుని స్థానికులతో మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటికే ఒకర్ని అరెస్టు చేశారు. సికింద్రాబాద్‌లో ఈ మధ్య కాలంలో ఆలయాల్లో విగ్రహాలు తరచూ దుండగులు ధ్వంసం చేస్తున్నారు. ఇలాంటి కేసులు ఈ మధ్య కాలంలోన రెండు నమోదు అయ్యాయి. రెండు రోజుల క్రితం ఓ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు విరగొట్టారు. ఆదివారం రాత్రి మరో విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ విగ్రహం ధ్వంసం కేసులో ఓ వ్యక్తిని స్థానికులు పట్టుకున్నారు. ఆ ప్రాంతంలో అనుమాస్పదం గా తిరుగుతున్న వ్యక్తికి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. మరికొందుర పరారైనట్టు స్థానికులు చెబుతున్నారు స్థానికులు చెప్పిన ఆనవాళ్ల ప్రకారం పరారైన వ్యక్తుల కోసం గాలిస్తున్నారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌ను కూడా పరిశీలిస్తున్నారు. విగ్రహం ధ్వంసమైన ఘటనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. గుడిలోపలికి వెళ్లి వివరాలపై ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని దేవాలయాల్లో సీసీ కెమెరాలు పెట్టాలని అన్నారు.

## హ్యాండ్ బాల్, నెట్‌బాల్ లలో రాష్ట్రస్థాయికి ఆల్ఫోర్స్ కళాశాల క్రీడాకారులు



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** క్రీడల ద్వారా విద్యార్థులకు చాలా మేలు చేస్తుందని వారిని వివిధ రంగాలలో అగ్రగామిగా కొనసాగినందుకు చేయూతనిస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో ప్రత్యక్షంగా ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొంది చదువులో రాణించి లక్ష్యాలను సాధించాలని కోరారు. అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయలచే కళాశాలలో విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తూ.. వివిధ స్థాయిలలో నిర్వహింపబడి పోటీలకు ఎంపిక చేస్తున్నామని తెలిపారు. కళాశాల స్థాయిలో అత్యుత్తమంగా ప్రవేశించిన విద్యార్థులు ఇటీవల కాలంలో ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ కొత్తపల్లిలో నిర్వహించబడిన అండర్ 19 జూనియర్ కళాశాల జిల్లాస్థాయి పోటీలలో కళాశాల చెందిన విద్యార్థినులు నెట్ బాల్ లో జి.ఎలిన జోన్న షారూన్ , ఎం రక్షిత హ్యాండ్ బాల్ లో జి.ఎలిన జోన్న షారూన్ ఎంపికయ్యారని హర్షం వ్యక్తం చేశారు.

# సీనియర్ జర్నలిస్టులపై దాడి దుర్మార్గం

- సిఎం సెక్యూరిటీ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిన్న నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ అత్యుత్సాహం ప్రదర్శించి రచయిత, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరిపై రేవంత్ రెడ్డి సెక్యూరిటీ సిబ్బంది దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అలయ్ బలయ్ కార్యక్రమంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరిపై రేవంత్ రెడ్డి సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. పోలీసుల అనుచిత ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ స్వయంగా ఫోన్ చేస్తే వెళ్లాం.. రేవంత్ రెడ్డి వస్తున్నాడని అతని సెక్యూరిటీ నా గొంతు నొక్కి తోసేశారు, నా మిత్రుడు యాదగిరి కాలి పైన తొక్కితే నెత్తురు వచ్చిందని మాడభూషి శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. సెక్యూరిటీ అంటే చంపడమా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తూ ఉంటే చుట్టూ ఉన్నవాళ్లు పోలీసులా? లేక ప్రైవేట్ సైన్యమా? సీఎం కోసం అక్కడ ఉన్న ప్రతి వాడిని చంపేయాలా? అని ప్రశ్నించారు. అదృష్టవశాత్తు చావు నుంచి తప్పించుకుని, బయటపడ్డాం. సీఎం గారూ! వేదిక వద్దకు వచ్చే ముందు జనాన్ని చంపేయకండి. మీ అలయ్ బలాయ్ లేకపోతే మానేయండి.. సామాన్యుల్ని చంపకండి బండారు దత్తాత్రేయ గారూ అంటూ శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# అకాల వర్షంతో తడిసిన సోయా పంట



**భైంసా అక్టోబర్ 14 (జనంసాక్షి) :** అకాల వర్షం రైతులు మార్కెట్కు తీసుకొచ్చిన సోయా పంటల్ని తడిపేసింది.సోమవారం కురిసిన అకాల వర్షంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.సోయా కోత పూర్తి అయి పంటను మార్కెట్ యార్డ్ లోకి తీసుకొచ్చిన రైతులు అకాల వర్షంతో పంట తడిసి ముద్దయింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులు పంట అమ్మి డబ్బులు చేతికొస్తది అనుకున్న చివరి క్షణంలో వర్షం నష్టం చేకూర్చిందని వాపోతున్నారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కేసు

**బెల్లంపల్లి, అక్టోబర్ 14, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామంలో కులం పేరుతో దుషించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే ప్రసాద్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి గ్రామానికి చెందిన పొన్నాల వెంకటస్వామి ఈత కల్లు తాగి వస్తుండగా మధ్యలో చింత చెట్టు దగ్గర వాంతి చేసుకున్నాను. అదే సమయంలో అదే గ్రామానికి చెందిన వేల్పుల రాజం అనే వ్యక్తి కులం పేరుతో దుషిస్తూ బండ బూతులు తిట్టాడని ఇదేం న్యాయం అని కుటుంబ సభ్యులను, కుల పెద్దలను తీసుకొని వెళ్లి అడిగిపించగా వారిని సైతం వేల్పుల రాజం మరియు వేల్పుల సతీష్ మళ్ళీ దుషించారని వేల్పుల రాజం పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# అప్పుడే ఎండ.. వెంటనే వాన

## ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వైవిధ్య వాతావరణం

- గ్లోబల్ వార్మింగ్, క్యుములోనింబస్ మేఘాల ప్రభావం
- అడపాదడపా తప్పని కరెంట్ కోతలు



**హైదరాబాద్, అక్టోబరు 14 (జనంసాక్షి) :** అక్టోబర్ నెలలో సాధారణంగా చలి ఉండాలి. కానీ ఇప్పుడు భిన్నమైన వాతావరణంతో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. ఉక్కపోతులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉదయం ఎండలు దంచేస్తుంటే.. సాయంత్రం అడపాదడపా వర్షం కురుస్తుంది. ఆ వెంటనే చలి తీవ్రత ఉంటుంది. ఇక రాత్రి ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా విరుద్ధమైన వాతావరణంతో ప్రజలు సతమతమవుతున్నారు. ఇలాంటి వాతావరణం గతంలో ఎన్నడూ చూడలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఉదయం 7 నుంచే సూర్యుడు తన ప్రతాపం చూపుతున్నాడు. సాయంత్రం 5 వరకు ఎండ తీవ్రత ఉంటున్నది. ఎండ తీవ్రతతోపాటు ఉకపోత అధికంగా ఉంటుంది. ఈ వేడికి వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా.. ఇలాంటి వాతావరణం గత వారం రోజులుగా ఉంటున్నది. 20 నిమిషాలు బయట తిరిగితేనే.. త్వరగా డీహైడ్రేషన్‌కు గురై.. తొందరగా అలిసిపోతున్నారు. పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లో ఈ పరిస్థితులు అధికంగా ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి.ఈ వేడి కారణంగా తాము పని చేసుకోలేకపోతున్నట్టు రైతులు వాపోతున్నారు. పంటలు చేతికొచ్చే సమయం కావడంతో ఇబ్బంది పడుతున్నారు. రాత్రంతా ఫ్యాన్లు, ఏసీలు తిరుగుతున్నా ఉకపోత నుంచి ఉపశమనం లభించడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్లోబల్ వార్మింగ్‌కు తోడు క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఈ వైవిధ్యమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు అంటున్నారు. దీనికితోడు కరెంట్ కోతలు పెరిగాయి. గతంతో పోలిస్తే కరెంట్ కట్స్ నిత్యం కనిపిస్తున్నాయి. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా మాత్రం సాగడం లేదు. ఎసిలు, ఫ్యాన్లు లేకుండా గడపలేని పరిస్థితి వచ్చింది. కరెంట్ ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. విద్యుత్ వినియోగం కూడా పెరిగిందని అధికారులు కూడా అంచావేస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370